నాబుల్
గత వారం ప్రపంచ విశేషాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM

తిరుపతి

: fb.com/vaartha Digital

Published from Tirupathi, Kadapa, Nellore, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-9-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 230 పేజీలు: 10+4 వెల: 6.50

ఈ యేడాది భారత్‌లో శీతాకాలం కనుమరుగు!

గాడ్జిల్లా ఎల్‌నినో 2027 ఫిబ్రవరిదాకా కొనసాగే అవకాశం

3లో

## చలికాలమూ మాయమేనా?



జలవనరులశాఖ సలహాదారుగా అశోక్ సీతారాం గోయల్ 2లో



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

## తెనాలి వేదికగా నంది నాటకోత్సవాలు

జనవరి 10న కందుకూరి అవార్డుల ప్రదానం

నేడో, రేపో నంది నాటకోత్సవాల నోటిఫికేషన్

ఈ వారంలోనే సినిమా, టివి నంది అవార్డుల ప్రకటన: మంత్రి కందుల దుర్గేష్

**సచివాలయం, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** తెలుగు నాటకరంగానికి, సంస్కృతికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నంది నాటకోత్సవాలను పునః ప్రారంభిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. >>2

## రాష్ట్ర పండుగగా గురజాడ జయంతి

ప్రభుత్వం జిఒ జారీ 2లో

# దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్

## ఎండిఎల్‌తో ఒప్పందం

రూ.15వేల కోట్ల పెట్టుబడి, 45 వేల మందికి ఉపాధి

సిఎం చంద్రబాబు సమక్షంలో ఎంఒయు

యేడాదికి 12 లక్షల టన్నుల భారీ నౌకల నిర్మాణ సామర్థ్యంతో షిప్ యార్డు



శుక్రవారం సిఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

**అమరావతి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రముఖ షిప్ బిల్డింగ్, మెరైన్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటుకు మజగాన్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ (ఎండిఎల్)తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో సచివాలయంలో ఎండిఎల్, ఎపి మారిటైమ్ బోర్డు విశాఖ పట్నం పోర్టు అథారిటీలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఎస్‌పివి సంస్థ నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్-ఎపి (ఎన్ఎస్ హెచ్ ఐపి-ఎపి)మధ్య ఈ కీలకమైన అవగాహనా ఒప్పందం జరిగింది. దుగరాజపట్నంలో ఆధునిక గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ నిర్మాణం కోసం వచ్చే ఐదేళ్లలో ఎండిఎల్ సుమారు రూ.15 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో సుమారు 45,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. షిప్‌బిల్డింగ్‌తో పాటు అనుబంధ పరిశ్రమలు, మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సర్వీసెస్ తదితర రంగాల్లో పెద్దఎత్తున ఉపాధి, పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. ప్రతిపాదిత షిప్‌యార్డ్ యేటా 12 లక్షల గ్రాస్ టన్నుల (1.2 మిలియన్ జిటి) నౌకా నిర్మాణ సామర్థంతో రూపుదిద్దుకోనుంది. భవిష్యత్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు కూడా వీలుంది. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జి క్యారియర్లు, ఇతర భారీ ప్రత్యేక నౌకలను నిర్మించేలా ఈ షిప్‌యార్డ్ >>2



# ఎపికి ఐటీ కంపెనీల క్యూ

మంత్రి లోకేష్ ప్రత్యేక చొరవ

వేల ఉద్యోగాలకు ఎస్ఐపిబి గ్రీన్ సిగ్నల్

10 ఐటి ప్రాజెక్టులకు ప్రభుత్వం ఆమోదం

విశాఖలో డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్ సెంటర్లు

రూ.2,700 కోట్లతో సృష్టి క్వాంటం సంస్థ

9వేల కొత్త ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం

**విజయవాడ, సెప్టెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు >>2

# రూ.22,178 కోట్ల పెట్టుబడులు

28 ప్రాజెక్టులతో 20వేల మందికి ఉద్యోగావకాశాలు

రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం

సిఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపిబి సమావేశం

పోర్టు ఇన్‌ఫ్రా ఎకో సిస్టమ్‌గా ఎపిని తీర్చిదిద్దాలి

హార్డ్‌వేర్ తయారీ హబ్ ఏర్పాటుపై దృష్టి పెట్టాలి

అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం 2లో

**ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో తిరుపతి జిల్లా**

# సాయికృష్ణను చంపేసి కాల్చి బూడిద చేశారు

## సురేశ్ రిమాండ్ రిపోర్టులో వెలుగులోకి కీలక విషయాలు

**విజయవాడ,సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** సాయికృష్ణ కస్టడీ డెత్ కేసులో నిందితుడు సురేశ్ రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు వెలుగుచూశాయి. పోలీసులు కొట్టడంతోనే సాయికృష్ణ మృతి చెందాడని రిమాండ్ రిపోర్టులో వెల్లడైంది. " మే7న పీఎస్‌లో సాయికృష్ణను విచారించారు. సాయికృష్ణను రాణిగారి తోటలోని పాడుబడ్డ భవనానికి తరలించారు. >>2




## మౌనం వీడి..సమాచారమివ్వండి!

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కండి

రాష్ట్ర ప్రజలకు హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపు

**మంగళగిరి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం, పోలీసు శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎపి ఈగల్ ప్రస్తుత పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై మంగళగిరి బైపాస్ రోడ్‌లో గల ఈగల్ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో హోంమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూమాదకద్రవ్యాల బారిన పడిన పిల్లలకు సహాయం అందించేందుకు ఎపి ఈగల్ ప్రారంభించామన్నారు. "మౌనం వీడి సమాచారం ఇవ్వండి" కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మా ణంలో భాగస్వాములు కావాలని >>2




# రూ.22,178 కోట్ల పెట్టుబడులు



శుక్రవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

**అమరావతి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను కీలకమైన హార్డ్‌వేర్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు తీర ప్రాంతం పొడవునా పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేసేలా చూడాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 21వ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశమైంది. మొత్తం 28 పారిశ్రామిక ప్రతిపాదనలకు సంబంధించి రూ.22,177.84 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 19,739 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇంధన రంగం, ఐటి కమ్యూనికేషన్, ఫుడ్ ప్రాసెసింగ్, తయారీ, పర్యాటక రంగాలకు చెందిన వివిధ ప్రతిపాదనలపై చర్చించి ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. ఎపిని దేశంలోనే ప్రముఖ హార్డ్‌వేర్ తయారీ రాష్ట్రంగా అభివృద్ధి చేయాలని సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సెమీ కండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్ తదితర ఆధునిక సాంకేతిక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షివంటి ఎలక్ట్రానిక్స్ హబ్‌లలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కేవలం ఎలక్ట్రానిక్స్ తయారీతో ఆగకుండా పరిశోధన, డిజైన్ల రూపకల్పన మాన్యుఫ్యాక్చరింగ్‌తో పూర్తి స్థాయి ఎకోసిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. సోలార్ ప్యానళ్ల తయారీతో పాటు వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, సాంకేతికత, నైపుణ్యాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో పరిశోధన, తయారీ సంస్థలు వేగంగా ఏర్పాటయ్యేలా చూడాలని అధికారులకు సిఎం సూచించారు. డ్రోన్, స్పేస్ సిటీల సమీపంలో ఆయా రంగాలకు అనుబంధంగా ఉండే క్లస్టర్ పరిశ్రమలు ఏర్పడేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ తయారీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు తైవాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా తెలిపారు. పెట్టుబడులకు ఆమోదం తెలిపిన తర్వాత ప్రాజెక్టులు కేవలం త్వరితగతిన ఉత్పత్తి ప్రారంభించేలా పర్యవేక్షించాలని సిఎం ఆదేశించారు. ప్రతి ప్రాజెక్టుకు 6 నెలల గడువు విధించి, ఆ వ్యవధిలోగా పనులు ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని పోర్టుల వద్ద ఉన్న భూమిని వాణిజ్యపరంగా సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోర్టుల అభివృద్ధితో పాటు వాటి చుట్టూ లాజిస్టిక్స్, షిప్ బిల్డింగ్, గోదాములు, తయారీ పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఫిషింగ్ హార్బర్లను కూడా అభివృద్ధి చేయాలన్నారు. కార్గో షిప్‌ల నిర్మాణంతో పాటు డిఫెన్స్, టూరిజం అవసరాలకు అనుగుణంగా షిప్‌బిల్డింగ్ కార్యకలాపాలను రాష్ట్రంలో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**లాజిస్టిక్స్ హబ్‌గా ఎపి:**

పోర్టులు- షిప్‌బిల్డింగ్- లాజిస్టిక్స్- పరిశ్రమలను అనుసంధానించే సమగ్ర ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. లాజిస్టిక్స్ రంగంపై విస్తృతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని అన్నారు. పోర్టులు, రైలు, రోడ్డు, ఎయిర్ కార్గో, అంతర్గత జల రవాణా వంటి అన్ని రవాణా మార్గాలను అనుసంధానం చేసి సమగ్ర లాజిస్టిక్స్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని సిఎం ఆదేశించారు. శ్రీసిటీతో తిరుపతి జిల్లా ఎగుమతుల్లో దేశంలోనే 10వ స్థానంలో నిలిచిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా 12 స్థానంలో ఉందని ఎగుమతుల్లో టాప్5లోకి తీసుకురావాలని సిఎం సూచించారు. రాష్ట్ర యువత నైపుణ్యాల్లో అగ్రస్థానంలో ఉండాలన్నారు. 10వ తరగతి నుంచే స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించాలని సూచించారు. దీనిపై స్కిల్ మ్యాపింగ్ నిర్వహించాలని ఆదేశించారు. పిఎం సేతును కూడా అనుసంధానం చేసుకుంటూ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. విశాఖపట్నంలోని అదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నైపుణ్య శిక్షణతో పాటు సివిల్ ఏవియేషన్ సహా ఎంఆర్వో ఫెసిలిటీని కూడా అభివృద్ధి చేస్తున్న విషయాన్ని సమావేశంలో ప్రస్తావించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించేందుకు ఇలాంటి అవకాశాలను విస్తరించాలని సూచించారు. మెటీరియల్ రీసెర్చ్‌లో కూడా అత్యంత కీలకంగా నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. భవిష్యత్ తయారీ పరిశ్రమలకు అవసరమైన పరిశోధన, సాంకేతిక నైపుణ్యాలు, మానవ వనరులను అభివృద్ధి చేయాలని సూచించారు. సిమెంట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు కొన్ని సిమెంట్ కంపెనీలు ముందుకు వచ్చినట్లు సమావేశంలో అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ఉన్న అవకాశాలు, ప్రస్తుతం వారు నిర్వహిస్తున్న వ్యాపారాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న విధానాలను పరిశీలించి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అగ్రిబేస్డ్ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో కూడా మహిళలు మరింతగా పరిశ్రమలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని సిఎం అన్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలు విస్తృతమయ్యేలా ˊవన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ విధానాన్ని ప్రోత్సహించాలని సిఎం సూచించారు.

**రేర్ ఎర్త్ మినరల్స్ పై ప్రత్యేక దృష్టి:** రేర్ ఎర్త్ మినరల్స్ విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను హబ్‌గా తయారు చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రేర్ ఎర్త్ మినరల్స్ ఆధారిత ప్రాసెసింగ్, విలువ ఆధారిత పరిశ్రమలు, పరిశోధన, తయారీ రంగాలను అనుసంధానం చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. టిటిడి పరిధిలోని భవనాలపై సౌర, పవన విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వంటి ప్రత్యామ్నాయాల వైపు మళ్లాలని సూచించారు. టిటిడిలో నెట్‌జీరో లక్ష్యాన్ని సాధించే దిశగా చర్యలు చేపట్టాలని, ఎలక్ట్రిక్ బస్సులు, చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 511 చార్జింగ్ స్టేషన్లకు అనుమతులు ఇచ్చినట్లు సమావేశంలో వెల్లడించారు. ఆన్‌షోర్ విండ్ మిల్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవకాశాలను కూడా పరిశీలించాలని సిఎం సూచించారు. గ్రీన్ ఎనర్జీలో రాష్ట్రం నిర్దేశించుకున్న 160 గిగావాట్ల లక్ష్యానికి గాను ఇప్పటికే 113.75 గిగావాట్లకు సంబంధించి పెట్టుబడులు సాధించినట్టు అధికారులు వివరించారు. డిసెంబర్ 17, 18 తేదీల్లో ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో హైడ్రోజన్ వ్యాలీ సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సు సందర్భంగా పెట్టుబడిదారులకు అందించే ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాల ఏర్పాటుపై చర్యలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఆతిథ్య రంగంలో హోటళ్లు పెద్దఎత్తున ఏర్పాటయ్యేలా చూడాలని సిఎం సూచించారు. ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ సంస్థలు వచ్చేలా ఆహ్వానించాలన్నారు.

విశాఖలో భాగస్వామ్య సదస్సుకు మరో 50 రోజులు సమయమే ఉందని, అప్పటికల్లా గతంలో కుదిరిన ఒప్పందాలు గ్రౌండ్ అయ్యేలా చూడాలన్నారు. ఇప్పటివరకు జరిగిన 21 ఎస్ఐపిబి సమావేశాల్లో మొత్తం 387 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రూ.14.05 లక్షల కోట్ల పెట్టుబడులు, 10.79 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉంది. ఎస్ఐపిబి సమావేశానికి మంత్రులు నారా లోకేష్, టిజి భరత్, పి.నారాయణ, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, బిసి జనార్దన్ రెడ్డి, సిఎస్ సాయిప్రసాద్‌తో పాటు పరిశ్రమలు, ఐటి, ఐ అండ్ ఐ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్

>>ను అభివృద్ధి చేయనున్నారు. దీని ద్వారా దేశీయ అవసరాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు కూడా నౌకలను నిర్మించే సామర్థ్యం రాష్ట్రానికి అందుబాటులోకి రానుంది.

**దుగరాజపట్నంలో సమగ్ర నౌకా నిర్మాణ క్లస్టర్:** దుగరాజపట్నంలో షిప్‌బిల్డింగ్ కమ్ పోర్ట్ క్లస్టర్ అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నోఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ (టిఇఎఫ్ఆర్) ప్రకారం షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ యార్డ్‌కు సుమారు రూ.29,254 కోట్లు, పోర్టు అభివృద్ధికి సుమారు రూ.9,513 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. దుగరాజపట్నం పోర్టును కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు ఆమోదం తెలిపింది. షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌ను కూడా కేంద్ర ప్రభుత్వ షిప్ బిల్డింగ్ డెవలప్మెంట్ స్కీం కింద అభివృద్ధి చేయనున్నారు. ఈ క్లస్టర్‌కు మాజగాంవ్ డాక్ యార్డ్ లిమిటెడ్ ను యాంకర్ షిప్‌యార్డ్‌గా ఎంపిక చేశారు.

**జాతీయ షిప్‌బిల్డింగ్ లక్ష్యాలకు అనుగుణంగా..** భారత్‌ను 2047 నాటికి ప్రపంచంలోని అగ్రశ్రేణి షిప్‌బిల్డింగ్ దేశాల్లో ఒకటిగా నిలబెట్టాలన్న జాతీయ లక్ష్యానికి దుగరాజపట్నం ప్రాజెక్టు దోహదపడనుంది. మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047, కేంద్ర ప్రభుత్వ షిప్ బిల్డింగ్ డెవలప్మెంట్ స్కీం లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, ఎపి మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఎండిఎల్ సిఎండి జగ్మోహన్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఛైర్‌పర్సన్ జస్మీత్ సింగ్ బింద్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎపికి ఐటి కంపెనీల క్యూ

>>ఫలిస్తున్నాయి. ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషితో రాష్ట్రానికి దిగ్గజ ఐటి, ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలు భారీ ఎత్తున తరలివస్తున్నాయి. శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపిబి) సమావేశం ఇందుకు నిదర్శనంగా నిలిచింది. ఈ భేటీలో 8,896 ఉద్యోగాలు కల్పించే 10 కీలక ఐటి ప్రాజెక్టులకు, అలాగే క్వాంటం టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టించగల పలు ప్రాజెక్టులకు బోర్డు ఆమోదముద్ర వేసింది.

**విశాఖకు ఐటీ కళ.. అమరావతిలో క్వాంటం విప్లవం:** ఐటీ మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పెట్టుబడుల ఆకర్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన చొరవతో విశాఖపట్నం మరోసారి ఐటీ కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా మారుతోంది. తాజాగా జరిగిన ఎస్ఐపిబి భేటీలో అంతర్జాతీయ దిగ్గజ సంస్థ డెలాయిట్, విశాఖలో రూ.43.75 కోట్ల పెట్టుబడితో 2,500 సీట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఆపరేషన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఆమోదం లభించింది. అదేవిధంగా, ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ ముత్తూట్ ఫిన్‌కార్ప్ రూ.100 కోట్ల పెట్టుబడితో వైజాగ్‌లో "ఇంటిగ్రేటెడ్ హబ్ ఏఐ- టెక్ ట్రైనింగ్ సెంటర్"ను నెలకొల్పనుంది. ఈ కేంద్రం ద్వారా 2,400 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మరోవైపు, రాజధాని అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కీలక అడుగులు వేసింది. ఇందులో భాగంగా సృష్టి క్వాంటం ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,700 కోట్ల భారీ పెట్టుబడితో క్వాంటం కంప్యూటింగ్ హార్డ్‌వేర్, నానోఫ్యాబ్రికేషన్ తయారీ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఒక్క ప్రాజెక్టుతోనే దాదాపు 3,000 ఉద్యోగాలు రానున్నాయి. వీటితో పాటు క్వాంటం కోడాన్, అరోహాక్ టెక్నాలజీస్, ట్రిక్వాంటా లాబ్స్, ఫోటాన్‌కోర్ సిస్టమ్స్, వెరిడేటా హెల్త్ వంటి సంస్థలు కూడా అమరావతిలో తమ కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి. ఈ కంపెనీల రాకతో క్వాంటం ఏఐ, డ్రగ్ డిస్కవరీ, ఫోటోనిక్స్ క్వాంటం రీసెర్చ్ వంటి అత్యాధునిక రంగాల్లో రాష్ట్ర యువతకు ఉజ్వల అవకాశాలు లభించనున్నాయి.

**అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం:**

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిర్ణయాలు స్పష్టం చేస్తున్నాయి. కడప జిల్లాలో ఏఐఎల్ డిక్సన్ టెక్నాలజీస్ సంస్థ రూ.70 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న యూనిట్‌కు ప్రోత్సాహకాల గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. తాజా నిర్ణయాలతో విశాఖపట్నం, అమరావతి, కడప వంటి ప్రాంతాల్లో వేల సంఖ్యలో ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. లోకేశ్ నాయకత్వంలో ఐటీ రంగంలో వస్తున్న ఈ మార్పులు, రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# జలవనరులశాఖ సలహాదారుగా అశోక్ సీతారాం గోయల్

**విజయవాడ,సెప్టెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర జలవనరులశాఖ సలహాదారుగా అశోక్ సీతారాం గోయల్ నియమితులయ్యారు. కేంద్ర ఎక్స్ అఫీషియో అదనపు కార్యదర్శిగా, రివర్ మేనేజ్‌మెంట్ సభ్యుడిగా పనిచేసిన ఆయన ఢిల్లీలో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా సేవలు అందిస్తారు. ఈ పదవిలో ఆయన రెండేళ్ల పాటు కొనసాగుతారు. జలవనరుల వివాదాల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వానికి అశోక్ తగిన సూచనలు ఇవ్వనున్నారు.

# తెనాలి వేదికగా నంది నాటకోత్సవాలు

>> శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టివి,నాటక రంగాభివృద్ధి సంస్థ సిఎండి విశ్వనాథన్‌తో కలసి మంత్రి దుర్గేష్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నంది నాటకోత్సవాలు కేవలం ప్రదర్శనలు కావు... తెలుగు నాటకరంగ సంస్కృతికి,నటీనటుల ప్రతిభకు పట్టం కట్టే అపూర్వ పండుగ.. కళను బతికించే నాటక సమాజాలు, సమాజాన్ని చైతన్యపరిచే కళకారులు- తెలుగు సంస్కృతికి మూల స్థంభాలు. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల మార్గదర్శకత్వంలో కళాకారులకు సరైన గుర్తింపు నిచ్చేలా ఎఫ్.డి.సి.ద్వారా అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.కళలకు కాణాచి అయిన గుంటూరు జిల్లా తెనాలిలో జనవరిలో నంది నాటకోత్సవాలు జరుగుతాయి.అవార్డుల ఎంట్రీల కోసం రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేసి,అక్టోబర్‌లో సెలక్షన్ కమిటీని నియమిస్తాం.డిసెంబర్‌లో ప్రాథమికంగా ఎంపికైన నాటకాల జాబితాను ప్రకటిస్తాం.జనవరి 10న ప్రతిష్టాత్మక కందుకూరి అవార్డుల ప్రదానంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి.అనంతరం వారం పాటు ఎంపికైన నాటకాల ప్రదర్శనలు,ఆ తర్వాత అత్యంత వైభవంగా నంది నాటకోత్సవాలు పురస్కార ప్రధానోత్సవం జరుగుతుంది.ఇతర రాష్ట్రాల్లోని తెలుగు నాటక సమాజాలకు కూడా తొలిసారిగా అవకాశం కల్పిస్తున్నాం.నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా తరహాలో వీడియోల ద్వారా పరిశీలించి పారదర్శకంగా ఎంపికచేస్తామన్నారు. గతంలో 3గా ఉన్న కందుకూరి ప్రతిష్టాత్మక పురస్కారాలను 5కి పెంచి,ఒక్కొక్కరికి రూ.1లక్ష చొప్పున అందజేస్తాం.స్థానం నరసింహారావు,ఆచార్య ఆత్రేయ,గరికపాటి రాజారావు,బండారు రామారావు తదితర దిగ్గజాల పేర్లతో ఈ పురస్కారాలు ఉంటాయి.కొత్తగా ఏర్పాటైన 28జిల్లాల ప్రాతిపదికన ప్రతి జిల్లా నుంచి ముగ్గురికి,అలాగే ప్రత్యేక సేవలు అందించిన మరొక 16మందికి అవార్డులు ఇస్తాం.పద్యనాటకం,సాంఘీక నాటకం,రచయి తలు,సాంకేతిక నిపుణులు,నాటక సమాజం కేటగిరిల్లో మొత్తం 100మందికి / సంస్థలకు కందుకూరి విశిష్ట పురస్కారాలు ఇవ్వనున్నాం.నాటక పరిషత్తులకు ఒక్కోదానికి రూ.5లక్షలు ఇచ్చే బదులు,ఎక్కువ మంది కళాకారులకు లబ్ధి చేకూరేలా ఒక్కో పరిషత్‌కు రూ.1లక్ష చొప్పున విస్తృతంగా కేటాయిస్తున్నాం.

ఇప్పటికే ఒక పర్యాయం కందుకూరి పురస్కారాలను గత ఏడాది తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 16న 100మందికి ఇచ్చాము.చిత్ర పరిశ్రమ,నాటక రంగానికి అవసరమైన అనుమతుల కోసం ఎఫ్‌డిసి ద్వారా సింగిల్ విండో విధానం తెచ్చామని తెలిపారు.సినిమా,టివి రంగాల నంది అవార్డులకు సంబంధించి ఈ వారంలోనే ప్రకటన విడుదల చేసి,జనవరి నాటికి ప్రధానోత్సవాలు పూర్తిచేస్తామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.పద్యనాటకం,సాంఘీక నాటకం, నాటిక,బాలల నాటిక,కాలేజి,యూనివర్సిటీ నాటిక,రంగస్థలం మీద బెస్ట్ బుక్ తదితర కేటగిరిల్లో నంది అవార్డులు అందిస్తామని పేర్కొన్నారు.

# రాష్ట్ర పండుగగా గురజాడ జయంతి

**అమరావతి, సెప్టెంబర్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు సాహిత్యానికి, సామాజిక చైతన్యానికి విశిష్ట సేవలందించిన మహాకవి గురజాడ వెంకట అప్పారావు జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తించడం పట్ల రాష్ట్ర సూక్ష్మ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గురజాడ జయంతి అయిన సెప్టెంబర్ 21ను ఇకపై ప్రతి యేటా రాష్ట్ర పండుగగా నిర్వహించేలా జీవో ఎంఎస్‌నెం 193ను అధికారికంగా జారీ చేయడం పట్ల తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. గురజాడ గారి జయంతిని రాష్ట్ర స్థాయి వేడుకగా నిర్వహించాలని తాము చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం ప్రకటించినందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి గారికి మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సాయికృష్ణను చంపేసి కాల్చి బూడిద చేశారు

>>పాడుబడ్డ భవనంలో సాయికృష్ణను తీవ్రంగా కొట్టారు. మే 12న సాయికృష్ణ మృతిచెందాడు. అర్ధరాత్రి బైక్‌పై మృతదేహాన్ని శ్మశానానికి తరలించారు. అక్కడ అతని కాల్చిబూడిత చేసినట్లు సురేష్ తెలిపినట్లు సమాచారం.సాయికృష్ణపై దాడికి సంబంధించిన ఫొటోలు డిలీట్ చేశారు. సాయికృష్ణ బంధువులను పోలీసులు బెదిరించారు." అని రిమాండ్ రిపోర్టులో బయటపడింది.సాయికృష్ణ లా కప్‌డెత్ ఉద్దేశపూర్వకంగా చేసినట్లు సురేష్ అంగీకరించాడంటున్నారు.,ఇక గాదె సాయికృష్ణ కేసులో కీలక నిందితుడు సురేశ్‌కు కోర్టు వారంపాటు రిమాండ్ విధించింది. ఈ నెల 24 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నిందితుడు సురేశ్‌ను సిట్ అధికారులు నూజివీడు జైలుకు తరలించారు.

# మౌనం వీడి..సమాచారమివ్వండి!

>> పిలుపునిచ్చారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు, అవసరమైన వారికి వ్యసన విముక్తి, పునరావాస సేవలు అందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏర్పాటైన ఎపి ఈగల్ వ్యవస్థ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సమగ్ర చర్యలు చేపడుతోందన్నారు.గత 21 నెలల్లో పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన శాఖల సమన్వయంతో ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును గణనీయంగా తగ్గించామని హోంమంత్రి తెలిపారు. ఇప్పటివరకు 3,000కు పైగా కేసులు నమోదు కాగా, ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 17 కేసుల్లో శిక్షలు ఖరారైనట్లు తెలిపారు. మాదకద్రవ్యాల కేసుల్లో లోపాలు లేని దర్యాప్తు, పక్కా సాక్ష్యాధారాల సేకరణ ద్వారా శిక్షల శాతాన్ని మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ 'నషా ముక్త్ భారత్' కార్యక్రమంతో రాష్ట్రస్థాయి చర్యలను అనుసంధానిస్తూ విద్యాసంస్థలు,యువతనుభాగస్వాములనుచేయనున్నట్లు తెలిపారు.

**మాదకద్రవ్యాల నిర్మూలనకు సమగ్ర కార్యాచరణ:ఎపి ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ:**

మాదకద్రవ్యాల నిర్మూలనకు సమగ్ర కారచరణను రూపొందించామని ఎపి ఈగల్ చీఫ్ రవి కృష్ణ తెలిపారు. 40 వేల ఈగల్ క్లబ్బుల ద్వారా సుమారు 20 లక్షల మంది కిపైగా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఏపీ తొలి క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన 16 మందికి 41 పతకాలను ప్రదానం చేశారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన 32 మందికి ఈగల్ ప్రతిభా పురస్కారాలను హోంమంత్రి అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఈగల్ ఆపరేషన్స్ ఎస్పీ మహేశ్వర రాజు, ఈగల్ పరిపా లన ఎస్పీ స్వరూప రాణి, డీఎస్పీలు త్రినాథ్, సింగయ్య, ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాదిశైలజ, సహాయ పరిపాలన అధికారి జయలక్ష్మి ్మ, ప్రధాన పరిపాలన అధికారి వాణి, సీఐలు రవీంద్ర, రవి, విక్టర్, కళ్యాణి, రుద్రరమేష్, ఆర్ఐలు రాంబాబు, నాగార్జునతో పాటు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రతిభావంతులను తయారుచేసే కేంద్రాలుగా మారాలి

## ఎడ్యుకేషనల్ సొసైటీ గవర్నింగ్ బాడీ సమావేశంలో విద్యాశాఖ మంత్రి లోకేష్

**అమరావతి.సెప్టెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లలో అకడమిక్ ఎక్సలెన్స్ (విద్యాపరమైన ప్రతిభ)పై దృష్టి సారించాలని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులు, ఉపాధ్యాయులను కోరారు. ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ 59వ గవర్నింగ్ బాడీ సమావేశం మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన ఉండవల్లి నివాసంలోజరిగింది. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రతిభావంతులను తయారుచేసే కేంద్రాలుగా మారాలని ఆకాంక్షి ంచారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో తొలిసారి పత్రికా ప్రకటనలు ఇచ్చి సెలబ్రేట్ చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇప్పటివరకు ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యనభ్యసించిన వారిలో దాదాపుగా 27మంది ఐఎఎస్, 20మంది ఐపిఎస్, 13మంది ఐఆర్ ఎస్, నలుగురు ఐఎఫ్ఎస్‌లుగా మరియు మరెంతో మంది సమాజంలో అత్యున్నత స్థానాల్లో సేవలందిస్తున్నారని అధికారులు చెప్పగా, మంత్రి లోకేష్ ఆనందం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో 10 ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లుగా అభివృద్ధి చేసేందుకు బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఆమోదం తెలిపింది. (ఇప్పటికే తాడికొండ, కొడిగినహళ్లి పాఠశాలలు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లుగా ఉన్నాయి.) కృష్ణాజిల్లా నిమ్మకూరు ఎపిఆర్ జెసి కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటిజెఇఇ/నీట్ అకాడమీ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని 6 ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేయడానికి సమావేశం ఆమో దించింది. జగ్గంపేట నియోజకవర్గంలోని భూపతిపాలెం ఏపీ రెసిడె న్షియల్ స్కూల్ లో వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చేసి, ఎడ్యుకేషన్‌మరియు క్రీడా హబ్ గా తీర్చిదిద్దడానికి గల అవకాశాలను పరిశీలించాలని మంత్రిలోకేష్ సూచించారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది స్టాఫింగ్ ప్యాట్రన్ కు ఆమోదం తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ పరంగా వేగవంతమైన మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఎపిఆర్ జెసి స్కూళ్లలో కంప్యూటర్ ల్యాబ్స్, ఎఐ స్కిల్లింగ్ తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి శ్యామలరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ రంజిత్ బాషా, ఉన్నత విద్య డైరక్టర్ నారాయణ భరత్ గుప్త, ఎస్ సిఇఆర్ టి డైరక్టర్ ఎంవి కృష్ణారెడ్డి, ఎపి విద్య, మౌలిక సదుపాయాల సంస్థ ఎండి దీవెన్ రెడ్డి, కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో పాల్గొన్న సిబ్బందికి భత్యాన్ని 25శాతం వరకు పెంచే ప్రతిపాదనకు బోర్డ్ ఆఫ్ ఇం

# 'సంజీవన్ని'తో ఇంటింటికీ యోగా

## ఆయుష్ వైద్య సేవలు అనుసంధానం: మంత్రి సత్యకుమార్

**విజయవాడ. సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** సంజీవని కార్యక్రమంతో ఇంటింటికీ యోగాను అనుసంధానం చేయబోతున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి త్యకుమార్ యాదవ్ వెల్లడించారు. సంజీవని ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలతోపాటు యోగా, ధ్యానం, ప్రాణామాయాలు, ఆరోగ్యకర జీవన విధానంతో కూడిన మార్గదర్శకాలను రూపొందిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం మేరకు ఇంటింటికి యోగా కార్యక్రమంలో సంజీవని కార్యక్రమాలు అనుసంధానం చేయడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను ప్రజల వద్దకు సులువుగా తీసుకువెళ్లేందుకు వీలుంటుందని చెప్పారు. విజయవాడ నుంచి ఏపీ సచివాలయానికి వెళ్లే కరకట్టకు ఆనుకొని ఉన్న మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమంలో ఇంటింటికీ యోగా సంజీవని ప్రాజెక్టుఆయుష్ సేవల అనుసంధానం భాగస్వామ్య సంస్థల సహకారంపై శుక్రవారం జరిగిన సద స్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడారు. ఆయుష్ వైద్య సేవలను కూడా సంజీవనిలో అనుసంధానం చేయబోతున్నాం. ఆయుర్వేదం, యోగా, యునాని, సిద్ధ, హోమియోపతి రంగాలకు చెందిన అర్హత కలిగిన నిపుణులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావచ్చు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ చక్రధర్ బాబు, ఏపీ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ అరుణ్‌బాబు, ఏపీ ఎయిడ్స్ నియంత్రణా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ స్మరణ్ రాజు, ఎన్టీఆర్ ట్రస్ట్ సిఈఓ పద్మావతి, ఇతరులు న్నారు. ప్రముఖ ఈశా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, బ్రహ్మ కుమారీస్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్స్టిట్యూట్, విపాసన, విశ్వ ఆయుర్వేద పరిషత్, భారత స్వాభిమాన్ ఇతర ప్రముఖ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో యోగాసనాల ప్రచారంపై ప్రభుత్వ కృషిని ప్రశంసించారు. పలు సూచనలు చేశారు.




ఇంటింటికీ యోగా సంజీవని ప్రాజెక్టుఆయుష్ సేవల అనుసంధానంపై జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి సత్యకుమార్

# తిరుమల కల్తీ నెయ్యి కేసులో ఇడి కొరడా

## కైలాష్ చంద్ మంగ్లా అరెస్టు

## విశాఖ ప్రత్యేక కోర్టుకు తరలింపు

## జుడీషియల్ కస్టడీ విధింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 18:** తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) హైదరాబాద్ జోనల్ అధికారులు నిందితుడు కైలాష్ చంద్ మంగ్లాను అరెస్టు చేసింది.'సుకృతి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్' ప్రమోటర్ అయిన కైలాష్ చంద్ మంగ్లాను, మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ), 2002లోని సెక్షన్ 19 కింద గురువారం అరెస్టు చేశారు. ఆయన్ని విశాఖపట్నంలోని పిఎంఎల్ఎ ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు అతనికి జ్యుడీషియల్ కస్టడీ విధించిందని కేంద్ర దర్యాప్తు సంస్థ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. టిటిడికి కల్తీ నెయ్యిని మోసపూరితంగా సరఫరా చేయడంలో నేరపూరిత కుట్ర, మోసం, ఫోర్జరీ, అవినీతి ఆరోపణలపై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి దర్యాప్తును ప్రారంభించింది.

రిఫైన్డ్ పామ్ ఆయిల్, పామ్ కెర్నల్ ఆయిల్, పామోలిన్, ఎంజి-90, మోనోగ్లిజరైడ్స్, మైవాసెట్ సాఫ్ట్ 400, ఎసిటిక్ యాసిడ్ ఎస్టర్ వంటి వివిధ రసాయనాలను ఉపయోగించి ఈ కల్తీ నెయ్యినితయారు చేసినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఆ తర్వాత దీనిని టిటిడి వినియోగం కోసం 'అగ్‌మార్క్ స్పెషల్ గ్రేడ్ ఆవు నెయ్యి'గా సరఫరా చేశారు. 2019-2024 మధ్య టిటిడికి జరిగిన ఈ మోసపూరిత నెయ్యి సరఫరా విలువ సుమారు రూ.230 కోట్లుగా ఉంది. ఇందులో సుమారు రూ.96 కోట్ల విలువైన కల్తీ నెయ్యిని కైలాష్ చంద్ మంగ్లా తయారు చేశారు. ఈ కేసులో మంగ్లా కుట్రదారులలో ఒకరని, కల్తీ పదార్థాల సేకరణకు, తన ఫ్యాక్టరీ ప్రాంగణంలో కల్తీ నెయ్యి తయారీకి ఆయన సహకరించారని ఇడి పేర్కొంది. అలాగే, శ్రీ వైష్ణవి డైరీ స్పెషాలిటీస్ ప్రైవేట్ లిమిటెడ్, మల్గంగ మిల్క్ ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎ.ఆర్ డైరీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి వివిధ సంస్థల ద్వారా కల్తీ నెయ్యి సరఫరాను కూడా ఆయన సమన్వయం చేశారు. కల్తీ పదార్థాల వాస్తవ వినియోగాన్ని దాచిపెట్టి, నిజమైన ఆవు నెయ్యిని చట్టబద్ధంగా ఉత్పత్తి చేసి, సరఫరాచేస్తున్నట్లుగా కనిపించేలా చేయడానికి, మంగ్లా నెయ్యి, శుద్ధి చేసిన పామాయిల్ అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించి తప్పుడు రికార్డులను సృష్టించి, నిర్వహించారని దర్యాప్తులో మరింతగా వెల్లడైంది.

## వారం - వర్జ్యం

19-09-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, శుక్లపక్షం, ఉత్తర కార్తె,
తి.అష్టమి ప.3.27, న.మూల రా.1.42
వ.రా.11.55 - రా.1.42
దు.తె.5.55 - ఉ.7.32
రాహు.ఉ.9.00 - ఉ.10.30
శుభ స. లేదు

## వార్తాఫలం

**మేషం :** గౌరవనీయ స్థానాలలోని వారితో సాన్నిహిత్యం ఏర్పడుతుంది.ఇతరుల నుండి వాగ్దానాలను తీసుకుంటారు.

**వృషభం :** ధైర్యసాహసాలను కనబరుస్తారు. దృఢసంకల్పంతో అడుగులు ముందుకు వేస్తారు.ఉన్నతాధికారుల మెప్పును సాధిస్తారు.

**మిథునం :** న్యాయ వ్యవహారాలు, కోర్టు తీర్పులు అనుకూలం. ధన వ్యయాన్ని కలిగి ఉంటారు. కీళ్లనొప్పులు బాధించే సూచనలు.

**కర్కాటకం :** బదిలీ సూచనలు. అధికంగా శ్రమిస్తారు. మానసిక వత్తిడిని కలిగి ఉంటారు.సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**సింహం :** వైరివర్గాన్ని ఇరకాటంలో పెట్టగలుగుతారు. మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి.

**కన్య :** ఆనందోత్సాహాలతో కాలాన్ని గడుపుతారు. కరస్పాండెన్స్ విషయంలో జాగ్రత్తలు అవసరం. వర్చాగోష్ఠులను సాగిస్తారు.

**తుల :** కొద్దిపాటి పెట్టుబడితో అధిక లాభాలు కలిగే తాత్కాలిక వ్యాపారాలపైన దృష్టిని సారిస్తారు. మరుపు ఎక్కువగా ఉంటుంది.

**వృశ్చికం :** మీ ఆలోచనలు మెరుగ్గా, చురుగ్గా ఉంటాయి. అవకాశవాదులతోటి జాగ్రత్తగా మెలగండి.దైవ దర్శనం చేసుకుంటారు.

**ధనుస్సు :** ముఖ్యవిషయాలలో రాజీ ధోరణిని కనబరుస్తారు. మీ మేధస్సు పలువురి ప్రశంసలను అందుకుంటుంది.

**మకరం :** ఇష్టంలేని వారికి దూరంగా ఉంటారే తప్ప వివాదాలకు పోరు. మీ వైఖరికి భిన్నంగా వ్యవహరిస్తారు.

**కుంభం :** వ్యాపార పరంగా మీ వ్యూహాలు, అంచనాలు ఊహలకు అనుగుణంగా ఉంటాయి. వ్యాపారాలలో మార్పులు.

**మీనం :** ఒకానొక సందర్భంలో మంచికి పోయి చెడ్డవారవుతారు. స్వగృహ యోగ సూచన. పనిభారం అధికంగా ఉంటుంది.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయండి

● ఎన్‌హెచ్‌ఎఐ పిడితో మంత్రి జనార్దన్ రెడ్డి



మంత్రి జనార్దన్‌రెడ్డితో ఎన్‌హెచ్‌ఐ అమరావతి ప్రాజెక్టు అమలు యూనిట్ ప్రాజెక్టు డైరెక్టర్ విరాజ్ సురాజ్ వాలా

**విజయవాడ, సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)తో పాటు రాష్ట్రంలోని పలు కీలక జాతీయ రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలోని ఆర్ అండ్ బి కార్యాలయంలో ఎన్‌హెచ్‌ఐఎ అమరావతి ప్రాజెక్టు అమలు యూనిట్ ప్రాజెక్టు డైరెక్టర్ విరాజ్ సురాజ్‌వాలా మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి పనుల పురోగతిని మంత్రికి వివరించారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు భూసేకరణపై మంత్రి ఆరాతీసారు. ఐదు జిల్లాల పరిధిలో 190 కిలోమీటర్ల మేర 6 లేన్లతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పురోగతిపై ప్రాజెక్టు డైరెక్టర్‌ను మంత్రి ఆరా తీశారు. అలాగే ప్రస్తుతం 2 లేన్లుగా ఉన్న వినుకొండ - గుంటూరు జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 544డి)ని 4 లేన్లుగా విస్తరిస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా మంత్రికి తెలిపారు. మరో వైపు గుంటూరు - నిజాంపట్నం హైవే రూట్ అలైన్ మెంట్‌కు ఆమోదం లభించిందని, త్వరలోనే దీనిని టెక్నికల్ కమిటీ ముందుకు పంపనున్నట్లు వెల్లడించారు.

**ఎన్‌హెచ్ ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం:** అమరావతి ఓఆర్ఆర్ నిర్మాణం కోసం అవసరమైన ఫ్లై యాష్‌ను ఉచితంగా సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఇది ఎన్‌హెచ్‌ఐఎకి ఎంతో వెసులుబాటు కల్పించిందని మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో నిర్మాణ పనులకు ఎలాంటి అడ్డంకులు ఉన్నా వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రాష్ట్రంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హైవే పనుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి, పనులను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి బిసి జనార్దన్ రెడ్డి వెల్లడించారు.

# అంబటికి ఇడి నోటీసులు

**విజయవాడ, సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం రవాణా టెండర్ల కేసులో విచారణకు హాజరుకావాలని మాజీ మంత్రి అంబటి రాంబాబును ఇడి కోరింది. తక్షణం ఆయన ఇడి ముందుకు వచ్చి విచారణకు సహకరించాలని కోరింది. ఆ మేరకు ఇడి అధికారులు అంబటికి ఫోన్‌లో సమాచారం అందించినట్లు తెలుస్తుంది. అయితే తనకు ఎటువంటి నోటీసులు రాలేదని అంబటి వారి తెలిపారు. అయితే ఆయనుకు ఇప్పటికే నోటీసులు జారీ చేసామని ఇడి అధికారులు తెలిపారు. ఆ నోటీసుల్లో ఈ నెల 11వ తేదీన విచారణకు రావాలని పేర్కొన్నట్లు స్పష్టం చేసారు. విచారణకు హాజరు కానందున అధికారులు అంబటికి తెలిపినట్లు సమాచారం. ఇదే కేసులో విచారణ చేపట్టిన ఇడి, ఇప్పటికే మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సహా పలువురిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# విఆర్ఒ, విఆర్ఎ, సర్వేయర్ల సమస్యలకు త్వరలో పరిష్కారం

**ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రి సత్యప్రసాద్**



**సచివాలయం, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** విఆర్వో, విఆర్ఏ, సర్వేయర్ల సమస్యలకు త్వరలో పరిష్కారం కోసం ఆయా ఉద్యోగ సంఘాల నేతలతో త్వరలో సమావేశం నిర్వహిస్తానని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ రవీంద్రరాజు సారధ్యంలో వివిధ సంఘాల నేతలు సచివాలయంలో మంత్రి అనగానిని కలసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు ఇచ్చేందుకు ప్రమోషన్ ఛానల్లో రేషియో పెంచాలని కోరారు. విఆర్ఏలకు పే స్కేల్ వర్తింపచేయాలని కోరారు. విఆర్ఏలకు గతంలో నిలిపివేసిన డిఏల వర్తింపును అమలు చేయాలని కోరారు. సర్వేయర్ల పే స్కేల్ పెంచాలని, వీరికి డైలీ, ట్రావెల్ అలవెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అయితే వీరి డిమాండ్లపై త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘం సమావేశం ఏర్పాటు చేయిస్తానని మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాలతో తాము చర్చించన తర్వాత సిఎం చంద్రబాబు వద్దకు వీరి సమస్యలను తీసుకెళ్ళి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అయితే ఇప్పటికే విఆర్ఏలు ఉద్యమిస్తున్నారని, సర్వేయర్లు తమ డిమాండ్ల సాధనకోసం సహాయ నిరాకరణ చేస్తామని నోటీసులు ఇచ్చారని జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ రవీంద్రరాజు చెప్పారు. విఆర్వోలు కూడా ఉద్యమానికి సిద్ధమవుతున్నారని, వీలైనంత త్వరగా తమ సంఘాలతో భేటి ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని రవీంద్రరాజు కోరారు.



# చలికాలమూ మాయమేనా?

*ఎల్ నినో ధర్మమా అని వానల్లేకుండానే 'వర్షాకాలం' గడిచిపోయింది. ఇక శీతాకాలమూ అంతేనా? చలికి వణికే అసరం లేకుండా ఎల్ నినో దానినీ మింగేస్తుందా! అవుననే అంటున్నారు వాతావరణ శాస్త్రజ్ఞులు.*

## ఈ యేడాది భారత్‌లో శీతాకాలం కనుమరుగు!

## గాడ్జిల్లా ఎల్‌నినో 2027 ఫిబ్రవరిదాకా కొనసాగే అవకాశం

## దేశంలో తీవ్రమైన కరవు పరిస్థితులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు18:** ఉష్ణమండల పసిఫిక్ అంతటా ఎల్ నినో వేగంగా బలపడింది. ఈ యేడాది చివర్లో ఇది చాలా బలమైన ప్రభావంగా మారే అవకాశం ఉందని, 2027 ఫిబ్రవరి వరకు ఇది కొనసాగేందుకు 100శాతం అవకాశం ఉందని ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఒ) పేర్కొంది. ఈ హెచ్చరిక కేవలం కొనసాగింపునకు మాత్రమే పరిమితం కాదు. ప్రస్తుత ఉష్ణోగ్రతల పెరుగుదల ధోరణి ఈ యేడాది చివరి వరకు కొనసాగితే, ఆధునిక పర్యవేక్షణ ప్రారంభమైనప్పటి నుండి గమనించిన అత్యంత శక్తివంతమైన ఎల్ నినోగా ఇది మారే అవకాశం ఉందని డబ్ల్యూఎంఒ అధికారులు తెలిపారు. ఈ తాజా సమాచారం ప్రకారం, అసాధారణంగా వేడిగా ఉన్న సముద్ర పరిస్థితులు ఎల్ నినో మరింత బలపడటానికి దోహదపడుతున్నాయని, దీని వాతావరణ ప్రభావాలు 2027 వరకు కొనసాగే అవకాశం ఉందని ఆ సంస్థ పేర్కొంది.

**వేడెక్కుతున్న పసిఫిక్ మహాసముద్రం:** ఎల్ నినో ప్రభావంతో మధ్య, తూర్పు ఉష్ణమండల పసిఫిక్ అంతటా నీరు అసాధారణంగా వేడెక్కుతుంది, దీనితో పాటు వాతావరణంలో మార్పులు సంభవిస్తాయి. ఆ మార్పులు వర్షపాతం, ఉష్ణోగ్రత నమూనాలను పసిఫిక్‌కు చాలా దూరంగా మార్చగలవు. ఈ సంఘటన ఎంత అసాధారణమైనదో సముద్రం ఇప్పటికే చూపిస్తోంది. ఎల్ నినోను పర్యవేక్షి ంచడానికి ఉపయోగించే కీలక ప్రాంతమైన నినో 3.4 ప్రాంతం, మే నుండి జులై 2026 వరకు సగటు కంటే 1.5శాతం సెంటిగ్రేడ్‌లు ఎక్కువ వేడిగా, జులైలో సగటు కంటే 2 సెంటిగ్రేడ్‌లు ఎక్కువగా ఉంది. ఆ తర్వాత జులై చివరిలో, ఆగస్టు మధ్యలో వారపు విలువలు సగటు కంటే సుమారుగా 2.2 సెంటిగ్రేడ్‌లు నుండి 2.6 సెంటిగ్రేడ్‌లు వరకు పెరిగాయి. సముద్ర ఉపరితలం కింద ఉన్న వేడి మరింత ఆందోళనకరంగా ఉంది. ఉష్ణమండల పసిఫిక్‌లోని కొన్ని ప్రాంతాలలో, జూలై, ఆగస్టు ప్రారంభంలో సముద్ర ఉపరితలం కింద ఉష్ణోగ్రతలు సగటు కంటే 8సెంటిగ్రేడ్‌లు కంటే ఎక్కువగా ఉన్నాయి. ఈ పరిస్థితులన్నీ కలిసి ఎల్ నినో మరింత బలపడటానికి ఆస్కారం కల్పిస్తున్నాయి. ఎంతగా అంటే, 2026 చివరి నాటికి ఇది అత్యంత తీవ్ర స్థాయికి చేరుకుంటుందని ప్రపంచ వాతావరణ సంస్థ అంచనా వేస్తోంది. ఈ వేడెక్కే స్థాయి ఇప్పటికే ప్రస్తుత సంఘటనను ఒక అరుదైన స్థితిలో ఉంచుతోంది. ప్రపంచ వాతావరణ సంస్థ ప్రకారం, 1950 నుండి ఉన్న రికార్డులలో "చాలా బలమైన్న వర్గంలోకి వచ్చే కేవలం నాలుగు ఎల్ నినో సంఘటనలలో ఇది ఒకటి. అభివృద్ధి చెందుతున్న ఈ వాతావరణ సరళి, 2026- 27లో భారతదేశంలో బలహీనమైన శీతాకాలం ఉండవచ్చా అనే ప్రశ్నలను లేవనెత్తింది. బలమైన ఎల్ నినో వాతావరణ ప్రసరణను మార్చగలదు. ప్రపంచంలోని సుదూర ప్రాంతాలలో ఉష్ణోగ్రత, వర్షపాత సరళిని మార్చగలదు. డబ్ల్యుఎంఒ తాజా కాలానుగుణ అంచనా ప్రకారం, 2026 సెప్టెంబరు - నవంబరు మధ్య దాదాపు అన్ని భూభాగాలలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే విస్తృత ప్రమాదం ఉంది.

**భారత్‌లో విభిన్న వాతావరణం:** బలపడుతున్న ఎల్ నినో భారతదేశానికి ప్రత్యేకంగా ముఖ్యమైనది, ఎందుకంటే పసిఫిక్ మహాసముద్ర పరిస్థితులలో మార్పులు పెద్దస్థాయి వాతావరణ ప్రసరణను, దేశ వర్షపాత సరళిని ప్రభావితం చేయగలవు. సెప్టెంబరు- నవంబరు కాలంలో సానుకూల హిందూ మహాసముద్ర ద్విధ్రువం (ఐఒడి) అభివృద్ధి చెందుతుందని కూడా డబ్ల్యుఎంఒ నొక్కి చెప్పింది. 2026 సెప్టెంబరు- అక్టోబరు- నవంబరు నెలల్లో దీని కాలానుగుణ సగటు ఉష్ణోగ్రత సుమారు 0.9సెంటిగ్రేడ్‌లగా ఉంటుందని అంచనా. అదే సమయంలో, ఉష్ణమండల అట్లాంటిక్‌లోని కొన్ని ప్రాంతాలు కూడా సాధారణం కంటే వెచ్చగా ఉండే అవకాశం ఉంది.

**భారత్‌లో తీవ్రమైన కరవు పరిస్థితులు:** ఎల్ నినో అన్నిచోట్లా ఒకే రకమైన వాతావరణాన్ని సృష్టించదు, దాని బలం మాత్రమే ఒక నిర్దిష్ట దేశం ఎంత తీవ్రంగా ప్రభావితమవుతుందో నిర్ణయించలేదు. అయితే, భారతదేశానికి ఇది ఒక ముఖ్యమైన వాతావరణ సంకేతం, ఎందుకంటే ఎల్ నినో నైరుతి రుతుపవనాలను ప్రభావితం చేసి పొడి పరిస్థితులను తీసుకురాగలదు. చారిత్రాత్మకంగా, ఎల్ నినో తరచుగా బలహీనమైన రుతుపవన వర్షపాతంతో ముడిపడి ఉంటుంది, అయినప్పటికీ ఈ సంబంధం సంపూర్ణం కాదు. ఇతర కారకాలు ఫలితాన్ని మార్చగలవు. భారత వాతావరణ శాఖ (ఐఎండి) 2026లో భారతదేశ రుతుపవనాలు సాధారణం కంటే తక్కువగా ఉంటాయని ఇప్పటికే అంచనా వేసింది. ఇప్పటివరకు అలాగే ఉంది. తన నవీకరించిన మే నెల అంచనాలో, ఐఎండి రుతుపవన వర్షపాతం దీర్ఘకాల సగటులో 90శాతం ఉంటుందని, వర్షపాతం లోటుకు 60శాతం సంభావ్యత ఉంటుందని అంచనా వేసింది. ఈ నిరాశాజనకమైన అంచనాలకు అనుగుణంగా, భారతదేశం ఆగస్టు నెలాఖరుకు 16శాతం వర్షపాత లోటును ఎదుర్కొంది. ఇది చాలదన్నట్లు, సెప్టెంబర్- నవంబర్ నెలల్లో దాదాపు అన్ని భూభాగాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని డబ్ల్యుఎంఒ తాజా అంచనా సూచిస్తోంది. అలాగే, వర్షపాత సరళి ప్రాంతాన్ని బట్టి మారుతుందని హెచ్చరిస్తోంది. అనుకూల హిందూ మహాసముద్ర ద్విధ్రువం (ఐఒడి) కూడా ఏర్పడుతుందని అంచనా వేస్తున్నారు. ఇది భారతదేశంపై ఎల్ నినో సాధారణ ప్రభావాలను మార్చగల అవకాశం ఉంది.

# విశాఖలో నేడు చారిత్రక ఘట్టం ఆవిష్కృతం

● రూ.8,874 కోట్ల విలువైన భూమిపై సంపూర్ణ హక్కులతో పట్టాలివ్వనున్న సిఎం చంద్రబాబు ● 28,445 కుటుంబాలకు ఇంటి హక్కు ● 399 ఎకరాల్లో 19,33,853 చదరపు గజాల క్రమబద్ధీకరణ ● 40యేళ్ల పెండింగ్ సమస్యకు పరిష్కారం ● పూర్తి హక్కులతో సొంతిల్లు ఉండాలన్న కలను సాకారం చేసేందుకు విశాఖ వస్తున్నా అంటూ సిఎం ట్వీట్

**అమరావతి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** 40యేళ్లుగా తమ ఇళ్లపై పూర్తి హక్కుల కోసం ఎదురుచూస్తున్న వేలాది పేద, మధ్య తరగతి కుటుంబాల కల సాకారం కానుంది. విశాఖపట్నం వేదికగా శనివారం చారిత్రక ఘట్టం ఆవిష్కృతమవుతోంది. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని యేళ్లుగా నివసిస్తున్న 28,445 కుటుంబాలకు ఆ స్థలాలపై పూర్తి హక్కులు కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హక్కుదారు పట్టాలను పంపిణీ చేయనున్నారు. దీని విలువ రూ.8,874 కోట్లు. మొత్తం 399 ఎకరాల భూమిని క్రమబద్ధీకరిస్తూ 19,33,853 చదరపు గజాలను పేద కుటుంబాలకు హక్కులు కల్పించనున్నారు. విశాఖలో ఇంత పెద్ద ఎత్తున క్రమబద్ధీకరణ చేపట్టి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారి. ఇల్లు నిర్మించుకుని దశాబ్దాలుగా అందులో నివసిస్తున్నా.. ఆ ఇంటి స్థలంపై పూర్తి హక్కు లేకపోవడం అనేక కుటుంబాలను వేధిస్తోన్న సమస్య. పట్టా లేకపోవడంతో ఆస్తిని పూర్తిస్థాయిలో అనుభవించలేని పరిస్థితి, బదలాయించుకోక భవిష్యత్తుపై భరోసా లేకపోవడం వంటి సమస్యలకు కూటమి ప్రభుత్వం ఫుల్ స్టాప్ పెట్టింది. శనివారం సీఎం చంద్రబాబు చేపట్టనున్న ఇళ్ల పట్టాల పంపిణీతో ఇన్నాళ్లూ పడిన కష్టాలు గట్టెక్కనున్నాయి. విలువైన ఆస్తి, భవిష్యత్తుకు భద్రత, పిల్లలకు వారసత్వ సంపద, ఆత్మగౌరవం, భరోసా కల్పించేలా అంగరంగ వైభవంగా విశాఖలో ఇళ్ల పట్టాల పంపిణీని ప్రభుత్వం చేపట్టనుంది.

**ఇల్లే కాదు... ఇంటిపై హక్కూ ఉండాలి:** పేదవాడికి ఇల్లు ఉండడమే కాదు... ఆ ఇంటిపై పూర్తి హక్కు ఉండాలన్నది ప్రభుత్వ విధానం. దానికి అనుగుణంగానే 201419 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించింది.. కొన్ని జీవోలను కూడా జారీ చేసింది.. కొంత మందికి పట్టాలు ఇచ్చింది. అయితే ప్రభుత్వం మారడంతో ఆ సమస్యకు పూర్తి స్థాయి పరిష్కారం దక్కలేదు. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం మళ్లీ ఈ సమస్యపై దృష్టి సారించింది. సీఎం చేపట్టిన జిల్లా సమీక్షల్లో కూడా ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణ ద్వారా హక్కులు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. దీంతో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపుతూ విశాఖలో భారీ స్థాయిలో పట్టాల పంపిణీకి రంగం సిద్ధమైంది.



**మండలాల వారీగా లబ్దిదారుల కుటుంబాలు:** ప్రస్తుతం విశాఖలో చేపడుతున్న క్రమబద్ధీకరణలో గాజువాక నుంచి భీమిలి వరకు పలు ప్రాంతాల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. విశాఖ రూరల్‌లో అత్యధికంగా 9,261 కుటుంబాలు లబ్ధి పొందనుండగా.. ములగాడలో 4,213, గాజువాకలో 4,353, గోపాలపట్నంలో 3,253, పెందుర్తిలో 2,722, పెదగంట్యాడలో 1,910, మహారాణిపేటలో 1,235, సీతమ్మధారలో 668, భీమిలిలో 464, ఆనందపురంలో 349, పద్మనాభంలో 17 కుటుంబాలకు హక్కులు కల్పించనున్నారు.

**విశాఖ అభివృద్ధిలో పేదలకు భాగస్వామ్యం:** ప్రపంచస్థాయి నగరంగా విశాఖను అభివృద్ధి చేసే కార్యక్రమాల్లో వేగం పెంచుతూ.. ఆ అభివృద్ధిలో సామాన్య కుటుంబాలను భాగస్వాములను చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

గ్లోబల్ సంస్థలను విశాఖకు తీసుకురావడం, పెట్టుబడులు-ఉద్యోగ అవకాశాలను పెంచడం వంటి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పేద కుటుంబాలకు ఆస్తిపై హక్కు, భవిష్యత్తుపై భరోసా కల్పించడం ద్వారా అభివృద్ధి ఫలాలు సామాన్యుడి ఇంటి గడపకు చేరేలా చర్యలు చేపడుతోంది. ఈ మేరకు సిఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. తమకంటూ పూర్తి హక్కులతో సొంతిల్లు ఉండాలనేది ప్రతి ఒక్క కుటుంబ కల. అలాంటి వేల మంది కలను నిజం చేసేందుకు విశాఖ వస్తున్నా అంటూ ముఖ్యమంత్రి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కార్యక్రమం కాదని, 28 వేల కుటుంబాలకు వారి నివాసాలపై పూర్తి హక్కు కల్పించే చరిత్రాత్మక సందర్భమని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ పట్టాతో ప్రతి కుటుంబానికి ఒక విలువైన ఆస్తి దక్కుతుందని, భవిష్యత్తుకు భద్రత కలుగుతుందని, బిడ్డలకు వారసత్వ సంపద లభిస్తుందని, ఆత్మగౌరవం, భరోసా దక్కుతుందని సిఎం వెల్లడించారు. దశాబ్దాలుగా నివసిస్తున్న ఇంటిపై హక్కు కోసం ఎదురుచూసిన ప్రతి కుటుంబంలో ఆనందం చూడటమే ప్రభుత్వానికి నిజమైన సంతృప్తి అని ముఖ్యమంత్రి చెప్పారు.

**నేడు విశాఖలో సిఎం పర్యటన:**

**విశాఖపట్నం, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ఉదయం 10.30 గంటలకు విశాఖకు చేరుకుంటారు. అనంతరం ఆర్‌కే బీచ్‌లో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక మత్స్యకారులతో ముఖ్యమంత్రి ఇంటరాక్ట్ అవుతారు. అనంతరం ఏయూ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్సులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. లబ్దిదారులకు క్రమబద్దీకరణ పట్టాలు అందిస్తారు. బహిరంగ సభ... ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ముగించుకుని విశాఖ నుంచి సిఎం తిరుగు ప్రయాణమవుతారు.

# రూ.661 కోట్లతో అసెంబ్లీ భవనం

● సిఆర్‌డిఎ అథారిటీ సమవేశంలో నిర్ణయం ● మలి విడత ల్యాండ్ పూలింగ్ రైతులకు కనీస కౌలు రూ.40 వేలు ● నలందా ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ వారికి 5 ఎకరాలు ● హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కార్యాలయ నిర్మాణానికి నేలపాడులో 50 సెంట్లు భూమి కేటాయింపు ● అక్టోబర్ చివరి నాటికి ల్యాండ్ పూలింగ్ 80 శాతం పూర్తి ● సిఆర్‌డిఎ అథారిటీ సమవేశం నిర్ణయాలను మీడియాకు వివరించిన మంత్రి నారాయణ



**అమరావతి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి నడిబొడ్డున అత్యంత ఎత్తైన భవన నిర్మాణాల్లో ఒకటైన అసెంబ్లీ (ఐకానిక్ భవనం) స్పైర్(250 మీటర్లు) నిర్మాణానికి టెండర్లు పిలవడానికి రూ.661 కోట్లకు పరిపాలనామోదం ఇవ్వడం జరిగిందని మంత్రి నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన 66వ సిఆర్‌డిఎ అథారిటీ సమవేశం వివరాలను ఎపి సచివాలయంలోని ప్రచార విభాగంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి వెల్లడించారు. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో సైతం మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఒక వ్యక్తికి 135 లీటర్లు అందించడానికి అవసరమైన పైపుల సామర్థ్యం పెంపు, మెయిన్ డ్రైనేజీకి లింక్ డ్రైనేజీ పైపులు ఏర్పాటు, ఎన్‌ఎస్పీ (నెగోషియేటివ్ సెటిల్మెంట్ పాలసీ)తో కలిపి రూ.1548 కోట్లుతో టెండర్లు పిలవడానికి పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో స్టాండర్ట్స్ ప్రైవేట్ స్కూల్స్ కూడా రాజధాని ప్రాంతంలో నిర్మాణానికి అనుమతులు ఇచ్చామన్నారు. అందులో భాగంగానే నలందా ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ వారికి 5 ఎకరాలు కృష్ణాయపాలెంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఏడాదిన్నరలో స్కూల్ నిర్మాణం పూర్తవనుందని మంత్రి తెలిపారు. హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కార్యాలయ నిర్మాణానికి నేలపాడులో 50 సెంట్లు భూమి కేటాయించడం జరిగిందన్నారు. ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇచ్చిన రైతులకు ఎకరాకు కౌలు జరీబు అయితే రూ.50వేలు, నాన్ జరీబు అయితే రూ.40వేలు అందిస్తున్నా మన్నారు. 2014-19 మధ్యలో భూ సమీకరణలో భాగంగా భూములు ఇచ్చిన ఎకరం కంటే తక్కువ ఉన్నా గతంలో వారికి రూ.30వేలు ఇచ్చామన్నారు. రెండో విడత భూ సమీకరణ సందర్భంగా రైతుల విజ్ఞప్తి మేరకు వారికి కూడా కౌలు రూ.40వేలు ఇవ్వడానికి అథారిటి అనుమతి లభించిందన్నారు. అక్టోబర్ చివరి నాటికి రెవెన్యూ సమస్యలను సైతం పరిష్కరించి ల్యాండ్ పూలింగ్ 80శాతం పూర్తి చేస్తామని మంత్రి నారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.


# సర్వభూపాలునిపై రాజాధిరాజు శ్రీనివాసుడు



**తిరుమల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో అంగరంగవైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో నాల్గవరోజు శుక్రవారం రాత్రి ఉభయదేవేరులతో కలసి సర్వభూపాలవాహనంపై మలయప్పస్వామి భక్తులను కటాక్షించాడు. రాజులకు రాజు వేంకటేశ్వరుడు. సర్వభూపాలుని వాహనంగా చేసుకుని ఊరేగారు. భక్తులు కర్పూర హారతులిచ్చారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, బోర్డు సభ్యులు, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, సివిఎస్ఒ మురలీకృష్ణ, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం కల్పవృక్ష వాహనంపై గోవుల గోపన్నగా మలయప్ప

ఏడుకొండల్లో కన్నులపండువగా జరుగుతున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి కల్పవృక్ష వాహనంపై గోవుల గోపన్న అలంకారంలో భక్తులను కటాక్షి ంచారు. ఉదయం నిత్యకైంకర్యాలు ముగించు కున్న తరువాత ఉత్సవమూర్తులను వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. అక్కడ ఆలయ అర్చకులు మంగళవాయిద్యాల నడుమ స్వామివారికి కర్పూర హారతులిచ్చారు. అనంతరం తిరుమాడ వీధుల్లో అంగరంగ వైభవంగా సాగిన వాహనసేవలో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. క్షీరసాగర మథనంలో ఉద్భవించిన దివ్య సంపదల్లో కల్పవృక్షం ఒకటి. కోరిన ఫలాలను ప్రసాదించే కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించిన శ్రీనివాసుడు భక్తులకు సర్వాభీష్టాలను ప్రసాదించే దివ్యరూపంలో దర్శనమిచ్చారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, బోర్డు సభ్యులు, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, సివిఎస్ఒ మురలీకృష్ణ, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి తదితరులు పాల్గొన్నారు.



కల్పవృక్ష వాహనంపై గోవుల గోపన్న అలంకారంలో శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు భేష్

● భక్తులు వాహనాల వీక్షణకు సేవలు అభినందనీయం: గవర్నర్

**తిరుమల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు బావున్నాయని, వాహనాల వీక్షణకు గ్యాలరీలు ఏర్పాటు, సౌకర్యాల కల్పన అభినందనీయమని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. రెండురోజుల తిరుమల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం కుటుంబసమేతంగా ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ భాస్కర్ స్వాగతం పలికారు. విఐపి బ్రేక్‌లో ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించు కున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు గవర్నర్‌కు వేదాశీర్వచనం చేశారు. అనంతరం టిటిడి ఆలయ అధికారులు గవర్నర్‌కు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. శేషవస్త్రంతో సత్కరించారు.



# 60యేళ్ల కలకు శాశ్వత పరిష్కారం

● సర్వేపల్లి కాలువకట్ట వాసులకు పట్టాల పంపిణీకి లైన్ క్లియర్ ● 20న వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి చేతులమీదుగా పట్టాల పంపిణీ

**నెల్లూరు(వైద్యం), సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని సర్వేపల్లి కాలువకట్ట వాసుల 60 ఏళ్ల కల సాకారం కాబోతోందని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 1215 కుటుంబాలకు శాశ్వత పట్టాలు అందించే ప్రక్రియకు మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ లైన్ క్లియర్ చేశారని వెల్లడించారు. శుక్రవారం నెల్లూరులోని జిల్లా టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వేపల్లి కాలువకట్ట వాసులకు శాశ్వత పట్టాలు ఇప్పించేందుకు మంత్రి నారాయణ అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేస్తూ నిరంతరం కృషి చేశారని రూప్‌కుమార్ తెలిపారు.

అధికారుల సూచనల మేరకు దేశంలో తొలిసారిగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నర్మదా నది పరీవాహక ప్రాంత వాసులకు పట్టాలు ఇచ్చిన విధానాన్ని పరిశీలించి, అదే తరహాలో నెల్లూరు కాలువకట్ట వాసులకు కూడా న్యాయం జరిగేలా మంత్రి ప్రయత్నించారని చెప్పారు. మంత్రి నారాయణ చొరవతో ఈ నెల 3న రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పొందిందని, దీంతో 1215 కుటుంబాలకు శాశ్వత పట్టాల పంపిణీకి మార్గం సుగమమైందన్నారు. ఈ నెల 20వ తేదీ ఆదివారం ఉదయం 11.30 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో పట్టాలను పంపిణీ చేయనున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించి పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు.

# వైసిపి కార్యకర్తకు ఆర్థిక సాయం

**విజయవాడ, సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త సవీంద్ర రెడ్డికి వైయస్ జగన్ ఆదేశాల మేరకు రూ.75 వేల ఆర్థిక సాయం వైఎస్సార్‌సీపీ అందించింది. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదేశాల మేరకు రూ.75 వేల చెక్కును తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి సవీంద్ర రెడ్డికి అందజేశారు. తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ఆర్థికంగా అండగా నిలిచేలా చర్యలు తీసుకున్న వైయస్ జగన్‌కు, సహాయం అందించిన వైఎస్సార్‌సీపీ బెంగళూరు ఐటీ వింగ్‌కు సవీంద్ర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

19-9pg4:19-9pg4.qxd 9/18/2026 11:18 PM Page 1



వార్త

నిజమైన స్నేహితుడు చక్కటి ఆరోగ్యం వంటివాడు. ఆరోగ్యాన్ని కోల్పోతే కాని, దాని విలువ మనకు తెలిసిరాదు.

న- చార్లెస్ కాలెబ్ కాల్టన్

# 'ఉల్లి'కి పగ్గాల్లేవ్!

'ఉల్లి' చేసే మేలు 'తల్లి' కూడా చేయదన్న మాట తెలుగునాట మిక్కిలిగా వినబడుతుంది. ఏదో ప్రాసయుక్తంగా ఉంటుందనో తల్లి కన్నా 'ఉల్లి'తో ఎన్నోఆరోగ్య ప్రయోజనాలున్నాయని చెప్పడానికో ఇలా 'జనశృతి' నడుస్తోంది. నిత్యం వంటింటి ఆధరవుల తయారీకి ఉప్పు, పచ్చి మిర్చి, ఉల్లిపాయ లేకుండా సామాన్యునికి ముద్ద దిగదు. ఈమూడింటిలో ఏ ఒక్కటీ లేనిరుచి రుచేకాదు. అరుచితో ఆహారం కడుపునింపదు. మార్కెట్‌లో తాజాగా 'ఉల్లి'పాయధర చూస్తే బాగా ఘాటెక్కింది. అంటే ఆ ధరను భరించలేక 'ఉల్లి'పాయ అవసరం లేకుండాకంచం ముందు నుంచి సంతృప్తిగా లేచే పరిస్థితి కానరాదు. ఇలా మార్కెట్ ధరల్లో 'ఉల్లి'ధర బాగా పెరిగి పోయినప్పుడు డిమాండ్, సరఫరాల మధ్య వ్యత్యాసం వల్లనే ధరలు పెరుగుదల కనపడుతోందని అనుకుంటుం టారు. కానీ పరిస్థితి అదికాదు. 'ఉల్లి'ధరలు పెరగడానికి కారణం ఉత్పత్తి పడిపోయినందువల్లేనని ఎవరు చెప్పినా అందులో అర్థసత్యమే ఉందని మార్కెట్ విశ్లేషణలు చెబుతున్నాయి. మార్కెట్‌లకు 'ఉల్లి' ఉత్పత్తులు వచ్చేసమయం, అంతకుముందున్న నిల్వలు,వాతావరణ పరిస్థితుల అనుకూలత, ప్రాంతాల వారీ పంట తగ్గిపోవడం వంటి అంశాలను బేరీజు వేసుకుంటేనే తప్పఅసలు కారణం ఏమిటన్నది బోధపడదు. 2025-26లో ఉల్లి ఉత్పత్తి సుమారు 307లక్షల టన్నులు వస్తుందని అంచనా వేశారు. గత యేడాది ఈ మేరకు అనుకున్నారు. ఈ యేడాది వర్షపాతం అన్ని ప్రాంతాలలోను ఒకే రీతిగా ఉండకపోవడం వల్ల వ్యవసాయ ఉత్పత్తులపై వాతావరణ ప్రభావం చూపిస్తోంది. జూన్ నుంచీ చూసుకుంటే ఆ నెలలో వర్షపాతంలోటు, అటు పిమ్మట వర్షాలు సమానంగా కురవకపోవడం ఉత్పత్తుల స్థాయిపై ప్రభావం చూపింది. దేశవ్యాప్తంగా ఉల్లిఉత్పత్తులు దాదాపు స్థిరంగానేఉందని ప్రభుత్వం చెబుతోంది. కానీ పంటమార్కెట్‌లో వేర్వేరు అనుచిత ప్రభావాలు ఉండడంతో ధరలు పెరుగుతూ వచ్చాయి. బఫర్ స్టాక్ నిర్వహణలో కూడా కొంతలోపం కనబడుతోంది. ముందు ఉత్పత్తులఅంచనా నుండి అందుపై ప్రభావితం చూసే అంశాలు, లోటు వంటి అన్ని సందర్భాలను కేంద్రప్రభుత్వమే క్రోడీకరించుకుని బఫర్ స్టాకుల నుంచి కొరత ఉన్న ప్రదేశాలకు సరఫరా చేయడంలో ప్రభుత్వం తొలిబాధ్యత తీరిపోయింది. అదే సమయంలో తర్వాత కాలపు పంట ఉత్పత్తులు ఏవిధంగా ఉండపోతున్నాయో అంచనా వేసుకొని అదనపు విస్తీర్ణంలో ఆ పంట సాగుకు ఆతృత పడుతున్నారు. అయినా మధ్యంతర కొరత వచ్చినప్పుడల్లా 'ఉల్లి' ధరలు పెరుగక మానవు. మహారాష్ట్రలో నాసిక్, అహల్యానగర్, పుణె,సోలాపూర్ ప్రాంతాల నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు 'ఉల్లి' సరఫరా అవుతుంది. ఇక్కడకు వచ్చే 'ఉల్లి' ఉత్పత్తుల స్థాయి తగ్గిపోవడంతో ధరలు పెరుగుదల కన్పిస్తుంది. బఫర్ స్టాకుల నిర్వహణలో కొంత తడబాటు ఉండొచ్చు. మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతం నుండి ఖరీఫ్‌ఉత్పత్తులు సుమారు 15 రోజులు ఆలస్యమైంది. కర్ణాటకలో చిత్రదుర్గ, చల్లకెర ప్రాంతాల్లో సాగు సాధారణ స్థాయిలో సుమారు 60శాతమే ఉత్పత్తులు అందుకున్నాయి. మధ్యంతర సరఫరా ధరల పెంపునకు గురయ్యింది. జూన్,జులై నెలలో ఉల్లిధరలు పెరుగుతాయన్న అంచనాలతో కొంత స్పెక్యులేషన్ అమ్మకాలు నడిచాయి.నిల్వలో మిగిలిన పరిణామం తక్కువైపోయి, వాస్తవ కొరతకన్నా ముందుగానే మార్కెట్ తీవ్రంగా స్పందించి సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో మార్కెట్‌లు తమంతట తామే ధరలు పెంచాయి. ఇదే సమయంలో రబీ పంట ముందస్తుగానే మార్కెట్లకు చేరుకుంటుంది.మార్కెట్‌లో కొరతరాకుండా చూసేందుకు కేంద్రంముందస్తుగా తమ వద్ద ఉన్న నిల్వలను 'కందా ఎక్స్‌ప్రెస్'లో ఎన్‌సిపిఎఫ్,నాఫెడ్ ద్వారా కిలో35రూపాయలకు అమ్మేవిధంగా ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం 'ఉల్లి' సరఫరా చేసింది. కొన్ని ప్రాంతాల్లో ఉల్లి కెజి 65నుంచి రూ.70వరకు వ్యాపారులు అమ్ముతున్నారు. వెల్లులిపాయలు అయితే కిలోరూ.100 చేరుకుంది. దేశవ్యాప్తంగా సరకు సరఫరా తగ్గుదల కార ణంగా జూన్,జులై నెలల్లో కిలో 20రూపాయల మేరకు రిటైల్ మార్కెట్‌లో అమ్మిన ఉల్లికితాజాగా 60 రూపాయలు నడుస్తోంది. ఎన్ని చేసినా కొన్ని నగరాల్లో ఉల్లిధర అధికంగానే ఉంది. కొత్తఖరీఫ్ ఉత్పత్తులు వివిధ రాష్ట్రాల నుంచి మార్కెట్లకు రావడం ప్రారంభిస్తే తప్ప ఉల్లిధరలు తగ్గేదిలేదు. ఇందుకు మరోనెలా పది రోజులు పట్టవచ్చునని మార్కెట్‌లో వ్యాపారస్తులు అంచనాకొచ్చారు. మార్కెట్‌లో ఉల్లి ఉత్పత్తులు విరివిగా రావాలంటే యేడాది పొడవునా పంటల సాగులో అనిశ్చితి, వాతా వరణ పరిస్థితులను తట్టుకునే యాజమాన్య పద్ధతులను శాస్త్రీయంగా పర్యవేక్షించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసు కోవాలి. రైతులకు ఉత్పత్తుల స్థిరమార్కెట్‌పై అవగాహన పెంచడమూ అవసరమే.మలకపేట మార్కెట్‌కు గతయేడాది కన్నా ఈసారి 'ఉల్లి' సరుకు అతి తక్కువగా చేరింది.ఉల్లిపాయల రిటైల్ సగటు ధర ఈయేడాది సెప్టెంబరు 16న కిలోకి 53.84 రూపాయలుగానమోదు కాగా గత యేడాది కిలో ధర రూ. 27.71గా ఉంది. అంటే గత యేడాది కన్నా రెట్టింపు ధరకు చేరింది. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులోనూ, కర్ణాటకలోని ఉల్లి పండేప్రాంతాలలో వర్షం తక్కువగా కురవడం వల్ల పంట దిగుబడి తగ్గింది. గత రబీ సీజన్‌లో అధిక తేమతో నిల్వలు పాడయ్యాయి. కావున ఉల్లి ఉత్పత్తుల కొరత కారణంగా ధరలు పెరగడం అనివార్యం. ఉల్లి దిగుబడుల విషయంలో రైతుకు తగిన ప్రోత్సాహకాలు ఇస్తూ ఉత్పత్తులు పెంచే ప్రామాణికాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే.

తేలికగల పదార్థాలలో తృణమే తేలిక, దానికన్ననూ దూది తేలిక, దానికన్నా యాచకుడు తేలిక.



చాణక్యుడు

మానవాళిని నాశనం చేసే మహా ప్రళయం యుద్ధం. అది మొత్తం నాశనం చేస్తుంది. అంతకంటే ఏ కీడయినా మేలే!



మార్టిన్ లూథర్

## ప్రజావాక్కు

### సంస్కృతీ, సంప్రదాయాల చట్టం అవసరం

ఇటీవల తెలంగాణా అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్‌ను తూలనాడినఘటనతో మాజీముఖ్యమంత్రి ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం ముందు జరిగిన ధర్నాతో కొత్త మలుపు తిరిగింది. భారాస నాయకులు ఒకింత ముందుకు వెళ్ళి ధర్నా జరిగిన ప్రదేశాన్ని పసుపు నీటితో శుద్ధి చేయటం వివాదంగా మారింది. ధర్నాలకు ప్రతి ధర్నాలు లేదా పత్రికా సమావేశాల ద్వారా ఖండించాల్సింది పోయి శుద్ధి కార్యక్రమం చేపట్టటం దురదృష్టకరం.రాజకీయ నాయకులువారికి అనుకూలం అనుకుంటేపాలాభిషేకాలు, కాదంటేశుద్ధి కార్యక్రమాలు చేయటం పరిపాటిగా మారింది. రాజకీయ కార్యక్రమాలకు హిందూ సంస్కృతి, సంప్రదాయాలు ఆచారాలను వాడుకోవటం అత్యంత దారుణం. మిడి మిడి జ్ఞానంతో వ్యవహరించే వారి వల్ల హిందూ ధర్మం సంకటంలో పడుతోంది. ధర్మం పట్ల అనాచారంగా ప్రవర్తించే వారినిశిక్షి ంచాలి. అందుకుహిందూసంస్కృ తీ సంప్ర దాయాల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి ,సికింద్రాబాద్

### పెరుగుతున్న శీతలీకరణ పరికరాల వాడకం

వర్షాకాలంలోనూ ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతుండటంతో నివాసాల్లో, కార్యాలయాల్లో శీతలీకరణ పరికరాల వాడకం పెరుగుతోంది. ప్రస్తుత శీతలీకరణ పరికరాలలో సీ.ఎఫ్.సీల వాడకం ప్రధాన సమస్య కాదు అనే వాస్తవాన్ని గుర్తించాలి. మాంట్రియల్ ఒప్పందం తర్వాత సీ.ఎఫ్.సీల వాడకం ప్రపంచవ్యాప్తంగా దాదాపు పూర్తిగా నిలిచిపోయింది.చల్లదనం కోసం ఎంచుకునే ప్రతి సాంకేతికత భూమిని మరింత వేడెక్కించని విధంగా ఉండాలి. ఆకాశ కవచాన్ని కాపాడటం అంటే భవిష్యత్ తరాల శ్వాసను కాపాడటమే.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సమస్యలకు పరిష్కారం ఎక్కడ?

బ్రిటన్ అంటే కేవలం ఇంగ్లాండ్ మాత్రమే కాదు ఇందులో నార్త్ ఇలాండ్ వెల్స్ స్కాట్‌లాండ్ కూడా భాగమే అయితే ఈ మూడు బ్రిటన్ నుండి విడిపోవాలి అని కోరుకుంటున్నాయి.ప్రాంతీయవాదం,జనాభా నిష్పత్తిలో నిధులపంపకం, రాజకీయ హక్కులు కోల్పోవడం, ప్రతి చిన్న నిర్ణయానికి బ్రిటన్ ప్రధానమంత్రి మీద ఆదేశ పార్లమెంట్ మీద ఆధారపడడం ఇవన్నీ కలిసి ఈ మూడు దేశాలు తమవి స్వాతంత్ర్యం లేని బ్రతుకులుగా మారిపోయాయి.

### డబ్బులు ఊరికే పోవు

అంతా అనుకున్నట్టుగానే ప్రభుత్వం ఎలక్ట్రానిక్ లావాదేవీలపై ఉచితాన్ని ఎత్తేసింది. చార్జీల్ని నిర్ధారించింది. అయితే ఒకేసారి కాకుండా ప్రస్తుతానికి కొంచెం మాత్రమే రుచి చూపింది. గత నెలలో డిజిటల్ లావాదేవీల చట్టానికి చిన్న చిన్న సవరణలు తెచ్చినప్పుడే అంతా అనుమానించారు. అయితే ఆర్థిక మంత్రి 'అబ్బేఅలాంటి ప్రతిపాదనే లేదంటూ' కొట్టిపడేశారు. అందాకా పూర్తి ఉచితంగా ఉన్న డిజిటల్ నగదు లావాదేవీలపై ప్రభుత్వం ఎప్పుడైనా నోటిఫికేషన్ ద్వారా చార్జీలు విధించవచ్చు అన్నది ఆ సవరణ. ప్రస్తుతం వ్యక్తి నుండి వ్యక్తికి జరిగే చెల్లింపులు,చిన్న వ్యాపారస్తులకు ఉచితం ఉంటుంది. 2000 రూపాయలు దాటినప్పుడు వ్యాపారి 0.4 శాతం రుసుము కట్టాల్సి ఉంటుంది. కాబట్టి 96శాతం లావాదేవీలపై కొత్త రుసుము ప్రభావం ఉండదని ప్రభుత్వపు వాదన. చిన్నదైనా,పెద్దదైనా భారం చివరకు వినియోగదారుడి పైనే.

- డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### ఆహార భద్రత

ఈ మధ్యకాలంలో ఆహార పదార్థాల విషయంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, స్వీట్ షాపుల్లో ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసి, దుమ్ము, క్రిములు చేరకుండా మూతపెట్టి ఉంచడం ఎంతో అవసరం. ఆహారపదార్థాల్లో కృత్రిమ రంగులను అధికంగా ఉపయోగించకుండా, నాణ్యమైన పదార్థాలను మాత్రమే ఉపయోగించాలి. ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ మళ్లీ వాడకుండా జాగ్రత్త తీసుకోవడం కూడా ముఖ్యం. ఆహార భద్రత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ తగిన సూచనలు, హెచ్చరికలు చేస్తున్నారు. వాటిని పాటించడం ద్వారా ఆహారం నాణ్యతను మరింత మెరుగుపరచవచ్చు. ప్రజలకు ఆహారం అందించే ప్రతి ఒక్కరూ వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని బాధ్యతగా వ్యవహరించాలి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

వినాయక విగ్రహాల నిమ్మజనంలో భాగంగ ప్రభుత్వం అన్ని కాలువలు, చెరువుల వద్ద ఏర్పాట్లు చేయాలి. ప్రధానంగా చిన్న పిల్లలను చెరువు వద్ద లోపలికి అనుమంతించోద్దు. చిన్న చిన్న నిర్లక్ష్యాలే జీవితాలను అంతంజేసే అవకాశాలు ఉంటాయి. నిరంతరం అందుబాటులో ఉంటూ సాఫీగా జరిగేలా కృషి చేయాలి.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అరణ్యాలే కాదు.. వన్యప్రాణులూ మాయం!

మహారాష్ట్రలోని తాడోబా ప్రాంతం నుంచి తెలంగాణ మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లాలోకి ప్రవేశించిన ఆ పులి రాజానగరం, రాజమహేంద్రవరం గ్రామీణ మండలాల్లో ఎనిమిది మూగజీవులను ఆహారం కోసం దాడి చేసి చంపింది. ఇలా పులులే కాదు ఏనుగులు, ఎలుగుబంట్లు, జనారణ్యాలపై దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఒకపక్క అడువులు తగ్గిపోతున్నాయి. పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరొకపక్క విజృంభించిన విషప్రయోగాలతో వన్యప్రాణులను మట్టుపెడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అవసరం అనుకుంటే చట్టానికి మరింత పదునుపెట్టాలి. అడవులను పరిరక్షించాల్సిన అధికారులను, కార్యాలయాలను నగరాలకే పరిమితం చేయకుండా ఆయా ప్రాంతాలకు తరలించాలి. వన్యప్రాణులను కాపాడేందుకు అన్ని స్థాయిల్లోనూ త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యం కావాలి.

దామెర్ల సాయిబాబ

అటవీ రక్షణకు వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా అడవులను ధ్వంసం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని అటు కేంద్ర పాలకులు, ఇటు రాష్ట్రాలపాలకులు ఎన్ని హెచ్చరికలు చేసినా మరెన్ని ప్రకటనలు చేసినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగిపోతున్నది. కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం, వీటన్నిటికంటే మించి రాజకీయ జోక్యంతో చట్టాలు కూడా నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లు వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యానికే పరిమితం కావడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. ఒకనాడు తెలుగు రాష్ట్రాల్లో కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన నల్లమల దండకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. రోజూ లక్షలాది రూపాయల విలువైన అటవీ సంపద తరలిపోతున్నది. ఈ అటవీ సంపదతోపాటు వీటిని ఆధారంగా శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న పెద్ద పులులు, చిరుత పులులు, దుప్పులు, అడవి పందులు, కుందేళ్లు, ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్ల బారి నుంచి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవుల విస్తీర్ణం తగ్గడం, స్మగ్లర్ల కార్యకలాపాలు పెరగడంతో వన్యప్రాణులకు అక్కడ భద్రత కరవై ఆహారం దొరకక జనారణ్యాలపై పడుతున్నాయి. ఇటీవల అనేక ప్రాంతాల్లో, గ్రామాల్లోకి పులులు,ఎలుగుబంట్లు, అడవి పందులు తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకువచ్చి ఆహారం కోసం రైతుల పంటలను ధ్వంసం చేస్తున్నాయి. చిత్తూరు ప్రాంతంలో అడవి ఏనుగుల దాడులు ఇటీవల కాలంలో పెరిగిపోయాయి. వీటితోపాటు అడవుల్లోనే మహావృక్షాలనే స్థావరాలుగా చేసుకొని ఉన్న కోతులు, కొండముచ్చులు వాటిని వదిలి జనారణ్యంలోకి వచ్చేశాయి. అవి చేస్తున్న బీభత్సం అంతాఇంతాకాదు. అన్నదాతలకు జరుగుతున్న అపార నష్టం గురించి పట్టించుకునేవారే లేకుండాపోయారు. వాటిని ఎంతో కష్టంగా ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి అడవులకు తరలిస్తున్నా మళ్లీ వారం కల్లా తిరిగి జనారణ్యంలోకి వచ్చేస్తున్నాయి. ముఖ్యంగా పండ్ల తోటల రైతులు కోలుకోలేకుండా పోతున్నారు. తినేది తక్కువే అయినా చేసే నష్టం అపారంగా ఉంది. ఎన్నో వ్యయప్రయసలకు ఓర్చి సాగు చేసుకున్న పంటలు నోటికందుతున్న దశలో వన్యప్రాణులు ధ్వంసం చేస్తుండడంతో పురుగుమందులు, కరెంటు తీగలు పెట్టి కొందరు చంపుతున్నారు. ఇది రానురాను పెరిగిపోతున్నది. ఇక ఎర్రచందనం కోసం రాయలసీమలోని కడప, చిత్తూరు, నెల్లూరు తదితర జిల్లాల్లో స్మగ్లర్ల ఆగడాలకు అంతేలేకుండాపోతున్నది. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసులు కాల్పులు జరుపుతున్నా ప్రాణాలు లెక్కచేయకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. అత్యంత విలువైన ఈ అటవీ సంపద కేవలం నెల్లూరు,చిత్తూరు,కడప సరిహద్దులోనివెలుగొండలు, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరుగుతుంది. ఇందుకు కారణాలు ఏమిటో కొన్ని సంవత్సరాలుగా పరిశోధనలు చేసినా వృక్షశాస్త్రజ్ఞులు కనుగొనలేకపోతున్నారు. గతంలో ఒకసారి బ్రిటీష్ పాలకులు ఈ మొక్కలను ఇంగ్లాడ్‌కు తీసుకువెళ్లి అక్కడ పెంచే ప్రయత్నం కూడా సత్ఫలితాలు ఇవ్వలేదు. ఈ అరుదైన ప్రపంచంలో ఎక్కడా దొరకని ఈ వృక్షసంపదను కాపాడేందుకు 1973లో (కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్‌డేంజర్డ్ స్పీసీస్)లోకి చేర్చారు. అప్పటి నుంచి ఎర్రచందనం ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది.

ఒక్క మాట

అయినా నేటికీ ఇది ఏదో ఒకరూపంలో జపాన్ లాంటిదేశాలకు ఎగుమతి అవుతూనే ఉంది.సముద్ర మార్గం ద్వారా దేశ సరిహద్దులు దాటించేందుకు కొత్తకొత్త వ్యూహాలు అనుసరిస్తూనే ఉన్నారు. దీనిని నియంత్రించేం దుకు పోలీసులు పెద్దఎత్తునే ప్రయత్నం చేస్తున్నారు. అటుపోలీసుల గాలింపులు, ఇటు స్మగ్లర్ల పదఘట్టనలతో నల్లమల శేషాచలం అడవులు అతలాకుతలం అవుతున్నాయి. దీంతో వన్యప్రాణులు తలదాచుకునేందుకు స్థావరాలు లేకుండాపోయాయి. ఒకప్పుడు ఆహారం కోసం ఆతర్వాత సరదాగా ఆరంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా మారిపోయింది. ఆదిమానవుని జీవనం వేటతోనే ఆరంభమైందని చరిత్ర చెబుతున్నది. కేవలం తమ ఆకలి తీర్చుకోవడానికి ఆనాటి ఆదిమానవుడు వేటాడేవాడని చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజుల కాలంలో వేటను సరదాగానో, తమ ప్రతిష్ట కోసం కొనసాగించారు. పులులను వేటాడి చంపితే ఎంతో గౌరవ ప్రతిష్ట లభించినట్లు భావిం చేవారు. 1526 నుండి 1857 వరకు వేట జోరుగా సాగి నట్లు ఆధారాలున్నాయి. మనదేశానికి బ్రిటిష్‌వారి కాలంలో తుపాకులు రావడంతో వేట మరింత సులభతరమైంది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వేటకు అడ్డూఅదుపు లేకుండాపోయిందనే చెప్పొచ్చు.కొందరు సంస్థానాధీశులు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దారులు, పెద్దపెద్ద భూస్వాములు తాము ఎన్ని పులులను వేటాడి చంపిందీ సగర్వంగా ప్రకటించుకునే వారు.వాటి తలలను వాకిలి ముందు పెట్టుకునేవారు. చర్మాలతో సోఫాలను చేయించేవారు. ఈ'షోకు' పెరిగిపోవడంతో వాటికి డిమాండ్ పెరిగి అమ్మకాలు కూడా ఆరంభమయ్యాయి.దీంతో విచ్చల విడిగా వేట కొనసాగింది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలోదాదాపు నలభై వేలకుపైగా ఉన్న పులులసంఖ్య 1972 నాటి కేవలం మూడువేలకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతి ఆనవాళ్లలేకుండా అంతరించిపోతుందని ఆందోళన వ్యక్తంకావడంతో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని అదే సంవత్సరంలో ప్రవేశ పెట్టారు. వేటాడడం నిషేధించడంతోపాటు కొన్ని ప్రత్యేక పథకాలు కూడాచేపట్టారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలం వద్ద ఒక ప్రాజెక్టు ఆరంభమైంది. కోట్లాది రూపాయలు ఈ ప్రాజెక్టులపై వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు లభించడంలేదు. వాస్తవానికి ప్రతిపులి జంట మూడేళ్లకు నాలుగు పిల్లలనుఉత్పత్తి చేస్తుంది. ఇందులో సగంబతికినా ఈపాటికి వేల సంఖ్యలో పులులు ఉండాలి. కానీ అవి పెరగడంలేదు. పులుల ప్రాజెక్టుకు అనుబంధంగా వాటి ఆహారంకోసం జింకలు,కుందేళ్లు, తదితర వన్యప్రాణులను కూడా పెంచాల్సి ఉంటుంది. ఆ జంతువులు తిని తిరగడానికి అడవులు అవసరం. అడవులు అంతరించిపోవడం, జనసంచారం పెరగడంతో జంతువుల సంఖ్య తగ్గిపోతుండడం ఆ ప్రభావం పులితోపాటు వన్యప్రాణులపైపడుతున్నది.దీనికితోడు వేటకు తుపాకులు కూడా అవసరం లేకుండా విషప్రయోగాలతో పులులను మట్టుపెడుతున్నారు. అడవులు అంతర్ధానం అవుతుండడంతో పులులు ఆహారం కోసం వందలకిలో మీటర్లు ప్రయాణిస్తున్నాయి. ఎక్కడ ఆవాసం ఏర్పాటు చేసుకోవాలో, ఎక్కడ తినాలో అర్థకానిపరిస్థితుల్లో ఏకంగా జనారణ్యాలపై పడుతున్నాయి. మొన్న ఫిబ్రవరిలో మహా రాష్ట్రలోని ఒక పులి తెలంగాణలో అడుగుపెట్టి 250కిలోమీటర్లు ప్రయాణించింది. ఇక తూర్పు గోదావరి జిల్లాలో మరొక పెద్దపులి ఏడురోజుల పాటు అధికారులకు చెమటలు పట్టించి ఎట్టకేలకు పట్టుబడింది. మహారాష్ట్రలోని తాడోబా ప్రాంతం నుంచి తెలంగాణ మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లాలోకి ప్రవేశించిన ఆ పులి రాజానగరం, రాజమహేంద్రవరం గ్రామీణ మండలాల్లో ఎనిమిది మూగజీవులను ఆహారంకోసం దాడిచేసి చంపింది. ఇలా పులులే కాదు ఏనుగులు,ఎలుగుబంట్లు,జనారణ్యాలపై దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఒకపక్క అడువులు తగ్గిపోతున్నాయి. పర్యావరణంపై తీవ్రప్రభావం చూపుతున్నది. మరొకపక్క విజృంభించిన విషప్రయోగాలతో వన్యప్రాణులను మట్టుపెడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అవసరం అనుకుంటే చట్టానికి మరింత పదును పెట్టాలి. అడవులను పరిరక్షించాల్సిన అధికారులను, కార్యాలయాలను నగరాలకే పరిమితం చేయకుండా ఆయా ప్రాంతాలకు తరలించాలి. వన్యప్రాణులను కాపాడేందుకు అన్ని స్థాయిల్లోనూ త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యం కావాలి. ●

# ఉచితాల ఊబిలో ప్రగతి రథానికి బ్రేక్!


కొలను వెంకటేశ్వర రెడ్డి

ప్రజల సొమ్మును పంచడం సులువు. ప్రజల జీవితాలను మార్చడం కష్టం. ఆ కష్టమైన పని చేయకుండా, సులభమైన ఉచితాల బాట పట్టడం నేటి రాజకీయాలకు అలవాటుగా మారుతోంది. సంక్షేమం పేరుతో తాయిలాలు పెరుగుతున్నకొద్దీ, రాష్ట్ర ఖజానాపై భారం పెరుగుతోంది. ఓటు కోసం ఇచ్చే ఉచితం ఈరోజు ఆకర్షణ కావచ్చు. కానీ దాని బిల్లు రేపు ప్రజలే పన్నుల రూపంలో చెల్లించాల్సి వస్తుంది. ప్రజాస్వామ్య సంక్షేమం అంటే ప్రజలను ప్రభుత్వంపై ఆధారపడేలా చేయడం కాదు, ప్రభుత్వంఅవసరం లేని స్థాయికి ప్రజలను ఎదిగేలా చేయడం రైతు బంధు, దళిత బంధు, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, పథకం ఏదైనా దాని వెనుక ఉన్న ఆర్థిక భారం చివరకు ప్రజలపైనే పడుతుంది.పన్నులు చెల్లించే ప్రజల సొమ్మును తమ సొంత ఆస్తిలా పంచే అధికారం పాలకులకు ఎవరిచ్చారు?. తాత్కాలిక ప్రయోజనాల కోసం ఖజానాపై మోయలేని భారం మోపడం సంక్షేమం కాదు, భవిష్యత్తు తరాలపై అప్పు బదలాయించడం నిరుద్యోగికి నెలకుకొంత భృతి కంటే శాశ్వత ఉపాధి కావాలి. రైతుకు ఎన్నికల ముందు ఇచ్చే నగదు సాయం కంటే పంటకు గిట్టుబాటు ధర, సాగునీరు, నిల్వ గోదాములు, మార్కెట్ సౌకర్యం కావాలి. మహిళకు ఉచిత ప్రయాణం మాత్రమే కాదు, సురక్షి త రవాణా, స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబన కావాలి. పేద కుటుంబానికి ఒకసారి ఇచ్చే నగదు కంటే, వారి పిల్లల భవిష్యత్తును మార్చే అవకాశాలు అవసరం ప్రభుత్వాలు వందలాది తాయిలాలపై ఖర్చు చేసే బదులు, నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం అనే రెండు రంగా లకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు పేద కుటుంబాలకు ఉన్నత విద్య,ఖరీదైన వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చిన ఉదాహరణలు. ఒక పేద విద్యార్థి ఉన్నత విద్యను పూర్తిచేసి ఉద్యోగం పొందితే, అది ఒక్క వ్యక్తి జీవితాన్నే కాదు, ఒక కుటుంబం ఆర్థిక స్థితినే మార్చగలదు. అదేవిధంగా, తీవ్రమైన అనారోగ్యానికి వైద్యం అందుబాటులో లేక అప్పులపాలయ్యే కుటుంబాన్ని ఆరోగ్య భద్రత కాపాడగలదు. విద్య, వైద్యం భారం తగ్గితే కుటుంబాలు తమ ఆదాయాన్ని గృహనిర్మాణం, పిల్లలభవిష్యత్తు, చిన్న వ్యాపారాలు, పొదుపులపై మళ్లించగలవు. వినియోగం పెరుగుతుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.ఆర్థిక కార్యకలాపాలు విస్తరిస్తాయి. ప్రభుత్వానికి కూడా పన్నుల రూపంలో ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది.ఇదే స్థిరమైన సంక్షేమానికి పునాది.ఉచితాలపేరుతో ప్రజలను శాశ్వతంగా ప్రభుత్వంపై ఆధారపడేలా చేయడంఅభివృద్ధినమూనా కాదు. నిజమైన సంక్షేమం అంటే అవసరమైన వారికి రక్షణకల్పిస్తూనే, ఎక్కువమందిని స్వయం సమృద్ధి దిశగా నడిపించడం. ఓటు కోసం ఇచ్చిన తాయిలం ఒక కుటుంబానికి కొద్దిరోజుల ఉపశమనం ఇవ్వొచ్చు.కానీ మంచి విద్య ఒక తరాన్ని మార్చుతుంది. మంచి వైద్యం ఒక కుటుంబాన్ని అప్పుల నుంచి కాపాడుతుంది. ఉపాధి ఒక జీవితాన్ని నిలబెడుతుంది. అవకాశాలు ఒక సమాజం భవిష్యత్తును నిర్మిస్తాయి. అందుకే పాలకుల లక్ష్యం ఎంత ఉచితం ఇచ్చాం అన్నది కాకుండా, ఎంతమందిని స్వయం

# ఓటర్ల జాబితాలో జవాబు దొరకని ప్రశ్నలు!

తిప్పర్తి శ్రీనివాస్


ప్రజాస్వామ్యంలో ఎన్నిక అనేది కేవలం ఓటు వేసే ప్రక్రియ కాదు. ఓటరు జాబితా నుంచి పోలింగ్ కేంద్రం వరకు, ఓటు లెక్కింపు నుంచి ఫలితాల ప్రకటన వరకుప్రతి దశా ప్రజల విశ్వాసంపై ఆధారపడి ఉంటుంది. ఆ విశ్వాసానికి పునాది ఓటర్ల జాబితా.జాబితాలో అర్హుడైన ప్రతిపౌరుడి పేరు ఉండాలి. అనర్హుడి పేరు ఉండకూడదు. ఒకే వ్యక్తి పేరు పలుచోట్ల ఉండకూడదు. మరణించినవారు,శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన వారు జాబితాలో కొనసాగకుండా చూడాలి. ఈ ప్రాథమిక బాధ్యత సక్రమంగా నిర్వర్తించబడినప్పుడే ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం ఉంటుంది. అయితే, ఇటీవలి కాలంలో ఓటర్ల జాబితాల్లో కనిపిస్తున్న 'అన్‌మ్యాప్డ్'ఓటర్లు, పేర్లలో తప్పులు, వివరాల అసమానతలు వంటి అంశాలు ఇప్పుడు కొన్ని అసౌకర్యకరమైన ప్రశ్నలను ముందుకు తెస్తున్నాయి. ప్రస్తుత ఓటర్ల జాబితాలను 2002లో జరిగిన ప్రత్యేక సారాంశ సవరణఎస్ఐఆర్ రికార్డులతో మ్యాపింగ్ చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? దాదాపు పావు శతాబ్దం కాలంగా ఎన్నికల కోసం ఉపయోగించిన ఓటర్ల జాబితాల ఖచ్చితత్వంపై ఇది ఎలాంటి సందేశాన్ని ఇస్తోంది? 2002లో ఒక ఓటరు జాబితా రూపొందించబడింది. ఆ తరువాత ఎన్నో ఎన్నికలు జరిగాయి. లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రభుత్వాలు మారాయి. అధికార పార్టీలు మారాయి. ప్రతి పక్షాలు అధికారంలోకి వచ్చాయి. ప్రతి ఎన్నికలోనూకోట్లాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించారు. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఆ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. అయితే ఇప్పుడు అదే వ్యవస్థ 2002 నాటి జాబితాను ఆధారంగా తీసుకుని ప్రస్తుత ఓటర్లను గుర్తించాల్సిన అవసరం ఏర్పడితే, సహజంగానే ఒక ప్రశ్న తలెత్తుతుంది. గత ఇరవై ఐదేళ్లుగా ఓటర్లజాబితాల నిర్వహణ ఎంత సమర్థవంతంగా జరిగింది? ఎన్నికల వ్యవస్థపై ప్రజలనమ్మకాన్ని మరింత బలోపేతం చేయా లంటే ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాలి. మరణించిన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండటం ఒకసమస్య. ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి శాశ్వతంగా మారిపోయిన వ్యక్తి పేరు పాత జాబితాలో కొనసాగడం మరో సమస్య. ఇవి పరిపాలనా ప్రక్రియలో ఎదురయ్యే సహజమైన లోపాలుగా కొంతవరకు అర్థంచేసుకోవచ్చు. కానీ విస్తృత స్థాయిలో పేర్లలో తప్పులు, చిరునామాల్లో పొరపాట్లు, కుటుంబ సంబంధాల్లో అసమానతలు, ఒకే వ్యక్తి వివరాలు వేర్వేరు విధాలుగా నమోదుకావడం లేదా పాత రికార్డులతో ప్రస్తుత రికార్డులను సరిపోల్చలేని పరిస్థితి ఉంటే, దాన్ని సాధారణ సాంకేతిక లోపంగా మాత్రమే చూడటం కష్టం. ఒకవైపు, ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాలను శుద్ధి చేయాల్సిన అవసరాన్ని చెబుతోంది. మరోవైపు, ఆ శుద్ధి ప్రక్రియలో గతంలో అధికారికంగా ఆమోదించబడిన జాబితాలతో ప్రస్తుత జాబితాలను సరిపోల్చాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. మరి గత ఎన్నికల సమయంలో ఉపయోగించిన జాబితాలు సరైనవే అయితే ఇప్పుడు ఇంత పెద్ద ఎత్తున మ్యాపింగ్ ఎందుకు



అవసరమైంది? అవి అప్పుడే లోపభూయిష్టంగా ఉంటే, ఆ జాబితాల ఆధారంగా జరిగిన గత ఎన్నికల ప్రక్రియలపై కనీసం పరిపాలనా స్థాయిలో సమీక్ష అవసరం కాదా? ఎన్నికల సంఘం గతఎన్నికల ఫలితాలను తిరిగి పరిశీలించాలన్నది ఈ ప్రశ్నల ఉద్దేశం కాదు. కానీ ఓటర్ల జాబితా నాణ్యతపై ఒక సంస్థాగత ఆడిట్ ఎందుకు ఉండకూడదు? ఏళ్ల తరబడి జాబితాలో కొనసాగిన తప్పులు ఎప్పుడు గుర్తించబడ్డాయి? వాటిని సరిదిద్దడానికి ఎలాంటి వ్యవస్థలు పనిచేశాయి? ఎన్ని పేర్లు తొలగించబడ్డాయి? ఎన్ని కొత్త పేర్లు చేర్చబడ్డాయి? ఎంతమంది ఓటర్ల వివరాలు సరిపోలలేదు? ఈ తప్పులకు కారణాలు ఏమిటి? రాష్ట్రాల వారీగా, నియోజకవర్గాల వారీగా ఈ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచడంవల్ల ఎన్నికల వ్యవస్థపై నమ్మకం తగ్గదు, మరింత పెరుగుతుంది. ప్రజాస్వామ్యంలో పారదర్శకత అంటే కేవలం ఫలితాలను ప్రకటించడంకాదు. డేటా ఎలా తయారైంది, ఎలా సరిదిద్దబడింది, ఎలాంటి ప్రమాణాలతో ఓటరును గుర్తించారు అన్నది కూడాప్రజలకు తెలియాలి. ప్రత్యేకించి డిజిటల్ యుగంలో ఈ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండాలి. ఒక ఓటరు తన పేరు ఏ రికార్డుతో అనుసంధానమై ఉందో తెలుసుకునే అవకాశం ఉండాలి. పేరు ఎందుకు 'మ్యాప్'కాలేదో తెలుసుకునేహక్కు ఉండాలి. తన వివరాల్లో పొరపాటు ఉంటే దాన్ని సరిచేసుకునే సులభమైన, కాలపరిమితితో కూడిన విధానం ఉండాలి. అభ్యంతరం వ్యక్తం చేసిన పౌరుడికి దాని పరిష్కారం గురించి స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. అంతకన్నా ముఖ్యంగా, ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీలకూ, పౌర సమాజానికీ, స్వతంత్ర పరిశీలకులకూ తగిన స్థాయిలో పరిశీలనా అవకాశం కల్పించాలి. ఓటర్ల జాబితా అనేది ఎన్నికల సంఘం సొంత ఆస్తికాదు,అది ప్రజాస్వామ్యానికి చెందినప్రజారికార్డు. ఇక్కడ మరోఅంశాన్ని కూడా గుర్తుంచుకోవాలి. ఓటరు జాబితాలో తప్పు అంటే కేవలం ఒక డేటా ఎంట్రీ పొరపాటు కాదు.ఒక అర్హుడైన ఓటరు పేరులేకపోతే, అతని రాజకీయ హక్కు ప్రభావితమవుతుంది. ఒక అనర్హుడి పేరు కొనసాగితే, ఎన్నికల ప్రక్రియపై అనుమానం ఏర్పడుతుంది. ఒకరి పేరు తప్పుగా మ్యాప్ అయితే, అతని గుర్తిం పుపై సమస్య తలెత్తుతుంది. అందువల్ల ఓటర్ల జాబితాశుద్ధి అనేది అత్యంత జాగ్రత్తగా, నిష్పక్షపాతంగా, మానవీయంగా జరగాల్సిన ప్రక్రియ. ఎన్నికల సంఘంమీద రాజకీయ ఆరోపణలుచేయడం సులభం. కానీ సంస్థాగత ప్రశ్నలకు సంస్థాగత సమాధానాలు ఇవ్వడం చాలా ముఖ్యమైనది. ఇవి కేవలం సాంకేతిక లోపాలు అనిచెప్పడం సరిపోదు. లోపాలు ఎందుకు వచ్చాయో, వాటి విస్తృతి ఎంత, వాటిని నివారించేందుకు గతంలో ఏచర్యలు తీసుకున్నారో వివరించాలి.ఎందుకంటే చివరికి ప్రశ్న ఒక పార్టీ గెలిచిందా,మరొక పార్టీ ఓడిందా అన్నది కాదు. ప్రశ్న ఓటు వేసిన పౌరుడి పేరు ఉన్న జాబితాపై అతనికి నమ్మకం ఉందా?గత 25ఏళ్లలో ఎన్నో ఎన్నికలు జరిగాయి.ఆ ఎన్నికలన్నింటికీ ఓటర్ల జాబితాలేపునాది. ఇప్పుడు ఆ పునాదిలో లోపాలు ఉన్నాయని తేలితే, దానిని దాచిపెట్టడం కన్నాబహిరంగంగా అంగీకరించి సరిదిద్దడం ప్రజాస్వామ్యానికి మేలు చేస్తుంది. ఎన్నికల సంఘం స్వతంత్రత ఎంతముఖ్యమో, దాని జవాబుదారీతనం కూడా అంతే ముఖ్యం.ప్రశ్నలకు ధైర్యంగా సమాధానం చెప్పగలగడమే నిజ మైన సంస్థాగత బలం. అందుకే 'అన్‌మ్యాప్డ్ ఓటర్లు' అనే పదం వెనుక దాగి ఉన్న పెద్దప్రశ్నను నిర్లక్ష్యం చేయ కూడదు. ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు స్పష్టమైన, లెక్క లతో కూడిన, పారదర్శకమైన సమాధానాలు ఇవ్వగలిగిన పుడే ఎన్నికల వ్యవస్థపై విశ్వాసం మరింత బలపడుతుం ది. అదే ప్రజాస్వామ్యానికి నిజమైన రక్షణ.

# నాటో తూర్పుదేశాలపై దాడులకు రష్యా స్కెచ్

## ఉక్రెయిన్‌కు మద్దతు ఇస్తున్న దేశాలపైనా దాడులకు అవకాశం



**బలార్షా, సెప్టెంబరు 18:** రష్యాఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ రష్యా చర్యలపై కీలక హెచ్చరిక చేశారు. ఉక్రెయిన్‌కు మద్దతు ఇస్తున్న యూరప్ దేశాలు, ముఖ్యంగా నాటో తూర్పు వైపున ఉన్న దేశాలను డ్రోన్లు లేదా క్షిపణులతో దాడిలక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అయితే ఇవి రష్యా ఉద్దేశపూర్వక దాడులేనని నిరూపించడం కష్టంగా ఉండేలా వాటిని ప్రమాదాలుగా చూపించే ప్రయత్నం జరగవచ్చని టస్క్ అన్నారు. పోలిష్ పార్లమెంట్‌లో గురువారం చేసిన ప్రసంగంలో టస్క్ మాట్లాడుతూ నాటో తూర్పు వైపున ఉన్న ఒకటి లేదా అంతకంటే ఎక్కువ దేశాల భూభాగంలోకి డ్రోన్లు లేదా ఇతర క్షిపణులు ప్రవేశించి నష్టం కలిగించే ప్రమాదం ఉందన్నారు. దాడి జరిగిన తర్వాత అది అనుకోకుండా జరిగిన ఘటనగా రష్యా ప్రకటించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అలాంటి పరిస్థితి నాటోదేశాల ప్రతిస్పందనను బలహీనపరచడం లేదా దాడికి గురైన సభ్యదేశానికి వెంటనే సహాయం అందించడంపై సంకోచం కలిగించడమే లక్ష్యంగా ఉండవచ్చని టస్క్ అభిప్రాయపడ్డారు. రష్యా జెట్ ఇంజిన్‌తో నడిచే డ్రోన్ల వినియోగాన్ని పెంచుతోందని టస్క్ అన్నారు. ఇవి ఎక్కువ వేగంతో, ఎక్కువ ఎత్తులో ప్రయాణించగలవని, అందువల్ల ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు వాటిని ముందుగానే గుర్తించడం మరింత కష్టమవుతుందని పేర్కొన్నారు. నాటో, ఉక్రెయిన్, అమెరికా నిఘా సంస్థల నుంచి అందుతున్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని తాను ఈ హెచ్చరికలు చేస్తున్నట్లు టస్క్ తెలిపారు. యూరప్‌లో రష్యా హైబ్రిడ్ కార్యకలాపాలు పెరుగుతున్నాయని పేర్కొంది. ఉక్రెయిన్‌కు యూరప్ నుంచి అందుతున్న సైనిక, ఇతర అవసరమైన సహాయాన్ని అడ్డుకునేందుకు సరిహద్దు చెక్‌పోస్టులను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని టస్క్ గతంలో కూడా హెచ్చరించారు. పోలాండ్‌ఉక్రెయిన్ సరిహద్దుకు సమీపంలో ఇటీవల డ్రోన్ ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈనెల 15న పోలాండ్ తన సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద రక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నట్లు ప్రకటించింది. అంతకుముందు ఉక్రెయిన్ మోల్డోవా సరిహద్దులోని ఒక చెక్‌పాయింట్‌పై డ్రోన్ దాడిలో ఇద్దరు మరణించారని, పోలాండ్‌ఉక్రెయిన్ సరిహద్దు వద్ద కూడా ముప్పు తలెత్తిందని టస్క్ వెల్లడించారు. రష్యా ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ, లాజిస్టిక్స్‌ను దెబ్బతీయడంపై దృష్టి పెట్టిందని టస్క్ పేర్కొన్నారు. సమీప భవిష్యత్తులో ఉక్రెయిన్‌లోని ఆరు ప్రధాన నగరాలపై అధిక తీవ్రతతో వరుస దాడులు జరిగే అవకాశం ఉందని తమకు అందిన నిఘా సమాచారం సూచిస్తోందని తెలిపారు. ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 17న రష్యా ఉక్రెయిన్‌లోని కీవ్ సహా పలు ప్రాంతాలపై భారీ డ్రోన్, క్షిపణి దాడులు జరిపినట్లు నివేదించింది. ఈ దాడుల నేపథ్యంలో పోలాండ్ కూడా తన యుద్ధ విమానాలను అప్రమత్తం చేసింది. అయితే పోలిష్ భూభాగంలోని గగనతల ఉల్లంఘన నమోదుకాలేదని అధికారులు తెలిపారు. టస్క్ ఉక్రెయిన్ పర్యటనకు వెళ్లనున్నట్లు ప్రకటించారు. కీవ్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ అయి కొత్త రకం డ్రోన్ల నుంచి రక్షణ మార్గాలు, రష్యాపై తదుపరి ఆంక్షలు వంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పోలాండ్‌లో శాశ్వత అమెరికా ఆర్మీ స్థావరం ఏర్పాటు దిశగా చర్చ జరుగుతోందని తెలిపారు. అమెరికా ప్రతినిధి బృందం పోలాండ్‌లో పలు ప్రాంతాలను పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే శాశ్వత స్థావరంపై తుది నిర్ణయం ఇంకా వెలువడలేదు. పోలాండ్‌లో సుమారు 10వేల మంది అమెరికా సైనికులు ఉండగా, మేలో కొంతమంది సైనికులను తాత్కాలికంగా వెనక్కి తీసుకున్నారు. ఈ చర్య తాత్కాలికమేనని అమెరికా, పోలాండ్ అధికారులు తెలిపారు.



# అగ్నిపథ్ కింద అగ్నివీర్‌లకు ఉద్యోగావకాశాలు

## హోంశాఖలో ప్రత్యేక విభాగం ఏర్పాటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** అగ్నిపథ్ పథకం కింద సైన్యంలో చేరిన అగ్నివీరుల భవిష్యత్తు, సర్వీస్ పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశాలపై కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. అగ్నిపథ్ నిబంధనల ప్రకారం నాలుగేళ్ల సేవ పూర్తయిన తర్వాత ప్రతి బ్యాచ్‌లో గరిష్ఠంగా 25 శాతం మంది అగ్నివీరులను మాత్రమే రెగ్యులర్ క్యాడర్‌లో చేర్చుకునే అవకాశం ఉంది. మిగిలిన వారికి పునరావాసం, తదుపరి ఉద్యోగ అవకాశాల కోసం కేంద్రం పలు మార్గాలను ఏర్పాటు చేసింది. అగ్నిపథ్ పథకం ప్రకారం అగ్నివీరుల సేవా కాలం నాలుగేళ్లు. నాలుగేళ్ల సేవ పూర్తయ్యే సమయంలో పనితీరు, సంస్థాగత అవసరాలు, ఇతర నిర్దేశిత ప్రమాణాల ఆధారంగా ప్రతి బ్యాచ్‌లో గరిష్ఠంగా 25 శాతం మందిని సాయుధ దళాల రెగ్యులర్ క్యాడర్‌లో చేర్చుకోవచ్చు. అయితే మిగిలిన అగ్నివీరులకు కూడా సేవ తర్వాత ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖలతో కలిసి చర్యలు తీసుకుంటోంది. 2026 జూలైలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్, అసోం రైఫిల్స్‌లో కానిస్టేబుల్ రైఫిల్‌మన్ పోస్టుల నియామకాల్లో మాజీ అగ్నివీరులకు 50 శాతం ఖాళీలను రిజర్వ్ చేస్తామని ప్రకటించింది. అంతేకాదు, మాజీ అగ్నివీరులకు నిర్దేశిత గరిష్ఠ వయోపరిమితిలో 3 ఏళ్ల సడలింపు, మొదటి బ్యాచ్‌కు గరిష్ఠ వయోపరిమితికి అదనంగా 5 ఏళ్ల వరకు సడలింపు, పిఎస్‌టి నుంచి మినహాయింపు, శరీర దారుఢ్యం నుంచి మినహాయింపు, రాత పరీక్ష నుంచి మినహాయింపు వంటి ప్రయోజనాలను ప్రభుత్వం ప్రకటించింది. మాజీ అగ్నివీరుల తదుపరి ఉద్యోగ అవకాశాలను సమన్వయం చేసేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. 2026 జూలై నాటికి మొదటి బ్యాచ్ అగ్నివీరులు తమ నాలుగేళ్ల సేవా కాలాన్ని ఇంకా పూర్తి చేయలేదని కూడా హోం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. భారతీయ రైల్వే కూడా మాజీ అగ్నివీరులకు ఉద్యోగ అవకాశాలను కల్పించే విధంగా రిజర్వేషన్‌ను అమలు చేస్తోంది. 2026 ఫిబ్రవరిలో రైల్వే, భారత సైన్యం కలిసి మాజీ అగ్నివీరుల తదుపరి కెరీర్ అవకాశాల కోసం సహకార వ్యవస్థను ప్రకటించాయి.

## 51 వేలమంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక పత్రాలు అందించనుంది. 20వ రోజ్‌గార్ మేళాలో భాగంగా 51 వేల మందికి పైగా కొత్తగా నియమితులైన అభ్యర్థులకు ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేయనున్నారు. శనివారం ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వెల్లడించింది. సెప్టెంబర్ 19న మధ్యాహ్నం 12:30 గంటలకు రోజ్‌గార్ మేళా ప్రారంభం కానుంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగే ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొని ఎంపికైన అభ్యర్థులతో మాట్లాడనున్నారు. దేశవ్యాప్తంగా ఒకేసారి 45 ప్రాంతాల్లో ఈ రోజ్‌గార్ మేళా నిర్వహించనున్నట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో తెలిపింది. అపాయింట్‌మెంట్ లెటర్లు అందుకోనున్న అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో విధుల్లో చేరనున్నారు. వీటిలో రెవెన్యూ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం, రక్షణ మంత్రిత్వ శాఖ తదితర కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలు ఉన్నాయి. యువతకు ఉద్యోగ అవకాశాలను విస్తరించడం, దేశ అభివృద్ధి ప్రక్రియలో వారిని మరింత భాగస్వాములను చేయడమే రోజ్‌గార్ మేళా లక్ష్యమని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. 20వ రోజ్‌గార్ మేళా పూర్తయ్యే నాటికి ఈ కార్యక్రమం ద్వారా అపాయింట్‌మెంట్ లెటర్లు అందుకున్న యువత సంఖ్య 12.75 లక్షలకు చేరుతుందన్నారు.



# యువతలో ఆధ్యాత్మిక చింతన పెరగడం మంచి పరిణామం

### ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్

**ఉజ్జయిని, సెప్టెంబరు 18:** ధర్మం అనేది కేవలం వృద్ధాప్యానికి పరిమితమైన అంశం కాదని, మనిషి పుట్టినప్పటి నుంచి చివరి వరకు అది మార్గనిర్దేశం చేస్తుందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో నిర్వహించిన యువ ధర్మ సంసద్ కార్యక్రమంలో యువతను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రస్తుత కాలంలో యువత ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని కొనియాడారు. భగవద్గీత, రామాయణం వంటి పవిత్ర గ్రంథాలను కేవలం పదవీ విరమణ తర్వాత చదవాలని చాలామంది భావిస్తారని, అయితే ఆ అభిప్రాయం ఏమాత్రం సరైనది కాదని ఆయన స్పష్టం చేశారు. జీవితంలోని ప్రతి అడుగు ధర్మానుసారమే సాగాలని సూచించారు. నేటి తరం యువత (జెన్‌జీ) ధర్మం, ఆధ్యాత్మిక అంశాలు, భజనల పట్ల ఆసక్తి కనబరచడం సంతోషకరమని భగవత్ అన్నారు. "అన్నీ నేనే చేస్తున్నాను" అనే అహంకారం కేవలం భ్రమకే దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. ధర్మాన్ని నిష్పక్షపాతంగా అర్థం చేసుకోవాలంటే, ముందుగా మనసులో ఉన్న పాత అపోహలను, ముందస్తు అభిప్రాయాలను పక్కన పెట్టాలని కోరారు. తన ఆలోచనలను ఇతరులపై రుద్దడం తన ఉద్దేశం కాదని, ఈ జ్ఞానం సృష్టి ఆరంభం నుంచే ఉందని ఆయన వివరించారు. సృష్టి ఆది నుంచి అంతం వరకు ధర్మమే శాశ్వతమని, వ్యక్తిగత జీవితంలో పుట్టుక నుంచి మరణం వరకు సర్వ సుఖాలకు ధర్మమే మూలమని మోహన్ భగవత్ పునరుద్ఘాటించారు.

# నిఠారి హత్యలకేసులో నిర్దోషి సురీందర్‌కోలి ఆత్మహత్య

## టీస్టాల్‌లో ఉరికి వేలాడుతూ కనిపించిన మృతదేహం

**డెహ్రాడూన్, సెప్టెంబరు 18:** ఒకప్పుడు నిఠారీ రాక్షసుడుగా ముద్రపడి, సంచలనం సృష్టించిన 2006 నాటి హత్యల కేసులో నిర్దోషిగా విడుదలైన సురీందర్ కోలి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉత్తరాఖండ్లోని హరిద్వార్లో ఒక టీస్టాల్ లోపల ఉరికి వేలాడుతూ అనుమానాస్పద స్థితిలో అతడి మృతదేహం కనిపించింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడున్న ఆధార్ కార్డ్ ఆధారంగా మృతుడిని సురీందర్ కోలిగా గుర్తించారు. గత ఏడాది సుప్రీంకోర్టు అతడిని నిర్దోషిగా విడుదల చేసిన తర్వాత, గత కొంతకాలంగా హరిద్వార్లో టీ అమ్ముకుని జీవనం సాగిస్తున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. అతడి మృతిపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. 2006 డిసెంబర్లో ఉత్తరప్రదేశ్లోని నోయిడా సెక్టార్ 31లోని డీ 5 బంగ్లా పక్కన ఉన్న కాలువ వెనుక ప్లాస్టిక్ సంచులలో కుక్కిన 16 మానవ పుర్రెలు, ఎముకలు, దుస్తులను పోలీసులు కనుగొన్నారు. సమీపంలోని నిఠారీ గ్రామానికి చెందిన పేదలు, కూలీల కుటుంబాలకు చెందిన పిల్లలు అదృశ్యమవుతున్నట్లు స్థానికులు చాలా కాలంగా ఫిర్యాదులు చేశారు. అయితే వారి ఆందోళనలను పోలీసులు తొలుత పట్టించుకోలేదని ఆరోపణలు వచ్చాయి. మరోవైపు పాయల్ అనే యువతి అదృశ్యంపై పోలీసులు దర్యాప్తు చేశారు. ఆమె మొబైల్ ఫోన్ను స్థానికుడైన రిక్షా వ్యక్తి వద్ద గుర్తించారు. డి5లో నివసించే వ్యక్తి ఆ మొబైల్ ఫోన్ తనకు ఇచ్చినట్లు అతడు చెప్పాడు. ఆ ఇల్లు వ్యాపారవేత్త మొనిందర్ సింగ్ పాంధర్కు చెందగా, సురీందర్ కోలి అక్కడ పనివాడిగా ఉన్నాడు. పోలీసులు ఆ ఇంట్లో సోదాలు చేయగా 19 మంది పిల్లల హత్యలు, నరమాంస భక్షణకు సంబంధించిన ఆధారాలు లభించాయి.



నిఠారీలో నివసించే పేద పిల్లలను ప్రలోభపెట్టి, వారిని చంపి, మృతదేహాలను ముక్కలు చేసి, వండుకొని తిన్నారన్న పుకార్లు వ్యాపించాయి. కాగా, మొనిందర్ సింగ్ పాంధర్, సురీందర్ కోలిని పోలీసులు అరెస్ట్ చేశారు. అత్యాచారం, హత్య, సాక్ష్యాలను ధ్వంసం చేసిన ఆరోపణలతో సహా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. 20072010 మధ్య సీబీఐ 19 కేసులు నమోదు చేసింది. సురీందర్ కోలికి పలు కేసుల్లో కోర్టు మరణశిక్షవిధించగా, పాంధేర్కు ఇతర కేసుల్లో మరణశిక్ష, యావజ్జీవ కారాగార శిక్షలు పడ్డాయి. 2007లో సురీందర్ కోలికి మరణశిక్ష అమలు జరిగే పరిస్థితి దాదాపు ఖరారైంది. కానీ చివరి నిమిషంలో దాఖలైన పిటిషన్‌పై అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి స్పందించారు. అతడి మరణశిక్ష అమలును నిలిపివేశారు. దీంతో కోలికి ప్రాణాలతో బయటపడే అవకాశం లభించింది. మరోవైపు ఈ కేసులు ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీళ్లకు వెళ్లగా ఆరోపణల్లో లోపాలు, దర్యాప్తులో లొసుగులు బయటపడ్డాయి. విశ్వసనీయమైన సాధారాలు లేవని పేర్కొంటూ 2023 అక్టోబర్లో నిందితులైన కోలి, పాంధేర్ను నిర్దోషులుగా హైకోర్టు విడుదల చేసింది. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం, బాధితుల కుటుంబాలతో కలిసి సీబీఐ ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. 2025లో సుప్రీంకోర్టు కూడా అన్ని ఆరోపణల నుంచి సురీందర్ కోలిని నిర్దోషిగా విడుదల చేసింది.

నేరాల దారుణ స్వభావాన్ని అంగీకరిస్తూనే, ఎంత తీవ్రమైన అనుమానం అయినా, సహేతుకమైన సందేహానికి అతీతమైన రుజువుకు ప్రత్యామ్నాయం కాలేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది.

## మమతకు ఫుట్‌బాల్‌ప్లేయర్, రితబ్రతకు ఎన్వలప్ ఎన్నికల గుర్తులు కేటాయించిన ఇసి



**కోల్‌కత్తా, సెప్టెంబరు 18:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఉప ఎన్నికల నేపథ్యంలో, ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీలోని రెండు వర్గాలకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నూతన పేర్లను, ఎన్నికల చిహ్నాలను కేటాయించింది. పార్టీలో తలెత్తిన అంతర్గత వర్గపోరు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. మమతా బెనర్జీ నేతృత్వంలోని వర్గానికి మమత ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ అనే పేరును, ఫుట్‌బాల్ ప్లేయర్ గుర్తును ఈసీ కేటాయించింది. అదే సమయంలో, అరూప్ రాయ్ నేతృత్వంలోని అసమ్మతి వర్గానికి డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్ అనే పేరును ఖరారు చేస్తూ, ఎన్వలప్ గుర్తును కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతకుముందు ఈనెల 17న, టీఎంసీ అసలు పేరును, చిహ్నాన్ని ఈ రెండు వర్గాలు ఉపయోగించకుండా ఎన్నికల సంఘం తాత్కాలిక నిషేధం విధించింది. పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్, రెజీనగర్ నియోజకవర్గాలకు అక్టోబర్ 6న జరగనున్న ఉప ఎన్నికల దృష్ట్యా ఈ చర్యలు చేపట్టింది. దీంతో రెండు వర్గాలు తమకు నచ్చిన పేర్లు, గుర్తుల జాబితాను ఈసీకి సమర్పించగా, వాటిని పరిశీలించిన అనంతరం ఎన్నికల సంఘం ఈ కేటాయింపులు చేసింది.

### నందిగ్రామ్‌నుంచి టిఎంసి అభ్యర్థి విత్‌డ్రా కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు పలికిన మమత

పార్టీని, ఎన్నికల గుర్తును కోల్పోయిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, మాజీ సీఎం మమతా బెనర్జీకి బిగ్ షాక్ తగిలింది. రాబోయే నందిగ్రామ్ ఉప ఎన్నికల బరి నుంచి మమతా వర్గం అభ్యర్థి విత్ డ్రా అయ్యారు. నందిగ్రామ్ బై ఎలక్షన్స్ కోసం మమతా వర్గం తమ అభ్యర్థిగా సంచితా ప్రధాన్ డే అనే మహిళా టీచర్‌ను ప్రకటించారు. అయితే, ఆమె పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారితో భేటీ అయిన కొన్ని గంటల్లోనే తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. సువేందుతో భేటీ తర్వాత ఎన్నికల పోటీ నుంచి బయటకు రావడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీనితో మాజీ సీఎం మమతా బెనర్జీ కూడా వ్యూహాత్మకంగా ముందుకు పోయారు. బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించడంతో బిజెపికి కూడా టిఎంసి షాక్ ఇచ్చినట్లయింది. మరోవైపు, మమతా బెనర్జీకి రాజకీయ తలనొప్పులు మరింత ఎక్కువయ్యాయి. ఇప్పటికే టీఎంసీలో వర్గ పోరు తీవ్రమైంది. ఈ నేపథ్యంలో ఈసీ టీఎంసీ పేరు, ఎన్నికల గుర్తును ఫ్రీజ్ చేసింది. మమతా వర్గానికి ఫుట్‌బాల్ ప్లేయర్ గుర్తు, రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు వర్గానికి ఎన్వలప్ కవర్ గుర్తును కేటాయించింది. ఈ గుర్తులపైనే రెండు వర్గాలు ఉప ఎన్నికల్లో పోటీ చేయబోతున్నాయి. ఈసీ ఈ గుర్తుల కేటాయింపు చేసిన కొన్ని గంటల్లోనే మమతాకు సంచితా బిగ్ షాక్ ఇచ్చారు. ఈ ఏడాది జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఘోర పరాజయం చవిచూసింది. మమతా బెనర్జీ భవానీపూర్ నుంచి ఓడిపోయారు. ఈ స్థానం నుంచి పోటీ చేసిన సువేందు అధికారి మమతను చిత్తుగా ఓడించారు. సువేందు భవానీపూర్‌తో పాటు నందిగ్రామ్ నుంచి పోటీ చేసి రెండు చోట్ల విజయం సాధించారు. ఎన్నికల తర్వాత భవానీపూర్ నుంచి ఎమ్మెల్యేగా కొనసాగడానికే ఇష్టపడి, నందిగ్రామ్‌కు రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో నందిగ్రామ్‌కు బైఎలక్షన్లు అనివార్యమయ్యాయి. టీఎంసీ ఘోర పరాజయం తర్వాత వర్గపోరు ముదిరింది.

## ప్రతిపక్ష పార్టీలను చీల్చే కుట్రచేస్తున్న బిజెపి

### శివసేన, ఎన్సీపి ఇపుడు టిఎంసి రాహుల్ గాంధీ సెటైర్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పేరు, ఎన్నికల గుర్తును ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేయడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ వర్గానికి మద్దతు ప్రకటించిన ఆయన బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ప్రతిపక్ష పార్టీలను చీల్చేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. మొదట శివసేన తర్వాత ఎన్సీపీ ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్ అంటూ రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రతిపక్ష పార్టీని చీల్చి, ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాక్కునే విధంగా ఒకే తరహా పరిణామాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ ఇప్పుడు పార్టీ చోరీ కూడా అంటూ విమర్శలు చేశారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం టీఎంసీలో రెండు వర్గాలు పార్టీపై హక్కు కోరుతున్న నేపథ్యంలోనే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మమతా బెనర్జీ వర్గం, మరో వర్గం ఇకపై ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ పేరు, ఫ్లవర్స్ అండ్ గ్రాస్ గుర్తును ఉపయోగించకూడదని ఆదేశించింది. రెండు వర్గాలు కొత్త పేర్లు, గుర్తుల నుంచి తమకు కావాల్సిన వాటిని ఎంచుకోవాలని సూచించింది. ఈ నిర్ణయం తుది తీర్పు కాదని, వివాదంపై తుది నిర్ణయం తర్వాత తీసుకోనున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజినగర్ అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి.

ఈ ఎన్నికల నేపథ్యంలోనే ప్రస్తుత టీఎంసీ పేరు, గుర్తుపై తాత్కాలిక ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఇదే సమయంలో మమతా వర్గం ప్రత్యామ్నాయ పేరు, గుర్తు ఎంపికలను ఈసీకి పంపింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఈసీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. టీఎంసీని బలహీనపరిచే ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు.

# బంగ్లా ప్రధాని తారిక్ రెహమాన్ వచ్చే నెల భారత్ రాక



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** బంగ్లాదేశ్ ప్రధాని తారిఖ్ రహమాన్ నవంబర్‌లో భారత్‌లో పర్యటించే అవకాశం ఉందని ఓ నివేదిక వెల్లడించింది. తొలిసారిగా ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఢిల్లీకి వచ్చే అంశంపై భారత్, బంగ్లాదేశ్ మధ్య అధికారిక స్థాయిలో చర్చలు మళ్లీ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. పర్యటన తేదీ, అజెండా ఇంకా ఖరారు కాలేదని సమాచారం. ఇటీవల ఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు రావాలని రెహమాన్‌కు భారత్ రెండు సార్లు ఆహ్వానం పంపింది. కానీ రెహమాన్ మాత్రం రాలేదు. తాజాగా ఇరు దేశాల అధికారుల మధ్య చర్చలు తిరిగి ప్రారంభమయ్యాయి. తారిఖ్ రహమాన్ ఢిల్లీ పర్యటనకు సంబంధించిన తేదీ, చర్చించాల్సిన అంశాలను ఖరారు చేసే దిశగా ఇరు దేశాల అధికారులు సంప్రదింపులు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. తారిఖ్‌కు భారత్ ఇప్పటికే రెండు వేర్వేరు ఆహ్వానాలు పంపారు.

# రష్యానుంచి చౌకగా యురేనియం కొనుగోలుచేస్తున్న అమెరికా

**మాస్కో, సెప్టెంబరు 18:** రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేసే దేశాలపై భారీ సుంకాలు విధించేలా అమెరికా కొత్త చట్టానికి మార్గం సుగమం చేసింది. లిండ్సే ఓ.గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్2026కు అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. దీంతో రష్యా ఇంధనం కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై 100 శాతం వరకు టారిఫ్ విధించే అధికారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు దక్కనుంది. అయితే ఇది ఆటోమేటిక్‌గా అమలయ్యే టారిఫ్ కాదు. ట్రంప్ ఆ అధికారాన్ని ఉపయోగించాల్సి ఉంటుంది. ఇదే సమయంలో రష్యా నుంచి వచ్చే అణు ఇంధనంపై మాత్రం అమెరికా పూర్తిగా తలుపులు మూయలేదు. ముఖ్యంగా రష్యా నుంచి లభించే తక్కువ సాంద్రత యురేనియం విషయంలో పరిమిత మినహాయింపులు కొనసాగుతున్నాయి. అమెరికా అణు విద్యుత్ రంగానికి రష్యా ఇంధన సరఫరా ఇప్పటికీ కీలకంగా ఉండటమే దీనికి ప్రధాన కారణం. 2024లో అమెరికా రష్యన్ యురేనియం దిగుమతులపై ఆంక్షలు విధించింది. అయితే దేశీయ అణు రియాక్టర్లకు ప్రత్యామ్నాయం దొరకని పరిస్థితుల్లో లేదా జాతీయ ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే దిగుమతులకు మినహాయింపు ఇచ్చే అవకాశం ఉంచింది.

**ఆంక్షలు మరి అమెరికాకు వర్తించవా?**

# సంక్షిప్త వార్తలు

## ఢిల్లీ పాఠశాలలకు బాంబు బెదిరింపులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** దేశ రాజధాని ఢిల్లీలో పాఠశాలలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. శుక్రవారం మయూర్ విహార్ ఫేజ్-1లోని బలరామ్ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఇతర భద్రతా బృందాలు పాఠశాల వద్దకు చేరుకున్నాయి. ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారుల ప్రకారం.. ఉదయం 8.40 గంటలకు పాఠశాలలో బాంబు ఉన్నట్లు సమాచారం అందింది. వెంటనే భద్రతా బృందాలు పాఠశాలలకు చేరుకుని తనిఖీలు ప్రారంభించాయి. పాఠశాల ప్రాంగణంలోని తరతి గదులు, కారిడార్లు, ఇతర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

## అసెంబ్లీ ఆమోదించిన 12 బిల్లులకు గవర్నర్ ఆమోదం..



**చెన్నై, సెప్టెంబరు 18:** తమిళనాట నాలుగు నెలల క్రితం విజయ్ నేతృత్వంలో టీవీకే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. తాజాగా తొలి అసెంబ్లీ సమావేశాలు కూడా నిర్వహించుకుంది. ఇందులో ప్రభుత్వం మొత్తం 13 బిల్లుల్ని ఆమోదించింది. అనంతరం వీటిని గవర్నర్ ఆమోదం కోసం పంపింది. ఇందులో రాష్ట్రపతి రాజేంద్ర అర్లేకర్ 12 బిల్లులకు ఆమోద ముద్ర వేశారు. కేవలం ప్రైవేటు యూనివర్సిటీల బిల్లును మాత్రం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పరిశీలనకు పంపారు. ఈ మేరకు తమిళనాడు గవర్నర్ అర్లేకర్ ఆమోదించిన బిల్లుల్లో డీటీసీపీ, ఎమ్మెల్యేల వాహనాలు, తమిళనాడు పెట్టుబడుల ప్రోత్సాహక కమిషన్, టాస్మాక్ మద్యంపై వ్యాట్ , పట్టణ స్థానిక సంస్థలకు టీఎన్పీఎస్సీ ద్వారా నియామకాలకు సంబంధించిన సవరణలు ఉన్నాయి.

## ఇండోనేసియాకు చేరుకున్న ఇటలీ గిఫ్ట్ నౌక

**జకార్తా, సెప్టెంబరు 18:** ఇండోనేషియా నౌకాదళ చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. దేశపు మొట్టమొదటి విమాన వాహక నౌక, ఇటలీకి చెందిన ఐటీఎస్ గిసెప్పే గారిబాల్డి, శుక్రవారం ఉదయం ఉత్తర జకార్తాలోని తాంజుంగ్ ప్రియోక్ నౌకాశ్రయానికి చేరుకుంది. 41 ఏళ్ల నాటి ఈ నౌకను ఇటలీ ప్రభుత్వం ఇండోనేషియాకు ఉచితంగా బదిలీ చేసింది.

ఇండోనేషియా జలాల్లోకి ప్రవేశించిన ఈ నౌకకు దేశీయ యుద్ధనౌకలు స్వాగతం పలుకుతూ పోర్టు వరకు తీసుకెళ్లాయి. రక్షణ మంత్రి స్జాఫ్రీ స్జామ్‌సోద్దీన్‌తో పాటు త్రివిధ దళాల అధిపతులు ఈ నౌకను అధికారికంగా ఆహ్వానించారు.

## కేంద్ర మంత్రి బిట్టూపై పంజాబ్‌లో కోడిగుడ్లతో దాడి

**ముంబయి, సెప్టెంబరు 18:** కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నేత రవ్నీత్ బిట్టు కాన్వాయ్‌పై పంజాబ్‌లో కోడిగుడ్లు, టమాటాలతో దాడి జరిగింది. బీజేపీ పంజాబ్ విభాగం చేపట్టిన డ్రగ్స్ ఫ్రీ పంజాబ్ యాత్రలో భాగంగా రవ్నీత్ బిట్టు పఠాన్‌కోట్ వెళ్తుండగా బాటాలాలో ఈ దాడి జరిగింది. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలే తన కాన్వాయ్‌పై దాడి చేశారని బిట్టు ఆరోపించారు.

ఈ విషయంలో ఆయనే తన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఘసీత్‌పూర్ పరిధిలో తన కాన్వాయ్‌పై దాడి జరిగిందన్నారు.

## నలుగురు పైలట్లు సహా ఎనిమిది మందిపై వేటు!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** బ్రీత్‌లైజర్ పరీక్షలో జాప్యం చేసిన పైలట్లు, సిబ్బందిపై ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ చర్యలు చేపట్టింది. అంతర్జాతీయ విమాన ప్రయాణం తర్వాత నిర్దేశించిన రెండు గంటల వ్యవధిలోగా తప్పనిసరిగా బ్రీత్‌లైజర్ పరీక్ష చేయించుకోనందుకు నలుగురు పైలట్లతో సహా ఎనిమిది మంది సిబ్బందిని సస్పెండ్ చేసింది. విమానం ల్యాండ్ అయిన 2 గంటల 35 నిమిషాల తర్వాత తమ డిక్లరేషన్‌ను వారు సమర్పించారు. ఈ నేపథ్యంలో తమ సిబ్బంది పాల్పడిన ఈ ఉల్లంఘనను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)కు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ నివేదించింది.

19-9Pg6exHMNWJQE:19-9Pg6exHMNWJQE.qxd 9/18/2026 11:20 PM Page 1



## ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వ పథకాలు, తీసుకెళ్తాం

- భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



**విజయవాడ,సెప్టెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్తామని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చెప్పారు.ఈ క్రమంలో వివిధ సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నామని చెప్పారు. సమాజ సేవలో నిమగ్నమై పనిచేస్తున్న టీచర్లు, అంగన్వాడీ వర్కర్లు, శానిటరీ వర్కర్లు తదితరులను సన్మానించి వారి సేవలకు గుర్తింపు, గౌరవం కల్పిస్తామన్నారు. సేవా సంప్ అభియాన్ పేరుతో కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నామని ప్రధాని 76వ జన్మదినం,25 ఏళ్ళ రాజకీయ ప్రస్థానంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమాజ సేవలో నిమగ్నమై పనిచేస్తున్న టీచర్లు, అంగన్వాడీ వర్కర్లు, శానిటరీ వర్కర్లు తదితరులను సన్మానించి వారి సేవలకు గుర్తింపు, గౌరవం కల్పిస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ పూర్తి సందర్భంగా విజయవాడలో సేవా సంప్ అభియాన్ పేరుతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా బీజేపీమోర్చా ఆధ్వర్యంలోఎన్ పార్టీ ఏర్పాటు చేసిన యువ రక్తదాన శిబిరాన్ని నేత పీవీ మాధవ్ కోసం ఏర్పాటు చేశారు. మోదీ ప్రజాపాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో నెలరోజుల పాటు సేవా సంప్ అభియాన్ పేరుతో కార్యక్రమాలు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలను 10 వేల యూనిట్ల ద్వారా సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. యువతను ప్రోత్సహించేలా ఇన్నోవేషన్ ఛాలెంజ్, పాఠశాలల్లో చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించామని చెప్పారు. అక్టోబర్ 17న ఢిల్లీలో అన్ని రాష్ట్రాల నేతలతో కలిసి భారీ కార్యక్రమం జరగనుందని మాధవ్ వివరించారు. మొత్తం13 రకాల కార్యక్రమాలను నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు. అక్టోబర్ 17న ఢిల్లీలో దేశవ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా భారీ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రధాని జన్మదినం రోజున దేశవ్యాప్తంగా ఆశీర్వాద దీపం కార్యక్రమాన్ని ప్రజలు స్వచ్ఛందంగా నిర్వహించారని తెలిపారు.మోదీ ప్రజా సేవకు గుర్తింపుగా, ఆయనకు భగవంతుడి ఆశీస్సులు లభించి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలు ఇళ్ల ముందు దీపాలు వెలిగించారని మాధవ్ అన్నారు.

## ఎల్‌నినో ముప్పును ముందే గుర్తించి
# క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాం

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి,సెప్టెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, రైతులను, పంటలను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం శాస్త్రీయ దృక్పథంతో సమగ్ర కార్యాచరణ చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఎల్‌నినోను ఎదుర్కొనేం దుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతుంటే.. వాస్తవాలను పక్కనపెట్టి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఏమీ చేయలేదని జగన్ చెప్పడం పూర్తిగా అవాస్తవమని మంత్రి స్పష్టం చేశారు. ఎల్‌నినో ముప్పును ముందుగానే అంచనా వేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 2026లోనే జలధార్హ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారని తెలిపారు. ముందస్తు ప్రణాళికలు, క్షేత్రస్థాయి చర్యల ఫలితంగానే రాష్ట్రంలో భూగర్భ జలాలు 0.79 మీటర్లు పెరిగాయని వెల్లడించారు. జలధార–జలహారత్తి కార్యక్రమం కింద కూటమి ప్రభుత్వం రూ.3,409.35 కోట్ల వ్యయంతో 79,826 పనులను పూర్తి చేసిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 625 టీఎంసీల భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ముందస్తు చర్యలు లేకపోయి ఉంటే పరిస్థితి మరింత క్లిష్టంగా మారేదని పేర్కొన్నారు.



ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు శాస్త్రీయంగా పంచసూత్రాల అమలు.రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పరిస్థితిని ముందుగానే అంచనా వేసి ఫిబ్రవరి 2026 నుంచే కూటమి ప్రభుత్వం ముందస్తు కార్యాచరణను ప్రారంభించిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. జూన్–ఆగస్టు కాలంలో సాధారణ వర్షపాతం 350 మి.మీ. కాగా ఇప్పటివరకు 170.9 మి.మీ. మాత్రమే నమోదైందని, రాష్ట్రంలో వర్షపాత లోటు 51.2 శాతంగా ఉండగా దేశవ్యాప్తంగా ఇది సుమారు 13 శాతమేనని వివరించారు. పంట నష్టం జరిగిన తర్వాత స్పందించే విధానానికి భిన్నంగా, శాస్త్రీయ సమాచారం, శాటిలైట్ పర్యవేక్షణ, జలాశయాల నీటి నిల్వలు, నేల తేమ, పంటల పరిస్థితి, విత్తనాలు, సాగు పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతు కేంద్రిత ముందస్తు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ప్రాంతం–రైతు కమతం ఆధారిత వ్యూహం అమలు చేస్తున్నారు. రైతన్న మీ కోసం ఎల్‌నినో మిటిగేషన్ ప్లాన్, పంటల బీమా ద్వారా ఆర్థిక రక్షణఅనే పంచసూత్రాలను అమలు చేస్తున్నామని తెలిపారు. . వైసీపీ హయాంలో మైక్రో ఇరిగేషన్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో సుమారు రూ.1,100 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని, వాటిని ఇప్పుడు కూటమి ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్రిప్, మైక్రో ఇరిగేషన్ విస్తరణకు పెద్దపీట వేసి, ఈ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపామని వెల్లడించారు. ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించుకోవడం, భూగర్భ జలాలను సంరక్షించడం, రైతులకు సాగునీటి భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాయలసీమకు తాగు, సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించకుండా ఉంటే సీమ ప్రజలు హర్షిస్తారని మంత్రి వ్యాఖ్యానించారు. రాయలసీమను రతనాల సీమగా తీర్చిదిద్దే లక్ష్యంతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వ పరిధిలో సుమారు రూ.40 వేల కోట్లు, ప్రైవేట్ రంగంలో మరో రూ.60 వేల కోట్ల పెట్టుబడులతో మొత్తం రూ.1 లక్ష కోట్ల మేర పెట్టుబడులను ఆకర్షించి హార్టికల్చర్ హబ్‌ను అభివృద్ధి చేయనున్నామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.



## నూజివీడు ట్రిబుల్ ఐటీలో ఈ జెడ్

- వే యాప్ ఆవిష్కరణ

**నూజివీడు, సెప్టెంబర్18, (ప్రభాతవార్త) :** విద్యార్థుల్లో ఆవిష్కరణలు, స్టార్టప్ ఆలోచనలను ప్రోత్సహించే దిశగా, రాజీవ్ గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం నూజివీడులో ఫైనల్ ఇయర్ విద్యార్థులు మరో ముందడుగు వేశారు. విశ్వవిద్యాలయ వి సి చేతుల మీదుగా విద్యార్థులు రూపొందించిన యాప్‌ను శుక్రవారం అధికారికంగా ప్రారంభించారు. ప్రయాణాన్ని సులభతరం చేయడంతో పాటు ప్రయాణ ఖర్చులను తగ్గించాలనే ఉద్దేశంతో ఈ .జెడ్ .వే .యాప్‌ను విద్యార్థులు అభివృద్ధి చేశారు. ఒకే మార్గంలో ప్రయాణించే వ్యక్తులను అనుసంధానం చేసి "షేర్ ది రైడ్, స్ప్లిట్ ది కాస్ట్" అనే కాన్సెప్ట్‌తో ప్రయాణికులు తమ ప్రయాణ ఖర్చును పంచుకునేలా ఈ యాప్‌ను రూపొందించారు. ముఖ్యంగా చివరి నిమిషంలో హైవే ప్రయాణాలకు ప్రయాణికులకు ఉపయోగపడేలా యాప్‌ను రూపొందించారు. విద్యార్థుల ఆలోచనను స్టార్టప్‌గా అభివృద్ధి చేయడంలో వి. సి, ఇతర అధ్యాపకుల సహకారం, మార్గదర్శకత్వం కీలకంగా నిలిచింది. విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒక ఆలోచనను వాస్తవ ప్రపంచంలో ఉపయోగపడే ఉత్పత్తిగా మార్చి స్టార్టప్ ప్రయాణాన్ని ప్రారంభించారు. స్టార్టప్ అభివృద్ధిలో డా. షేక్ రియాజ్ హుస్సేన్, ఈ ఐటీపి డీన్ పి. శ్యాం, ఈసీఈ శాఖాధిపతి డా. వినోద్ మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థుల స్టార్టప్ ఆలోచనలకు కళాశాల నుంచి లభించిన ప్రోత్సాహం, అధ్యాపకుల పర్యవేక్షణ తమ ప్రాజెక్ట్‌ను వాస్తవ రూపంలోకి తీసుకురావడానికి ఎంతో ఉపయోగపడిందని యాప్ బృందం తెలిపింది.స్టార్టప్ బృందంలో ఫౌండరుగా జీ.లోకేష్, కో ఫౌండరుగా కె. కులదీప్, సిటీవోగా పి. వెంకటేష్, ఇంకా మోహన్, కమలేశ్వర్ రెడ్డి, సోషల్ మీడియా మేనేజరుగా దుర్గా ప్రకాశ్, డిజిటల్ మార్కెటింగ్ మేనేజరుగా రంజిత్ కుమార్ వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం ఎల్ ఎన్ రావు చేతుల మీదుగా యాప్‌ను లాంచ్ చేయడం విద్యార్థులకు ప్రత్యేక అనుభూతిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వి. సి.తో పాటు సెంట్రల్ డీన్ డా. శ్రావణి, ఈ.ఐటీపి డీన్ శ్యాం, పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు, అకడమిక్ డీన్ డా. చిరంజీవి, డా. రియాజ్ హుస్సేన్, ఫైనాన్స్ ఆఫీసర్ డా. శ్రీనాథ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవాడలో నకిలీ యాప్ మోసం

**విజయవాడ(క్రైం) సెప్టెంబరు 18,ప్రభాతవార్తప్రతి నిధి:** పెట్టుబడుల పేరుతో విజయవాడలో క్యూ వీఎస్ఈ అనే నకిలీ యాప్ భారీ మోసానికి పాల్పడింది. ఈ యాప్‌ను నమ్మి ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి వాసులు, వీటీపీఎస్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి మోసపోయారు. యాప్ గురించి క్యూవీఎస్ సంస్థ ప్రతినిధులు పట్టణంలో విస్తృతం ప్రచారం చేయడం, స్థానికులు కుడా ఈ సంస్థకు ఏజెంట్లుగా ఉండటంతో నమ్మిన కొండపల్లివాసులు ఆ దిశలో పెట్టుబడులు పెట్టారు.అయితే సంస్థ వారికి చెప్పిన రీతిలో సొమ్ములు రాకపోవడంతో తాము మోసపోయామని గ్రహించిన బాధితులు న్యా యం కోసం ఇబ్రహీంపట్నం పోలీసులను ఆశ్ర యించారు. బాధితులు భారీగా ఉన్నట్లు పోలీ సులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై ముమ్మర దర్యాప్తు ప్రారంభించారు.

# మహిళలకు సత్వర న్యాయం, సమగ్ర సేవలే లక్ష్యం

- చైర్ పర్సన్ రాయపాటి శైలజ..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు18,ప్రభాతవార్త:** మహిళలకు అన్యాయం జరిగినప్పుడు వారికి అండగా నిలిచి, బాధితులకు సత్వ ర న్యాయం, అవసరమైన సహాయాన్ని అందించడంలో వన్ స్టాప్ సెంటర్ల పాత్ర అత్యంత కీలకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. శుక్రవారం తూర్పుగోదా వరి జిల్లా రాజమహేంద్రవరం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలోని మాతృ శిశు విభాగంలో ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్ల సిబ్బంది అవగాహన కార్యక్రమా నికి కమిషన్ చైర్ పర్సన్ శైలజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పాత్రికేయులతో సమావేశమై కార్యక్రమం, తన పర్యటన నేపథ్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ మాట్లాడుతూ, బాధిత మహిళలకు అం దించే సేవల్లో నాణ్యత,




వేగం మరింత పెంచే ఉద్దేశంతో వన్ స్టాప్ సెంటర్ సి బ్బందికి ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని మహిళలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ ని తెలిపారు. ఇందులో భాగంగా రాజమహేంద్రవరంలో 16 జిల్లాలకు చెందిన వన్ స్టాప్ సెంటర్ల సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు.వన్ స్టాప్ సెంటర్ ముఖ్య ఉద్దేశ్యం, విధులు – బాధ్యతలపై అవగా హన హింస, వేధింపులు, ఇతర ఇబ్బందు లకు గురైన మహిళలకు ఒకే చోట అవసర మైన సహాయం అందించడం వన్ స్టాప్ సెంటర్ల ప్రధాన ఉద్దేశ్యమని చైర్ పర్సన్ రాయ పాటి శైలజ వివరించారు. బాధితులకు అందించే లీగల్ కౌన్సిలింగ్, ఎఫ్ఐఆర్ నమోదులో సహాయం, పోలీసు అధికారు ల సమక్షంలో కేసుల డాక్యుమెంటేషన్, న్యాయపరమైన అంశాలు తదితర అంశా లపై సిబ్బందికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. విధులు నిర్వహించే క్రమంలో పాటించాల్సిన నిర్దేశిత మార్గదర్శకాలు, సిబ్బంది బాధ్యతలు,బాధితుల తో వ్యవహరించాల్సిన విధానం తదితర అం శాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నా రు. వివిధ రకాల కేసులతో నిత్యం పనిచేసే సిబ్బంది మానసిక ఒత్తిడిని అధిగమిం చే లా సైకియాట్రిస్టులతో ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నట్లు చైర్ పర్సన్ తెలిపారు. ఈ సదస్సులో సిబ్బందికి చట్ట పరమైన అంశాలు, బాధిత మహిళలకు సంబంధించిన కేసుల డాక్యుమెం టేషన్ నిర్వహణలో పాటించాల్సిన మెలకువలు, కేసుల నమోదు నుంచి తదుపరి చర్యల వరకు సిబ్బంది నిర్వ హించాల్సిన బాధ్య తలు,విధుల నిర్వహణలో ఎదుర య్యే మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన విధానాలపై సంబంధిత విభాగాల్లో నిపుణులైన వారు సూచనలు, సలహా లు అందించారు. బాధిత మహిళలకు సున్నితమైన రీతిలో సేవలంది స్తూ, వారి గోప్యతను కాపాడటం, కేసులకు సంబం ధించిన వివరాలను సమగ్రంగా నమోదు చేయడం, వంటి అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.

## తిరుమల సమాచారం

## గరుడసేవకు చేరిన చెన్నై గొడుగులు

- తొమ్మిదిగొడుగులు అందించిన హిందూధర్మార్థసమితి



**తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** సాంప్రదాయాన్ని పాటిస్తూ తమిళనాడు చెన్నైలోని హిందూధర్మార్థసమితి నిర్వాహకులు ఏడుకొండల వేంకటేశ్వరునికి గరుడసేవకు అలంకరించేందుకు తొమ్మిదిగొడుగులు ఊరేగింపుగా తీసుకువచ్చి తిరుమల ఆలయానికి అందించారు. వరుసగా 25 వ సారి శ్రీవారికి గొడుగులను సమర్పించడం విశేషం. కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరునికి జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఐదవరోజు శనివారం రాత్రి గరుడవాహనసేవకు అలంకరించే నూతన గొడుగులు చెన్నై హిందూ ధర్మార్థసమితి ట్రస్టీ ఆర్ఆర్ గోపాల్‌జీ ,సమితి వ్యవస్థాపకుడు వేదాంతం భక్తబృందంతో కలసి కాలినడకన శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. అంతకు ముందు తిరుచానూరు పద్మావతిఅమ్మవారిని దర్శించుకుని ఆనవాయితీగా ఆలయానికి రెండు గొడుగులు సమర్పించారు. వెంకన్నపై భక్తివిశ్వాసాలతో ఈ గొడుగులు సమర్పిస్తున్నామని గోపాల్‌జీ తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమలలోని పెద్దజీయర్‌మఠం వద్దకు చేరుకున్న చెన్నై గొడుగులకు టిటిడి అధికారులు మంగళవాయిద్యాల నడుమ ,పూజలుచేసి స్వీకరించారు. బేడిఆంజనేయస్వామి ఆలయంవద్దనుంచి ఈ గొడుగులను టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఎస్వీబిసి ఛైర్మన్ శ్రీధర్‌వర్మకు అందజేశారు. అనంతరం ఆలయమాఢవీధుల్లో ప్రదర్శనగా తీసుకువచ్చి ఆలయంలోనికి చేర్చారు. నేటి రాత్రి జరిగే గరుడసేవలో ఈ గొడుగులు అలంకరిస్తారు. తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడికీ పవిత్ర తులసి మొక్కలను శ్రీవారి ప్రసాదంగా టిటిడి అందజేస్తోంది. ఉద్యాన విభాగం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనప్పటి నుండి తిరుమలకు వచ్చిన భక్తులకు తులసి మొక్కలను పంపిణీ చేస్తోంది.

## గోవిందుని గరుడసేవకు గోదాదేవి మాలలు



**తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ప్రియభక్తురాలు...తమిళనాడు విల్లిపుత్తూరులో కొలువైన గోదాదేవి స్వయంగా ధరించిన పూలమాలలను తిరువేంగళేశుని గరుడసేవలో అలంకరిస్తారు. ఈ ఆనవాయితీని పాటిస్తూ భక్తితో విల్లిపుత్తూరు ఆలయం నుండి శుక్రవారం మధ్యాహ్నం ఈ పూలమాలలను, చిలుకలను బుట్టలో పెట్టుకుని తిరుమలకు చేరారు. ముందుగా ఈ మాలలను తిరుమలలో బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దనున్న పెద్దజీయర్ మఠానికి తీసుకువచ్చారు. పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి ఆధ్వర్యంలో మాలలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ మాడవీధుల్లో ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకెళ్లారు. రెండు కుటుంబాల నుండి ఆండాళ్, శిఖామణి మాలలు ఆండాళ్ మాల, శిఖామణి మాలగా పిలువబడే ఈ రెండు విశిష్ట పుష్పమాలలను తిరుపతికి సుమారు 650 కిలోమీటర్ల దూరంలోని విల్లిపుత్తూరుకు చెందిన రెండు కుటుంబాల పూల తయారీదారులు సంప్రదాయబద్ధంగా సమర్పిస్తున్నారు. శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరించిన పుష్పమాలను గరుడసేవ రోజున శ్రీవారికి అలంకరించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. పురాణ కథనాల ప్రకారం రంగమన్నార్ స్వామి వారికి పుష్పకైంకర్యం చేసిన పెరియాళ్వార్ కుమార్తె గోదాదేవి స్వామివారిపై అపారమైన భక్తితో పుష్పమాలను ముందుగా తాను ధరించి, అనంతరం స్వామివారికి సమర్పించేవారు. గోదాదేవి భక్తిని గుర్తించిన రంగనాథుడు, ఆమె ధరించిన మాలలనే స్వీకరించారని భక్తుల విశ్వాసం. గోదాదేవిని శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారంగా భావిస్తారు.ఈ పవిత్ర సంప్రదాయం గరుడసేవకు మరింత ఆధ్యాత్మిక శోభను చేకూర్చుతోంది. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ సి.హెచ్. వెంకయ్య చౌదరి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ భాస్కర్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విల్లిపుత్తూరు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# శేషవాహనంపై లంబోదరుడి దరహాసం

- కిక్కిరిసిన భక్తజనం

**కాణిపాకం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** కాణిపా కం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సర్వాలంకృతుడైన స్వామి వారు ఉభయదేవేరులతో కలసి ఉదయం చిన్న శేషవాహనం, రాత్రి బంగారు పెద్ద శేషవాహనంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, కొత్తపల్లె, అడపగుండ్లపల్లె, 44 బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాదుల కమ్మవ ంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉదయం ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలను నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు చిన్నశేషవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా స్వామివారికి 1000 కలశాల పాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే రాత్రి అలంకార మండపంలో మరో మారు అర్చక స్వాముల ప్రత్యేకపూజలందుకున్న అనంతరం సిద్ధి బుద్ధి సమేతుడైన గణనాధుడు మిరమిట్లు గొలిపే రీతిలో అలంకరించిన బంగారు పెద్దశేషవా హనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందుచేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వైవిధ్యభరితమైన వివిధ రకాల సాంస్కృతిక కార్య క్రమాలు విశేషంగా అలంరించాయి. ఈకార్యక్ర మంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఆలయ ఉభయదారుల కమిటీ ఛైర్‌పర్సన్ శివశంకరి,ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు,ధనపాల్, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, స్థానిక మాజీ సర్పంచ్ మధుసూధన్‌రావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు,రవి ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.





## నేడు వేకువజామునే పుష్కరిణిలోకి భక్తులకు అనుమతి

**తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో అంగరంగవైబవంగా జరుగుతున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు నిర్వహించనున్న గరుడసేవ రోజు వేకువజా మున 3 గంటల నుండే భక్తులను స్వామి పుష్కరిణిలోకి అనుమతిస్తారు. సాధారణంగా ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు భక్తులను పుష్కరిణిలో స్నానమాచరించేందుకు అనుమతించడం జరుగుతోంది. అయితే గరుడసేవ రోజున భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకుని, గరుడసేవ రోజున వేకువజామున 3 గంటల నుండే పుష్కరిణిని తెరిచి భక్తులను అనుమతించాలని టిటిడి నిర్ణయించింది.

# గరుడసేవకు ముందే నిండిన కొండ

- నేడు సాఫీగా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు



**తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్ర తినిధి:** సాధారణంగా తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం.. తిరుమల శ్రీవేంకటేశ్వరుని ఈ మాసంలో భక్తితో మొక్కితే కొర్కెలు తీర్చుతాడనే విశ్వాసంతో దక్షిణభారతదేశంలోని భక్తులు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శనం చేసుకుంటారు. ఈ మాసంలో ఐదు శనివారాలకు అత్యంత విశేషముంది. నేడు పెరటాసి మాసం తొలిశనివారం ఆరంభం కావడంతోబాటు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు గరుడసేవ శనివారమే జరుగుతుండటంతో భక్తులు తండోపతండాలుగా తిరుమలకు చేరుకుంటున్నారు. మూడురోజులు సాధారణంగా ఉన్న గ్యాలరీలు, తిరుమలకొండ శుక్రవారం ఉదయానికి భక్తులతో నిండిపోయింది. ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో సుమారు 1.50లక్షల మంది భక్తులు చేరారు. ఈ భక్తజనం శనివారం రాత్రి గరుడసేవ వరకు ఇలా గే కొనసాగుతుంది. ఇంకా భక్తులు పెరి గే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వేంకటేశ్వరునికి జరిగే బ్రహ్మోత్సవాల్లో అత్యంత కమనీయమైన,ప్రాధాన్యత ఉన్న గరుడవాహనసేవ నేటి రాత్రి 6. 30గంటలకు మొదలవుతుంది. గరుడవాహనసేవ విశిష్టతను దృష్టిలోవుంచుకుని 3.50లక్షలమంది భక్తులకు వాహనసేవ వీక్షించేలా టిటిడి ఏర్పాట్లుచేపట్టింది. ఆలయమాఢవీధుల్లోని గ్యాలరీల్లో 3లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లుచేశారు. నాలుగుమాఢవీధుల్లో అధునాతన మరుగుదొడ్లు అందుబాటులో వున్నాయి.

**గరుడసేవ వీక్షణకు ప్రవేశమార్గాలు:** బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజురాత్రి అత్యంత విశిష్టతమైన గరుడసేవ వాహనాన్ని వీక్షించేందుకు వీలుగా టిటిడి అధికారులు, నిఘాభద్రత,పోలీసు విభాగాలు ప్రత్యేక మార్గాలను ఏర్పాటుచేశారు. ఈ మార్గాల్లో ఆయా భక్తులు చేరుకుని ప్రశాంతంగా గరుడసేవను దర్శించుకునేలా క్యూలు సిద్ధం చేశారు. ప్రముఖుల కోసం రాంభగీచా విశ్రాంతి గృహాల వరకు వారివారి వాహనాల్లో చేరుకుని ఇ–4గేట్‌లో వాహన మండపం వద్దకు రావాలి. వాహనసేవ అనంతరం ఇటి 4 గేట్‌లో వెలుపలకు వెళతారు.

**భారీగా పెరిగిన రద్దీ:** పవిత్రమైన పెరటాసిమాసం శనివారం వస్తుండటం వార్షిక బ్రహ్మోత్సవాల్లో గరుడసేవజరగ నుండటంతో 24గంటలు ముందుగానే తిరుమలకు భారీగా భక్తులు చేరుకున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. సామాన్యభక్తులు తిరుమలలో స్వామివారి దర్శనానికి 24గంటలు నిరీక్షించాల్సిన అవసరం వస్తోంది. శుక్రవారం ఉదయం నుండే వైకుంఠంలోకి ప్రవేశించే భక్తుల సంఖ్య అంతకంతకూ పెరిగింది. కాలినడకన కూడా భక్తులు ఎక్కువగా వస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి సర్వదర్శనం కోసం భక్తులు బారులుతీరారు. వైకుంఠం–2లో 33కంపార్టుమెంట్లలో నిండిపోయి సర్వదర్శనానికి భక్తులు సర్వదర్శనానికి 24గంటలు సమయం పడుతోంది. సాయంత్రంవరకు 51వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

## ఓర్పు,అంకితభావంతో గరుడసేవలో సేవలందించండి

- టిటిడి అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండలదేవుడికి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు (నేటిరాత్రి) గరుడసేవకు తరలివచ్చే అశేషసంఖ్య భక్తులకు టిటిడి ఉద్యోగులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు ,పోలీసులు ఓర్పు, అంకితభావంతో సేవలందించాలని టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సూచించారు. ఉత్తమంగా భక్తులకు సేవలందించామనే అంశంపై తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవం మొత్తం ఆధారపడుతుందన్నారు. గరుడసేవ ఏర్పాట్లు, భక్తులు పెరిగితే అందించాల్సిన సేవలు, విధులు నిర్వహిస్తున్న అధికారులు భక్తులతో మెలగాల్సిన తీరు,ప్రతి భక్తునికి అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా సూచనలు చేశారు. సమస్య లేకుండా భక్తులుక సేవలందించినపుడే అందరూ ఆనందపడతారన్నారు. గ్యాలరీల్లో ఉన్న భక్తులకు ఉదయం నుండి నిరంతరాయంగా శనివారం అర్థరాత్రి వరకు భక్తులకు సాంబారుఅన్నం, పెరుగన్నం, బిస్మిల్లాబాత్, చక్కెరపొంగలి సాయంత్రం అన్నప్రసాదాలు,తాగునీరు, మజ్జిగ ,టీ అందించాలన్నారు. ప్రతిగ్యాలరీలో శ్రీవారి సేవకులు ,పారిశుధ్య సిబ్బంది అన్నప్రసాదం సిబ్బంది వుంటారని, భక్తులకు కావలసిన ఏర్పాట్లు చేసేందుకు ఉద్యోగులు అందుబాటులో వుంచామని ఆయన తెలిపారు. తిరు మలలో 12వేలవాహనాలు మించితే అలిపిరిలో నిలిపివేసి పార్కింగ్ ప్రదేశా లకు పంపుతామన్నారు. భక్తులకు సంతృప్తికరంగా మూలవర్ల దర్శనం ,గరుడసేవవాహన వీక్షణ కల్పిస్తామన్నారు. వాహనమండపం వద్ద భక్తులకు, ప్రముఖులకు దర్శనం కల్పించడంపై పరిశీలించారు.

19-9Pg7exHMNWJQE:19-9Pg7exHMNWJQE.qxd 9/18/2026 11:22 PM Page 1



## వారం పాటు పోలీసుల కస్టడీకి యూట్యూబర్ జోసెఫ్

**విజయవాడ, సెప్టెంబర్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం పట్టణంలో నమోదైన దేశద్రోహం కేసులో యూట్యూబర్ జోసెఫ్‌కు న్యాయస్థానం వారం రోజుల పాటు పోలీసు కస్టడీ విధించింది.దాంతో అతన్ని పోలీసులు శుక్రవారం కస్టడీలోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. నేటి నుంచి ఈ నెల 24వ తేదీ వరకు అతడు కస్టడీలో ఉండనున్నాడు. ఈ వారం రోజుల పాటు పోలీసులు జోసెఫ్‌ను విచారించనున్నారు.

### మత మార్పిడిలను వ్యతిరేకించా..

## మతాలను కాదు

- విభజన రాష్ట్రంలో రాయలసీమకు ఆ ఇద్దరు సీఎంలు చేసిందేమీ లేదు..
- మాజీ ఎంపి విజయసాయిరెడ్డి



**అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో :** తాను మత మార్పిడి లను వ్యతిరేకించాను తప్పా.. మతాలను వ్యతిరేకించడం లేదని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 12 ఏళ్లలో రెండు కుటుం బాలకు చెందిన ఇద్దరు వ్యక్తులే ముఖ్యమంత్రులు అయ్యారని, ఆ ఇద్దరు కూ డా రాయలసీమ ప్రాంతానికి చెందిన వారు. అయినప్పటికీ ప్రాంతానికి ఏమి చేశారని ఆయన ప్రశ్నించారు. 12 ఏళ్ల పాలనలో రాయలసీమకు ఎన్ని నీటి ప్రాజెక్టులు వచ్చాయి, రాయలసీమ ఏమైనా అభివృద్ధి చెందిందా అని ఆయన ప్రశ్నించారు. రాయలసీమకు సంబంధించి శ్రీభాగ్ ఒడంబడిక ఏమైందని, కృ ష్ణ, తుంగభద్ర, పెన్నా జలాలను ఉపయోగించి ఎందుకు అభివృద్ధి చేయలేక పోయారని ఆయన ప్రశ్నించారు.రాయలసీమకు అత్య ధికంగా వలసలు వెళ్లేది అనంతపురం జిల్లా నుండే నని ఇక్కడ నీరు లేదు, ఉపాధి లేదన్నారు. రాజకీయాన్ని మార్చేందుకు కొత్తతరం, యువతరం ముందుకు రావాలని ఆయన సూచించారు. తాము రాయలసీమ యువతతో కలిసి పని చేస్తే తమ పార్టీ అధికారంలోకి వస్తే రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని పేర్కొన్నారు. తమ పార్టీ తరుపున 66 శాతం యువతకే అవ కాశం కల్పిస్తామని అందులోనే ముఖ్యమంత్రిని కూడా నియమిస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా ప్రైవేటీకరణతో పోటీ పడలేక పేద విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత ఇబ్బందులు పడుతున్నారని, గంజాయి గ్రామ గ్రామాన విస్తరించిందని ఆయన విమర్శించారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.


## గర్భిణిపై దాడి చేసిన భర్తకు 6 నెలలు జైలు



**చిత్తూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గర్భిణీపై దాడి చేసిన భర్తకు 6 నెలలు జైలు, 500 రూపాయల జరిమానా విధిస్తూ 6వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం జడ్జి టి.హరిత శుక్రవారం తీర్పు వెలువరించారు. చిత్తూరు నగరం వెంకట్రావు కాలనీలో నివాసం వుంటున్న బాబు, దేవి లు భార్యభర్తలు. దేవి భర్త బాబుతో పాటు అత్త సావిత్రిల నుండి తీవ్ర వేధింపులు ఎదుర్కోవడంతో కొంతకాలంగా దేవి తన తల్లిదండ్రుల ఇంట్లో నివాసం వుంటోంది. ఈ క్రమంలో 8 ఏప్రిల్ 2019న భర్త బాబు, అత్త సావిత్రిలో దేవి నివాసం వుంటున్న ఇంటికి వెళ్ళి గొడవపడి గర్భంగా వున్న దేవిను చేతులతో కొట్టి, కాళ్ళతో పొట్టపై తన్నారు. ఈ మేరకు దేవి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆపై 9 ఏప్రిల్ 2019వ తేదీ ఉదయం 9 గంటలకు దేవి సిఎంటి రోడ్డులో షర్మన్ బాలిక ఉన్నత పాఠశాల వెనుకభాగంలో వెళ్తున్న సమయంలో నిందితులైన భర్త బాబు, అత్త సావిత్రిలో ఆమెపై మరోసారి దాడి చేశారు. ఈ దాడిలో దేవికి తీవ్ర కడుపునొప్పి, గర్భాశయం నుండి రక్తస్రావం కావడంతో ఆమెను చికిత్స నిమితం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఆమెకు గర్భస్రావం జరిగినట్లు కేసు దర్యాప్తులో వెల్లడైంది. దేవి నుండి అందిన ఫిర్యాదు మేరకు అప్పటి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పురుషోత్తంరెడ్డి కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు పూర్వ పరాలను వివరించిన 6వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి టి.హరిత బాబును నేరస్థుడిగా నిర్ధారించి అతనికి ఆరు నెలల జైలుతో పాటు 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఒకవేళ జరిమానా చెల్లించని పక్షంలో బాబు అదనంగా రెండు వారాల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి ఆదేశించారు. అలాగే అత్త సావిత్రిపై అభియోగాలు రుజువు కాకపోవడంతో ఆమెను నిర్దోషిగా విడుదల చేశారు.

# కిడ్నీ మహమ్మారి బారిన 'తెనిగిపెంట'

- పట్టించుకోని వైద్యులు, అధికారులు
- మూడేళ్లలో పదుల సంఖ్యలో మృతి
- వ్యాధితో బాధపడుతున్న మరికొందరు
- త్రాగు నీటి పైన గ్రామస్తులు అనుమానాలు
- నీరు, రక్తం, మూత్ర పరీక్షలు వెంటనే చేయాలని డిమాండ్



**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** మండలకేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలోని తెనిగిపెంట గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధులు కలవరం రేపుతున్నాయి. గత మూడేళ్లలో కిడ్నీ సంబంధిత సమస్యలతో పది మందికి పైగా మృతి చెందగా, తాజాగా మురపాల చిన్నారావు డయాలసిస్ చేసుకుంటూ ఇటీవల మృతి చెందారు. ప్రస్తుతం గ్రామంలో మరికొందరు ఇదే వ్యాధి బారిన పడి చికిత్సలు చేయించుకుంటున్నారు. వీరిలో కొందరు కాశీబుగ్గ కిడ్నీ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతుండగా, మరి కొందరు ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయిం చుకుంటున్నారు. దీంతో గ్రామస్తుల్లో ఆందోళన నెల కొంది. వరుసగా కిడ్నీ సమస్యలు వెలుగుచూస్తున్నా.. ఇంతవరకు వైద్యాధికారులు వచ్చి చూసిన పాపాన పోలేదని పలువురు గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలో వ్యాధి ప్రబలడానికి కారణాలను గుర్తించే అధికారులు కూడా ఇంతవరకు గ్రామానికి రాలేదని అంటున్నారు. అసలు వ్యాధి కారణాలను గుర్తించేందుకు సమగ్ర స్థాయి లో వైద్యపరీక్షలు, నీటి నాణ్యత, పారిశుద్ధ్య పరిశీలనలు జరగలేదని గ్రామస్తులు అంటున్నారు. గత మూడేళ్లలో దొంకాన గోపి, మురపాల మల్లేష్, లక్ష్మమ్మ, దొంకాన గడయ్య, పిల్లల బోడెమ్మ, మురపాల లక్ష్మి, కర్రి అప్పయ్య, మురపాల చిన్నయ్యలతో పాటు మరికొందరు కిడ్నీ సంబంధిత వ్యాధులతో మృతి చెందారు. అలాగే ప్రస్తుతం బేపల పెంటయ్య, పిల్లల సోమయ్య, పిల్లల అప్పయ్య, పిల్లల లచ్చయ్య, దొంకాన దుర్గమ్మ, పిల్లల సిమ్మయ్య, వంకల ఎర్రమ్మ, వంకల రామయ్య తదితరులు కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు.

గతంలో బావినీరు తాగిన సమయంలో ఇలాంటి సమస్యలు పెద్దగా కనిపించలేదని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో 2014లో రక్షిత మంచినీటి పథకం మంజూరైందని, అయితే తాగునీటి బోరును పొలాల మధ్య ఏర్పాటు చేయడంతో నీటి నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. పొలాల్లో వినియోగించే ఎరువులు, పురుగుమందుల ప్రభావం భూగర్భ జలాలపై పడిందా? ఆ నీటినే తాగునీటి బోరు ద్వారా సరఫరా చేస్తున్నారా? అనే అనుమానాలను గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ అనుమానాలకు శాస్త్రీయ పరీక్షల ద్వారానే సమాధానం లభించాల్సి ఉంది.

**మురుగుకాలువల కిందుగా పైపులైన్లు! :**

మరోవైపు గ్రామంలో తాగునీటి కొళాయి పైపులైన్లు మురుగు కాలువల కిందుగా ఉండటంతో పైపులకు లీకేజీలు ఏర్పడితే కలుషిత నీరు తాగునీటిలో కలిసే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కొళాయిల ద్వారా సరఫరా అవుతున్న నీటిని సమగ్రంగా పరీక్షించాలని కోరుతున్నారు. తాగునీటిలో కనిపించని రసాయన కాలుష్యాలు కూడా ఉండే అవ కాశం ఉన్నందున కేవలం నీటి రంగు, వాసన, రుచిని బట్టి నీరు సురక్షితమని నిర్ధారించలేమని జల్ జీవన్ మిషన్ మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి. నీటి మూలాలు, సరఫరా వ్యవస్థ, కాలుష్యానికి అవకాశం ఉన్న ప్రాంతాలను తనిఖీ చేసి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని మార్గదర్శకాలు సూచిస్తున్నాయి.

**అధికారులు మేల్కొనేది ఎప్పుడు? :**

ఒకే గ్రామంలో కొన్నేళ్లుగా కిడ్నీ సంబంధిత సమస్యలు వరుసగా వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో ఇది కేవలం వ్యక్తిగత ఆరోగ్య సమస్యగా తీసుకోవాలా? లేక గ్రామ స్థాయిలో సమగ్ర ఆరోగ్య, పర్యావరణ పరిశీలన చేయాల్సిన పరిస్థితిగా చూడాలా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా అధికారులు, పంచాయతీ అధికారులు సంయుక్తంగా తెనిగిపెంటపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. తాగునీటి మూలం నుంచి ఇంటి కొళాయి వరకు నీటి నమూనాలను సేకరించి పరీక్షించడంతో పాటు పైపులైన్ల పరిస్థితి, బోరు చుట్టుపక్కల పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ప్రతి కుటుంబానికీ వైద్య పరీక్షలు చేయాలి:**

గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి కిడ్నీ పనితీరుకు సంబంధించిన రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు తదితర అవసరమైన పరీక్షలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అనుమానిత కేసులను గుర్తించి అవసరమైతే ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తాగునీటి నాణ్యతపై అనుమానం ఉన్న నేపథ్యంలో నీటి నమూనాలను అధికారిక ప్రయోగశాలలో పరీక్షించి ఫలితాలను గ్రామస్తులకు బహిరంగంగా వెల్లడించాలని కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ పరిధిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌కు నీటి విశ్లేషణ సదుపాయాలు కూడా ఉన్నాయని అధికారిక స మాచారం పేర్కొంటోంది.

**'పలు కేసులు గుర్తించాం' మీకు చెప్పాలా?**

తెనిగిపెంట గ్రామం కిడ్నీ వ్యాధిగ్రస్తులు వివరాలు స్థానిక పిహెచ్ సి వైద్యాధికారిణి శ్రావణి వద్ద పాత్రికేయ బృందం అడగ్గా కేసులు గుర్తించాం మీకు చెప్పాలా అంటూ ఆమె తిరిగి ప్రశ్నించారు. ఆ వివరాలు మా ఏ ఎన్ ఎం వద్ద ఉంటాయని సమాధానం దాట వేశారు. మరో వైద్యాధికారిణి నందినిని ఫోన్ ద్వారా సంప్రదించగా తెనిగిపెంట గ్రామంలో కిడ్నీకి సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న పలువురిని గుర్తించినట్లు తెలిపారు. గత మూడేళ్లలో ముగ్గురు మృతి చెందగా, ప్రస్తుతం ఇద్దరు చికిత్స పొందుతున్నారని చెప్పారు. చికిత్స నిమిత్తం వారిని పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌కు తరలించినట్లు తెలిపారు. గతంలో గ్రామంలో వైద్య శిబిరం కూడా నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు.

## అంతర్ జిల్లా దొంగల ముఠా గుట్టురట్టు

- ఇద్దరు నిందితుల అరెస్టు
- 2 కిలోల వెండి స్వాధీనం
- ఐదు కేసులు ఛేదించిన పోలీసులు



**పెనుమంట్ర, సెప్టెంబరు18, (ప్రభాతవార్త):** జిల్లా పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితు ల ను పోలీ సులు అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు రెం డు కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పశ్చి మగో దావరి జిల్లాలో పెనుమంట్ర, ద్వారకాతిరుమల, రావుల పా లెం, పోడూరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన ఐదు దొంగ తనం కేసులను దర్యాప్తులో ఛేదించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన వారిలో పెనుగొండ మండలం చినమల్లం గ్రామానికి చెందిన గెడ్డాడ సురేంద్ర అలియాస్ సూర్య (24), తణుకుకు చెందిన సోదవరపు సాయి అలియాస్ దూలా సాయి (22) ఉన్నారు. పెనుమంట్ర పరిధిలో రెండు, ద్వారకాతిరుమల, రావులపాలెం, పోడూరు పరిధిలో ఒక్కో కేసులో వీరు నిందితులుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

జిల్లా ఎస్పీ అద్నాన్ నయిమ్ ఆస్మి ఐపీఎస్ ఆదేశాల మేరకు, నరసాపురం డీఎస్పీ మేకా సుధాకర్ సూచనలతో పెనుగొండ సీఐ రాయుడు విజయ్‌కుమార్ నేతృత్వంలో దర్యాప్తు నిర్వహించారు. పెనుమంట్ర ఎస్ఐ కె.స్వామి, ఆచంట ఎస్ఐ కె.వెంకటరమణ, సర్కిల్ సిబ్బంది సమన్వయంతో నిందితులను అరెస్టు చేసి, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసులకు ఎస్పీ అభినందనలు**

ఐదు దొంగతనం కేసులను త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్టు చేయడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు.

## యేడాది క్రిందట అదృశ్యం.. బ్రహ్మోత్సవాలలో ప్రత్యక్షం



**తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్న పోలీసులకు తమిళనాడులో సుమారు ఏడాదిగా కనిపించకుండా పోయిన వ్యక్తి బ్రహ్మోత్సవాల వేళ గుర్తించారు. తిరుమలలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని క్రైమ్ పోలీసులు కమాండ్ కంట్రోల్ ద్వారా కనుగొన్నారు.అతనికి తమిళ నాడులో నమోదైన మిస్సింగ్ కేసుతో సంబంధం ఉన్నట్లు నిర్ధారించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీఎల్. సుబ్బరాయుడు ఆదేశాలమేరకు తిరుమలలో పోలీసు సిబ్బంది నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో తిరుమలలో నిఘా విధులు నిర్వహిస్తున్న క్రైమ్ పోలీసు సి బ్బంది అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ వ్యక్తి ని గుర్తించి విచానఫచేశారు. క్రైమ్ సిఐ శివకు మార్ రెడ్డి సిబ్బంది విచారణలో తమిళనాడు కు చెందినవాడని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా 2025 నవంబర్‌లో భార్య జవార్ల, పిల్లలకు సమాచారం ఇవ్వకుండా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు వెల్లడించాడు. అనంతరం చెన్నైలోని కోయంబేడు మార్కెట్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నట్లు తెలిపాడు. తిరుపతి క్రైమ్ పోలీసులు వెంటనే సంబంధిత తమిళనాడు పోలీసు అధికారులకు, అలాగే అతని భార్య జవార్లకు సమాచారం అందించారు. పోలీసుల అప్రమత్తత, సమన్వయం మరియు సత్వర చర్యలతో సుమారు ఏడాది కాలంగా కనిపించకుండా పోయిన వ్యక్తిని గుర్తించగలిగారు.

## ఆకట్టుకున్న రాజస్థాన్ ఘూమర్ నృత్యం

- నాలుగు ఉత్తమ కళాబృందాలకు సన్మానం



**తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజు కల్పవృక్ష వాహన సేవలో వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన సంప్రదాయ కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సాంస్కృతిక ప్రదర్శనలు వాహనసేవకు మరింత శోభను చేకూర్చాయి.

**8 రాష్ట్రాల నుంచి 551 మంది కళాకారులు**

ఎనిమిది రాష్ట్రాలకు చెందిన 21 కళాబృందాల్లో 551 మంది కళాకారులు తమ అద్భుతమైన ప్రదర్శనలతో తిరుమాడ వీధులను కళా వైభవంతో నింపారు. రాజస్థాన్ ఘూమర్, కర్ణాటక డొల్లు కుణిత, సుగ్గి కుణిత, మహారాష్ట్ర డ్రమ్ విన్యాసాలు, తెలంగాణ బతుకమ్మ, రాస్-గర్బా, ఉత్తరాఖండ్ సంప్రదాయ కళారూపాలు, ఆంధ్రప్రదేశ్ కూచిపూడి, చెక్కభజన, డప్పు నృత్యం, జాలరినృత్యం, కోలాటం తదితర కళారూపాలు భక్తులను అలరించాయి. వాహనసేవలో ఉత్త మ ప్రతిభ కనబరిచిన నాలుగు కళాబృందాలను టిటిడి డిఇఒ ముద్దాడ రవిచంద్ర శాలువతో సన్మానించారు.ఎస్వీ సంగీత నృత్య కళాశాల బాలాజీ బృందం భరతనాట్యం, పుత్తూరు 23 మంది. అన్నమాచార్య ప్రాజెక్టు కెంచప్ప బృందం, సుగ్గి కుణిత, కర్ణాటక 23 మంది. దాస సాహిత్య ప్రాజెక్టు - శ్రీ రాహుల్ ముఖర్జీ బృందం, ఒడిస్సీ, వారణాసి 27 మంది. హిందూ ధర్మ ప్రచార పరిషత్తు కె. నాగరాజు బృందం, డొల్లు కుణిత, బెంగళూరు 30 మంది భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పేలా ప్రదర్శనలిచ్చారు.

## శ్రీవారి గరుడసేవకు పటిష్ట బందోబస్తు

- అనంతపురం రేంజ్ ఐజీ బాజ్‌పేయి



**తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి గరుడసేవను దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయిలో ముందస్తు సంసిద్ధతతో విధులు నిర్వహించాలని అనంతపురం రేంజి ఐజి షిమోషి బాజ్‌పేయి తెలిపారు. రద్దీ పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మాడ వీధులు, గ్యాలరీలు, క్యూ లైన్లు, జీఎన్‌సీ, రాగిమాను, లేపాక్షి తదితర ఎక్కువ రద్దీ పాయింట్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. భక్తులతో మర్యాదగా, సహనం తో, సేవాభావంతో వ్యవహరించాలని, డ్యూటీలో నిర్లక్ష్యం, అతి విశ్వాసం, క్రమశిక్షణా రాహిత్యానికి తావులేదని నిర్దేశించారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బ రాయుడు, టిటిడి సివిఎస్ఒ కె.వి. మురళీకృష్ణ అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. నేడు రాత్రి జరిగే గరుడసేవ అత్యంత కీలకమైన రోజని, శనివారం, తమిళ పెరటాసి మాసం, ఉచిత బస్సు సౌకర్యం తదితర కారణాలతో సాధారణ రోజులతో పోలిస్తే భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం రద్దీ సాధారణంగా ఉందనే కారణంతో ఎలాంటి నిరక్ష్యానికి తావివ్వకుండా ముందస్తు అప్రమత్తతతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

రద్దీ వంటి సమస్యలు పునరావృతం కాకుండా ముందుగానే పరిస్థితిని అంచనా వేసి చర్యలు చేపట్టాలని సూచించారు. మాడ వీధులు, బస్టాండ్లు, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ఒక ప్రాంతంలో ఏర్పడే రద్దీ ఒత్తిడి మరో ప్రాంతానికి బదిలీ కాకుండా ముందస్తు నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రద్దీ నియంత్రణలో ఇబ్బందులు ఎదురైన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి అవసరమైన అదనపు బలగాలను సమన్వయం చేసుకోవాలని, చివరి నిమిషం వరకు వేచి ఉండకూడదని స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందికి నిరంతరం స్పాట్ బ్రీఫింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. గరుడసేవ సందర్భంగా భక్తుల రద్దీ కనీసం 36 గంటల పాటు కొనసాగే అవకాశం ఉన్నందున అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మాడ వీధుల్లోకి భక్తులను అనుమతించే ముందు పూర్తిస్థాయి యాక్సెస్ కంట్రోల్ నిర్వహించాలని, మాడ వీధుల సామర్థ్యం నిండిన తర్వాత ఇన్నర్ కార్డన్, ఔటర్ కార్డన్, నిర్దేశిత ఫీడింగ్ ఛానళ్ల ద్వారా మాత్రమే భక్తుల కదలికలను నియంత్రిం చాలని ఆదేశించారు. బేడి ఆంజనేయస్వామి ఆలయం, పాంచజన్యం, రాంబగీచ, టీజంక్షన్, రాగిమాను జంక్షన్, లేపాక్షి తదితర మేజర్ పాయింట్ల వద్ద అదనపు బలగాలను మోహరించి, అవసరమైనప్పుడు తక్షణమే స్పందించేలా రోప్ పార్టీలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రాంబ గీచ వైపు రద్దీ పెరిగే పరిస్థితిని ముందుగానే గుర్తించి సారంగి లేపాక్షి సర్కిల్ వద్దనే నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడి నుంచి భక్తులను లోపలికి అనుమతించాలి, ఎక్కడి నుంచి నిష్క్రమణ కల్పించాలి అనే అంశాలపై ప్రతి స్థాయి సిబ్బందికి స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. రాత్రివేళల్లో గ్యాలరీల్లోకి అనధికార ప్రవేశాలను నిరోధించేందుకు నైట్ స్కెలిటన్ ఫోర్స్‌ను అప్రమత్తంగా ఉంచాలని, ఉద్యోగులు, పోలీసులు, మీడియాకు

### శ్రీకాళహస్తిలో మహాగణపతి హోమాలు

## వర్షాల కోసం పూజలు



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో శుక్రవారం రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో తిరుపతి జిల్లాలో వర్షాల కోసం మహాగణపతి హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పట్టణ నడిబొడ్డులోని బేరి వారి మండపం వద్ద ప్రత్యేకంగా మూడు హోమ గుండాలను ఏర్పాటు చేసారు. బయటి నుంచి రప్పించిన వేదపండితులచే ప్రత్యేక పూజలు, హో మాలు నిర్వహించారు. వేదపండితులు వేద మం త్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన గావించారు.వేదపండితులు వరుణుని కరుణ కోసం మంత్రాలను పఠిస్తుండగా సుమారు నాలు గు గంటల పాటు హోమాలు నిర్వహించారు. ఉదయం కో ఆనంద్‌కుమార్ బిజెపి నాయకులు, హోమ సామగ్రిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. మహాగణపతి హోమాల సందర్భంగా పరిసరాలను కాషాయ జెండాలతో కన్నులు మిరిమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేసారు.ఎటు చూసినా కాషాయంతో ఇట్టే ఆకట్టుకుంది. మొదట వినాయక విగ్రహానికి పూజలు జరిపారు. తరువాత శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించి పూర్ణాహుతి గావించారు.ఈ కార్యక్రమాల సందర్భంగా కోలా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ తిరుపతిజిల్లాపై 'ఎల్‌నినో' ప్రభావం అత్యధికంగా ఉందన్నారు. దాంతో ఆగ స్టు, సెప్టెంబర్‌లలో కురవాల్సిన సాధారణ వర్షపాతం ఐకూడా కురవలేదన్నారు.దాంతో భగవంతుని ఆరాధించటం తప్ప మరే మార్గం లేదని కాబట్టి 'మహాగణపతి హోమాలు' నిర్వహించి మొకరిల్లినామన్నారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయిప్రసాద్,సభ్యురాలు కోలా వైశాలి, ఆలయ ఇఓ బికె వెంకటేశులు హాజరయ్యారు. కూటమి నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గా ప్రసాద్,వజ్రం కిషోర్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తదితరులు హాజరయ్యారు. కాగా ఈ సందర్భంగా వేలాది మందికి అన్నదానం జరిపారు.

## మత్స్యకారుడు చంటి మృతి కేసు సిట్‌కు బదిలీ

**విశాఖపట్నం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** విశాఖపట్నంలో మత్స్యకారుడు చంటి అనుమానాస్పద మృతి కేసును సిట్‌కు బదిలీ చేశారు. సిట్ విచారణాధికారిగా గాజువాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్‌ను నియమించారు. పది రోజుల క్రితం విశాఖ ఫిషింగ్ హార్బర్ వద్ద చంటి మృతదేహం లభ్యమైంది. మృతుడి మెడకు వల తాడు ఉండటంతో పాటు, శరీరంపై గాయాలను పోలీసులు గుర్తించారు. ఇది హత్యా లేక ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసు మిస్టరీని ఛేదించడంలో క్లూస్‌టీమ్, ఫోరెన్సిక్, పోస్ట్‌మార్టం నివేదికలు కీలకం కానున్నాయి.

## లోపాలను ప్రశ్నిస్తే కూటమి ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోంది

- వైఎస్సార్సీ అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్




**విజయవాడ,సెప్టెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాల వైఫల్యాలను, లోపాలను ఎత్తిచూపే ప్రచార వ్యవస్థలపై రాష్ట్రంలోని వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా నిరంకుశత్వ చర్యలతో వేధింపులకు గురి చేస్తోందని వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులకు విఘాతం కలిగించేలా అమలు చేస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే జర్నలిస్టులు, పౌరులు, సోషల్ మీడియా ప్రభావితులను నేరస్తులుగా చూడటం సరికాదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల గుంటూరు జిల్లాలో ఓ మహిళపై దాడి చేసి వివస్త్రను చేసిన ఘటనను తమ సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టులు చేసిన ప్రఖ్యాత జర్నలిస్టులు ధన్యా రాజేంద్రన్, జుబైర్ వంటి వారితో పాటుగా సోషల్ మీడియాలలో పోస్టులు చేసిన పలువురికి అమెరికా అత్యున్నత దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) పేరుతో గుంటూరు పోలీసులు ఫేక్ నోటీసులు పంపించడం చంద్రబాబు ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శమని ఆక్షేపించారు. రాష్ట్రంతో పాటుగా దేశానికి తలవంపు లు తెచ్చేలా రాష్ట్ర పోలీసులు సాగించిన అక్రమ వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని నాగార్జునయాదవ్ వెల్లడించారు. ఆ మేరకు వైయస్సార్‌సీపీ ఎంపీలు విదేశాంగ మంత్రిత్వ శాఖకు, కేంద్ర ప్రభుత్వ నిఘా విభాగంతో పాటు, పలు శాఖలకు ఫిర్యాదు చేస్తారని తెలిపారు. భారతదేశ పౌరులపై విదేశీ సంస్థలకు పంపినట్లు చెబుతున్న లేఖల విషయంలో పూర్తి వివరాలను రాష్ట్ర డీజీపీ ప్రజల ముందుంచాలని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన నాగార్జునయాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం వైయస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు, స్వతంత్ర జర్నలిస్టులు, సోషల్ మీడియా ప్రభావితులను టార్గెట్ చేసింది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా వ్యవహరిస్తున్న ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరమా? ప్రభుత్వ విధానాలపై భిన్నాభిప్రాయం వ్యక్తం చేయడం నేరమా?. గుంటూరులో జరిగిన ఒక ఘటనకు సంబంధించిన వార్తలను ప్రచురించిన జర్నలిస్టులకు ఎక్స్ సంస్థ ద్వారా నోటీసులు వచ్చాయి. ఈ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ స్పష్టమైన వివరణ ఇవ్వాలి. పోలీసులు పంపిన లేఖల్లో తమను తాము ఎఫ్‌బీఐ ప్రతినిధులుగా పేర్కొన్నారనే అంశంపై కూడా దేశ, రాష్ట్ర ప్రజలకు డీజీపీ సమాధానం చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఏ చట్టం ప్రకారం ఎఫ్‌బీఐ పేరును ఉపయోగించారు? ఆ లేఖలు ఎవరి ఆదేశాలతో పంపించారో వెల్లడించాలి. ఒకవేళ ఆ పోస్టులపై కేసులు నమోదై ఉంటే, ఎఫ్ఐఆర్ నంబర్ ఏమిటి? ఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు? పోస్టుల్లో ఏ అంశం చట్టాన్ని ఉల్లంఘించింది? సోషల్ మీడియా ఖాతాలపై చర్యలకు ఏ చట్టపరమైన ఆధారం ఉంది? పోస్టులను తొలగించాలని ఏదైనా కోర్టు ఆదేశించిందా? వంటి అన్ని వివరాలను ప్రజల ముందుంచాలి. చట్టాన్ని అమలు చేసే అధికారులు కూడా రాజ్యాంగం, చట్టాలు, న్యాయస్థానాల పరిధిలోనే పని చేయాల్సి ఉంటుందనే విషయాన్ని గ్రహించాలి. డీజీపీ అయినా, ఎస్పీ అయినా, డీఎస్పీ అయినా, ఏ స్థాయి అధికారి అయినా చట్టానికి అతీతులు కాదని గుర్తు పెట్టుకోవాలి.

19-9pg10exHMNWJQE:19-9pg10exHMNWJQE.qxd 9/18/2026 11:27 PM Page 1



# వెస్టిండీస్ వన్డే సిరీస్‌కు భారత్ జట్టులో 8 మందిపై వేటు

ఆట



## బుమ్రా, కిషన్, అయ్యర్ ఔట్

## రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కుల్‌దీప్ యాదవ్ పదిలం

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో ఈ నెల 27న తిరువనంతపురం వేదికగా ప్రారంభం కానున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత జట్టును బిసిసిఐ ఖరారు చేసింది. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగే ఈ సిరీస్ కోసం బిసిసిఐ 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. టీమిండియా గత వన్డే సిరీస్‌తో పోల్చితే ఈ జట్టులో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. ఏకంగా 8 మంది ఆటగాళ్లను కొత్తగా జట్టులో చేర్చారు. ఈ ఏడాది జూలైలో ఇంగ్లండ్ పర్యటనలో భారత్ చివరిసారిగా వన్డే సిరీస్ ఆడిన సంగతి తెలిసిందే. జపాన్ వేదికగా జరిగే ఆసియా గేమ్స్ 2026లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత జట్టు బరిలోకి దిగుతుండటంతో ఈ మార్పులు అనివార్యమయ్యాయి.

ఆసియా గేమ్స్, వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ ఒకే సమయంలో జరుగుతుండటంతో జట్టులో భారీ మార్పులు చేయాల్సి వచ్చింది. ఆసియా గేమ్స్‌లో అయ్యర్ సారథ్యంలో ఒక భారత జట్టు ఆడితే, మరోవైపు వెస్టిండీస్‌తో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని మరో భారత జట్టు తలపడనుంది. వన్డే వైస్ కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్ అందుబాటులో లేకపోవడంతో ఆ బాధ్యతలను తిరిగి కేఎల్ రాహుల్‌కు అప్పగించారు. అతని స్థానంలో రుతురాజ్ గైక్వాడ్‌కు అవకాశం కల్పించారు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో భాగం కానీ ప్రముఖ ఆటగాళ్లు రవీంద్ర జడేజా, మహమ్మద్ సిరాజ్, రుతురాజ్ గైక్వాడ్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ వన్డే జట్టులోకి తిరిగి వచ్చారు. వీరితో పాటు పంజాబ్ బ్యాటర్లు నమన్ ధీర్, జమ్మూ కశ్మీర్ పేసర్, రంజీ సెన్సేషన్ ఆకిబ్ నబీలకు తొలి సారి వన్డే పిలుపు దక్కింది. ఆసియా గేమ్స్ 2026 ఆడనున్న జస్‌ప్రీత్ బుమ్రా, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, శివమ్ దూబే, అర్ష్‌దీప్ సింగ్‌లు వన్డే జట్టులో చోటు కోల్పోయారు. ఈ ఆరుగురితో పాటు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో జట్టులో ఉన్న హర్ష్ దూబె, ప్రిన్స్ యాదవ్‌లు కూడా వన్డే జట్టులో అవకాశాన్ని అందుకోలేకపోయారు. మరో ఏడుగురు మాత్రం వన్డే టీమ్‌లో తమ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, కుల్దీప్ యాదవ్, ప్రసిధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్ తమ స్థానాలను పదిలం చేసుకున్నారు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకొని అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ ఈ మార్పులు చేసింది.



## ఆసియా గేమ్స్ మహిళల క్రికెట్..

# సెమీఫైనల్‌కు భారత్

## 5 ఓవర్లలో జపాన్ ఖతమ్

**నిస్షిన్ (జపాన్):** ఆసియా గేమ్స్ 2026 టోర్నీలో భారత మహిళల క్రికెట్ జట్టు శుభారంభం చేసింది. నిస్షిన్‌లోని కోరోగి స్పోర్ట్స్ పార్క్‌లో శుక్రవారం ఆతిథ్య జపాన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో భారత్ మహిళా జట్టు సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జపాన్ మహిళల టీమ్ 19.5 ఓవర్లలో 57 పరుగులకు ఆలౌటైంది. శ్రీచరణి(4/10) నాలుగు వికెట్లతో సత్తా చాటగా, షెఫాలీ వర్మ(2/13)) రెండు వికెట్లు, శ్రేయాంక పాటిల్, దీప్తి శర్మ తలో వికెట్ తీసారు. అనంతరం భారత్ 5 ఓవర్లలోనే 2 వికెట్లకు 59 పరుగులు చేసి గెలుపొందింది. షెఫాలీ వర్మ(40) టాప్ స్కోరర్‌గా నిలవగా, రిచా ఘోష్(12) దూకుడుగాఆడింది. ఆదివారంజరిగే రెండో సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌తో భారత్ తలపడనుండగా, శ్రీలంకతో పాకిస్థాన్ ఆడనుంది. బంగ్లాదేశ్ ఒక్కమ్యాచ్ ఆడకుండానే సెమీస్‌కు అర్హత సాధించింది. చైనాతో ఆడాల్సిన క్వార్టర్ ఫైనల్ వర్షం కారణంగా రద్దయ్యింది. దాంతో మెరుగైన ర్యాంక్ కలిగిన బంగ్లాదేశ్ టోర్నీలో ముందడుగు వేసింది. శ్రీలంకపై పాకిస్థాన్, బంగ్లాదేశ్‌పై భారత్ విజయం సాధిస్తే ఫైనల్లో దాయాదుల మధ్య పోరు జరిగే వీలుంటుంది. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఏకపక్ష విజయాన్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే.

# యూత్ వన్డేలో భారత్ విజయం

## ఏడు రన్స్ తేడాతో ఆస్ట్రేలియా ఓటమి



**రాజ్‌కోట్:** గుజరాత్‌లోని నిరంజన్ షా స్టేడియంలో శుక్రవారం ఆస్ట్రేలియాతో జరిగిన తొలి యూత్ వన్డే మ్యాచ్‌లో భారత్ స్వల్ప తేడాతో విజయం సాధించింది. శుక్రవారం వర్షం కారణంగా కుదించబడిన తొలి యూత్ వన్డేలో, ఆల్‌రౌండర్ యశ్‌బర్ధన్ చౌహాన్ అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరచగా, భారత్ ఆస్ట్రేలియాను 7 పరుగుల తేడాతో ఓడించింది. వర్షం కారణంగా ఇరు జట్లకు 20 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో, తొలుత బ్యాటింగ్ చేసిన భారత అండర్19 జట్టు 182/6 పరుగుల బలమైన స్కోరును నమోదు చేసింది. చౌహాన్ (54) స్కోరింగ్‌లో ముందున్నాడు. ఆల్‌రౌండర్ ఆర్యవీర్ (28) ఆరంభంలోనే మంచి వేగాన్ని అందించాడు. ఇన్నింగ్స్ చివర్లో, వికెట్ కీపర్‌బ్యాటర్ అన్వయ్ మరింత దూకుడుగా మారి 38 పరుగులు చేశాడు. 12వ ఓవర్‌లో 88/4తో కష్టాల్లో ఉన్న భారత్‌ను, ద్రవిడ్, చౌహాన్ కలిసి ఐదవ వికెట్‌కు కీలకమైన 69 పరుగుల భాగస్వామ్యంతో గట్టెక్కించారు. ఆస్ట్రేలియా తరఫున ఆఫ్ స్పిన్నర్ ఎలీ బ్రెయిన్ 2 వికెట్లు తీశాడు. 183 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తున్న ఆస్ట్రేలియా తమ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ల పటిష్టమైన సహకారంతో గట్టి పోటీ ఇచ్చింది. కెప్టెన్ జాక్ జోస్నెక్ (55) జట్టును పోటీలో నిలబెట్టాడు. ఆస్ట్రేలియాకు 11 బంతుల్లో 24 పరుగులు అవసరమైన తరుణంలో జోస్నెక్ 25 బంతుల్లో తన అర్ధ శతకాన్ని పూర్తి చేసుకున్నప్పటికీ ఆ తర్వాత బంతికే ఔటయ్యాడు. ఆఖరి ఓవర్‌లో 11 పరుగులు అవసరమైనప్పుడు, కుడిచేతి వాటం పేసర్ మోహిత్ ఉల్వా కేవలం మూడు పరుగులు మాత్రమే ఇచ్చి భారత్‌కు ఉత్కంఠభరితమైన విజయాన్ని అందించాడు.





## ఓపెన్‌లో ఇండొనేసియాపై

# భారత్ గెలుపు

## ఒలింపియాడ్‌లో మహిళల చేతిలో ఫిన్లాండ్ చిత్తు

**ఉజ్బెకిస్తాన్:** సమర్‌కండ్‌లో జరిగిన చెస్ ఒలింపియాడ్ రెండవ రౌండ్‌లో ఓపెన్ మరియు మహిళల విభాగాలలో భారత్ విజయాలు నమోదు చేసింది, అయితే ఈ రెండు జట్ల ప్రదర్శనలు విభిన్నంగా ఉన్నాయి. ఓపెన్ విభాగంలో శుక్రవారం ఇండోనేషియాపై జరిగిన మ్యాచ్‌లో 2.51.5 తేడాతో విజయం సాధించడానికి భారత్ కష్టపడాల్సి వచ్చింది. ప్రారంభ రౌండ్‌లో ఆర్. ప్రజ్ఞానంద, సుసాంటో మెగరాంటోతో నల్ల పావులతో సుదీర్ఘంగా ఆడి ఎండ్‌గేమ్‌లో 79 ఎత్తుల తర్వాత డ్రా అయింది. ఆరిఫ్ అబ్దుల్ హాఫీజ్‌పై తెల్ల పావులతో ఆడిన నిహాల్, భారత్‌కు తొలి విజయాన్ని అందించాడు. చివరి దశలలో వ్యూహాత్మకంగా ఆటపై పట్టు సాధించిన నిహాల్ 37.ఎన్‌సి5+ ఎత్తు తర్వాత హాఫీజ్ వైదొలగడంతో వరుసగా రెండో విజయం సాధించాడు. నల్ల పావులతో ఆడుతున్న డి. గుకేష్, ఐఎం సత్రియా దుతా కహాయాను ఓడించలేకపోయాడు. గుకేష్ పదేపదే క్వీన్ చెక్‌లను ఉపయోగించి గేమ్‌ను నిలబెట్టే ప్రయత్నంలో 51.క్యూడి1+ తర్వాత గేమ్ డ్రాగా ముగించాడు. నాయక బుద్ధిధర్మతో జరిగిన విదిత్ గుజరాతీ ఆట కూడా డ్రాగా ముగిసింది. తెల్ల పావులతో ఆడుతున్న విదిత్, 34.హెచ్3 తర్వాత పాయింట్‌ను పంచుకోవడానికి అంగీకరించే ముందు స్థితికి చేరుకున్నాడు. దీంతో ఒకవిజయం, మూడుడ్రాలతో భారత్ ఈమ్యాచ్‌ను 2.51.5 తేడాతో కైవసం చేసుకుంది. ఇక ఫిన్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళలు 3.50.5 తేడాతో సునాయాసంగా గెలిచారు.





కోనేరు హంపి ఆ రౌండ్‌లో ఆడకపోవడంతో, వైశాలి టాప్ బోర్డ్‌ను ఆక్రమించింది. కానీ అనస్తాసియా కీనానెన్ ఆమెకు గట్టిపోటీనివ్వడంతో 88ఎత్తులతర్వాత డ్రాగా ముగిసింది. ఇక దివ్యదేశ్‌ముఖ్ 38 ఎత్తులలో జోహన్నా పాసికంగస్‌టెల్లాను ఓడించగా, వాంతికాఅగర్వాల్ కేవలం 22 ఎత్తులలోనే సారాఒలివియా సిప్పోలాను ఓడించి మ్యాచ్‌లో అత్యంత వేగవంతమైన విజయాన్ని నమోదు చేసింది. సవితా శ్రీ బి31 ఎత్తులలో హెల్గా లెప్టినెన్‌ను ఓడించి, భారత్‌కు 3.50.5 తేడాతో ఘన విజయాన్ని అందించింది.

## ఆసియా క్రీడలు టెన్నిస్..

# క్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ నిష్క్రమణ

## ఇండొనేసియా 0-2తో గెలుపు



**నాగోయా:** జయ్ మీనా, యోగేష్ చౌదరి, ఆర్యన్ ఠాకూర్, అనికేత్ పటేల్, ఓం యాదవ్‌లతో కూడిన భారత పురుషుల సాఫ్ట్ టెన్నిస్ జట్టు, క్వార్టర్ ఫైనల్స్‌లో ఇండోనేషియా చేతిలో 0-2 తేడాతో ఓటమి పాలై, ఆసియా గేమ్స్ 2026 ప్రచారాన్నిముగించింది. నాగోయాలో శుక్రవారం జరిగిన తొలి పురుషుల డబుల్స్ టైలో జయ్, యోగేష్, టియో హుటౌరుక్, ఫెర్నాండో సాంగర్‌ల చేతిలో 2-5 తేడాతో ఓడిపోగా, ఆ తర్వాత ఆర్యన్‌ఠాకూర్, బాగస్ ప్రదేవ చేతిలో 3-4 తేడాతో పరాజయం పాలయ్యాడు. ఈఓటమితో, 2026 ఆసియాక్రీడలలో భారత పురుషుల జట్టు ప్రయాణం ముగిసింది. అయితే, భారత అథ్లెట్లకు పోటీ కొనసాగుతోంది. ఈ నెల 22న జయ్, ఆర్యన్ పురుషుల సింగిల్స్‌లో పోటీపడనున్నారు. కాగా భారత పురుషుల జట్టు లావోస్‌పై 3-0 తేడాతో ఘన విజయంతో తమ ప్రచారాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత గ్రూప్ టాపర్ అయిన చైనీస్ తైపీ చేతిలో 0-3 తేడాతో ఓటమి చవిచూసింది. నాకౌట్ బెర్త్‌ను ఖాయం చేసుకోవడానికి తమ చివరి గ్రూప్ మ్యాచ్‌లో విజయం తప్పనిసరి కాగా, భారత్ బలంగా స్పందించి మంగోలియాను 3-0 తేడాతో ఓడించి, మూడు మ్యాచ్‌ల నుంచి నాలుగు పాయింట్లతో చివరి ఎనిమిది జట్లలోకి దూసుకెళ్లింది.

# ఎన్‌ఎస్ఇ ఐపిఒకు అనూహ్య స్పందన: 100శాతం సాధించిన లక్ష్యం






**ముంబయి, సెప్టెంబరు 18:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ ప్రారంభమైన రెండో రోజునే ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన వచ్చింది. ఈ ఐపీఓ ప్రారంభమైన రెండు రోజుల్లోనే 100 శాతానికి పైగా భర్తీ అయింది. ప్రస్తుతం ఈ ఐపీఓ మొత్తం 2.04 రెట్లు పైగా సబ్‌స్క్రైబ్ కాగా, రిటైల్ కోటా కూడా పూర్తిగా నిండిపోయింది. దరఖాస్తు చేసుకోవడానికి సోమవారం వరకు గడువు ఉండటంతో ఇన్వెస్టర్లలో ఆసక్తి పెరుగుతోంది. ఈ ఐపీఓలో రిటైల్ కేటగిరీ 1.07 రెట్లు, క్యూఐబీ కోటా 3.70 రెట్లు, ఎన్ఐఐ కోటా 2.07 రెట్ల చొప్పున సబ్‌స్క్రిప్షన్ సాధించాయి. ఈనెల 17న ప్రారంభమైన ఈ పబ్లిక్ ఇష్యూలో రిటైల్ ఇన్వెస్టర్లు 21 వరకు బిడ్ దాఖలు చేసే అవకాశం ఉంది. కంపెనీ ఇన్వెస్టర్ల కోసం ఈనెల 16నే ఈ ఇష్యూను తెరిచి, ఆ ద్వారా రూ. 6,746.18 కోట్లను సమీకరించింది. ఒక కంపెనీ స్టాక్ మార్కెట్లోకి కొత్తగా ప్రవేశించడానికి ముందు, ఆ షేర్లకు అనధికారికంగా జరిగే కొనుగోలు, అమ్మకాల మార్కెట్‌ను గ్రే మార్కెట్ అంటారు. ప్రస్తుతం దీనికి గ్రే మార్కెట్‌లో క్షీణత కనిపిస్తుంటంతో ఇన్వెస్టర్లలో కొంత ఆందోళన కలిగిస్తోంది. ఒక దశలో ఈ ఐపీఓ రూ. 310 వరకు పలికింది. అయితే ప్రైస్ బ్యాండ్ వెల్లడైన తర్వాత ఇది క్రమంగా తగ్గుతూ వచ్చింది. నివేదికల ప్రకారం గురువారం రూ. 142 వద్ద ఉన్న గ్రే మార్కెట్ ప్రైస్, ప్రస్తుతం రూ. 105కి పడిపోయింది. ఇక ఈ ఐపీఓ ప్రైస్ బ్యాండ్‌ను రూ. 1,700 నుంచి రూ. 1,785 మధ్య కంపెనీ నిర్ణయించింది. ఒక లాట్‌లో 8 షేర్లు ఉండటంతో, ఇన్వెస్టర్లు కనీసం రూ. 14,280 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ప్రతి షేరుపై రూ. 170 రాయితీని ప్రకటించారు. ఈ ఐపీఓ మొత్తం పరి మాణం రూ. 22,561.57 కోట్లుగా ఉంది. ఇది పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ కింద వస్తుండగా ప్రమోటర్లు, ఇన్వెస్టర్లు 12.64 కోట్ల షేర్లను విక్రయిస్తున్నారు. ప్రారంభంలో ఈ ఇష్యూ సైజు రూ. 30వేల కోట్లుగా ఉండగా దానిని సవరించారు. సోమవారం వరకు ట్రేడింగ్ ముగిసే సమయానికి తుది ఫలితాలపై మరింత స్పష్టత రానుంది.

# చైర్మన్ పదవి నుంచి తప్పుకున్న వారెన్ బఫెట్

## కుమారుడు హోవార్డ్ బఫెట్‌కు చైర్మన్ బాధ్యతలు



**ముంబయి, సెప్టెంబరు 18:** దశాబ్దాల పాటు ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది మదుపర్లకు దిక్సూచిగా నిలిచిన స్టాక్ గురు పితామహుడు తన సొంత సామ్రాజ్యం బెర్క్‌షైర్ హాత్‌వే చైర్మన్ పదవి నుంచి తప్పుకున్నారు. ఈ మేరకు సంస్థ శుక్రవారం విడుదల చేసిన అధికారిక ప్రకటనతో గ్లోబల్ మార్కెట్లలో ఒక్కసారిగా సంచలనం మొదలైంది. వారెన్ బఫెట్ తప్పుకోవడంతో ఆ ప్రతిష్టాత్మక పీఠాన్ని ఎవరు అధిష్టిస్తారనే ఉత్కంఠకు కంపెనీ తెరదించింది. బెర్క్‌షైర్ హాత్‌వే రూపొందించిన దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా, వారెన్ బఫెట్ కుమారుడు హోవార్డ్ బఫెట్ సంస్థ నూతన ఛైర్మన్‌గా పగ్గాలు చేపట్టారు. 1993 నుంచే డైరెక్టర్‌గా వ్యవహరిస్తూ కంపెనీ వ్యవహారాలను ఔపోసన పట్టిన హోవార్డ్, కేవలం వ్యాపారవేత్తగానే కాకుండా ప్రపంచ ఆకలి కేకలను తీర్చే ఐక్యరాజ్యసమితి గుడ్‌విల్ అంబాసిడర్‌గా, సామాజిక కార్యకర్తగా అంతర్జాతీయ గుర్తింపు పొందారు. ఇప్పుడు తండ్రి వదిలిన అతిపెద్ద బాధ్యతను మోసేందుకు సిద్ధమయ్యారు. ఛైర్మన్ హోదాకు రాజీనామా చేసినంత మాత్రాన బఫెట్ కంపెనీకి పూర్తిగా గుడ్‌బై చెప్పేయలేదు. ఇకపై ఆయన ఛైర్మన్ ఎమెరిటస్‌గా డైరెక్టర్ల బోర్డులో కొనసాగుతారు. తన అపారమైన అనుభవం, సలహాలతో సంస్థకు మార్గనిర్దేశం చేస్తూనే ఉంటారు. మరోవైపు సంస్థ రోజువారీ కార్యకలాపాలు ఎప్పటిలాగే సీఈఓ గ్రెగ్ ఏబెల్ సారథ్యంలోనే కొనసాగుతాయని, స్వతంత్ర డైరెక్టర్ సుసాన్ డెక్కర్ కూడా తన విధులను నిర్వర్తిస్తారని కంపెనీ స్పష్టం చేసింది. వారెన్ బఫెట్ నిర్ణయంపై సీఈఓ గ్రెగ్ ఏబెల్ స్పందిస్తూ అమెరికన్ కార్పొరేట్ చరిత్రలో బఫెట్ వేసిన ముద్ర ఎప్పటికీ చెరిగిపోనిదని కొనియాడారు. కేవలం లాభాలే పరమావధిగా కాకుండా, ఆయన నిర్మించిన విలువలు, నమ్మకమే బెర్క్‌షైర్ హాత్‌వేను నేడు ఈ స్థాయికి చేర్చాయని తెలిపారు. ఆ సిద్ధాంతాలను, విలువలను కాపాడే బాధ్యతను ఇకపై హోవార్డ్ బఫెట్ ముందుకు తీసుకెళ్లనున్నారు. ఏది ఏమైనా, ప్రపంచ పెట్టుబడిదారులకు నిన్నటిదాకా ఒక శకంగా నిలిచిన వారెన్ బఫెట్ ప్రత్యక్ష నాయకత్వ పర్వానికి తెరపడటం మాత్రం గ్లోబల్ బిజినెస్ హిస్టరీలోనే ఒక కీలక మలుపు.

# సెన్సెక్స్‌డౌన్,నిఫ్టీ అప్: వారాంతంలో మిశ్రమంగా మార్కెట్లు



**ముంబయి,సెప్టెంబరు 18:** అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గడం, గ్లోబల్ బాండ్ ఈల్డ్స్ సాఫ్ట్‌గా ఉండటం శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లపై పెట్టుబడిదారుల సెంటిమెంట్‌కు మద్దతునిచ్చాయి. భారత 2026-27 ఆర్థిక సంవత్సరపు జీడీపీ వృద్ధి అంచనాను 6 శాతం నుంచి 7 శాతానికి పెంచుతూ మూడీస్ నిర్ణయం తీసుకోవడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. మెటల్, రియల్టీ షేర్లు రాణించగా ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ షేర్లు నష్టపోయాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 19.63 పాయింట్లు తగ్గి 74,294.96 వద్ద ముగిసింది. మరోవైపు నిఫ్టీ 50 సూచీ 75.80 పాయింట్లు లాభపడి 23,346.40 వద్ద స్థిరపడింది. నిఫ్టీకి భారతి ఎయిర్‌టెల్ 3.12 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2.52శాతం, బజాజ్ ఫైనాన్స్ 2.49 శాతం చొప్పున పెరిగి మద్దతుగా నిలిచాయి. బీఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ 1.30 శాతం, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 1.31 శాతం చొప్పున పెరిగాయి. బీఎస్ఈలో మొత్తం 2,714 షేర్లు లాభాల్లో ముగియగా, 1,618 షేర్లు నష్టాలను చవిచూశాయి. మరో 228 షేర్లలో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు. కమోడిటీ మార్కెట్లో 2026 నవంబర్ సెటిల్‌మెంట్‌కు సంబంధించిన బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 1.68 డాలర్లు తగ్గి 103.14 డాలర్లకు చేరింది. భారత 10 ఏళ్ల బెంచ్‌మార్క్ ప్రభుత్వ బాండ్ ఈల్డ్ 0.17 శాతం పెరిగి 7.063 శాతానికి చేరింది. గత సెషన్‌లో ఇది 7.051 శాతంగా ఉంది.రూపాయి స్వల్ప లాభంవిదేశీ మారకద్రవ్య మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి స్వల్పంగా బలపడింది. పాక్షికంగా కన్వర్టిబుల్ రూపాయి 95.8950 వద్ద ట్రేడవుతూ కనిపించింది. గత ట్రేడింగ్ సెషన్‌లో ఇది 95.8975 వద్ద ముగిసింది.ఎంసీఎక్స్‌లో 2026 అక్టోబర్ 5 సెటిల్‌మెంట్‌కు సంబంధించిన బంగారం ఫ్యూచర్స్ 0.76 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,54,138కు చేరాయి.లాభపడిన షేర్లుస్పైస్‌వేస్ ఎయిర్ సర్వీసెస్: 5.70 శాతం పెరిగింది.జీపీటీ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ 4.97 శాతం లాభపడింది.కాంకార్డ్ బయోటెక్ 2.66 శాతం పెరిగింది. గుజరాత్ థెమిస్ బయోసిన్ 2.13 శాతం లాభపడింది. అయితే ఒన్‌ఈఎంఐ టెక్నాలజీ సొల్యూషన్స్ 0.96 శాతం తగ్గింది.రెస్పాన్సివ్ ఇండస్ట్రీస్: 2.26 శాతం క్షీణించింది.


## రూ.12.12 లక్షల కోట్లకు పెరిగిన ప్రత్యక్ష పన్నుల వసూళ్లు





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** కేంద్ర ప్రభుత్వానికి పన్నుల ఆదాయం భారీగా పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 17 వరకు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 13 శాతం పెరిగి రూ.12.12 లక్షల కోట్లకు చేరాయి. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు శుక్రవారం విడుదల చేసిన గణాం కాల్లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఇదే సమయం లో స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 15 శాతానికి పైగా పెరిగి రూ.14.3 లక్షల కోట్లకు చేరాయి. కార్పొరేట్ పన్ను వసూళ్లు 19.48 శాతం పెరిగి సుమారు రూ. 5.56 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. వ్యక్తిగత ఆదాయ పన్ను, హిందూ అవిభక్త కుటుంబాల (హెచ్‌యూఎఫ్) నుంచి వచ్చిన వసూళ్లు 6 శాతం పెరిగి రూ.6.16 లక్షల కోట్లకు పైగా చేరాయి. సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్‌టీటీ) వసూళ్లలోనూ భారీ పెరుగుదల కనిపించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 53 శాతం పెరిగి రూ.40,214 కోట్లకు చేరాయి. పన్ను రిఫండ్ల జారీ కూడా 29 శాతానికి పైగా పెరిగి రూ.2.2 లక్షల కోట్లను దాటింది. మరోవైపు సెప్టెంబర్ 17 వరకు అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు 16.18 శాతం పెరిగి రూ.5.22 లక్షల కోట్లకు చేరాయి. ఇందులో కార్పొరేట్ అడ్వాన్స్ ట్యాక్స్ 18 శాతం పెరిగి రూ.4.16 లక్షల కోట్లుగా, నాన్‌కార్పొరేట్ అడ్వాన్స్ ట్యాక్స్ 9.24 శాతం పెరిగి రూ.1.06 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇక ఏప్రిల్‌జూలై మధ్య నాలుగు నెలల్లో కేంద్ర ప్రభుత్వ ద్రవ్యలోటు రూ.4.55 లక్షల కోట్లుగా ఉంది. పూర్తి ఆర్థిక సం వత్సర లక్ష్యంలో ఇది 26.8శాతం. గత ఏడాది ఇదే కాలంలో ద్రవ్యలోటు రూ.4.7లక్షల కోట్లు ఉండగా ఈసారి కొంత తగ్గింది. 2026-27లో ద్రవ్యలోటును జీడీపీలో 4.3 శాతానికి పరిమితం చేయాలని కేంద్ర లక్ష్యంగా ఉంది.

## నెస్లే కంపెనీకి ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ షాక్





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ ప్రముఖ దిగ్గజ కంపెనీ అయిన నెస్లే ఇండియాకు షాక్ ఇచ్చింది. నెస్లే తయారుచేసే మూడు రకాల పసిపిల్లల న్యూట్రిషన్ ఉత్పత్తులపై నిబంధనలు పాటిం చలేదనే ఆరోపణలతో లీగల్ నోటీసులు జారీ చేసి, లీగల్ చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ అంశంపై విచారణ ప్రారం భమైంది. ఈకామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో నెస్లే ప్రమోట్ చేసుకుంటున్న ప్రచార ప్రకటనలు, ఉత్పత్తుల నాణ్యతను ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ నిశితంగా పరిశీలించింది. ఇందులో ప్రధానంగా నాన్‌ఎక్సెల్లా ప్రో స్టేజ్ 1 ప్రచా రంలో 5హెచ్ఎంవోస్ వే ప్రోటీన్" వంటి విశేషాలు ఉన్నట్లు నెస్లే క్లెయిమ్ చేసింది. లాక్టోజెన్ ప్రో1 విషయంలోనూ అందులోని వేప్రోటీన్ త్వరగా అరుగుతుందని ప్రచారం చేశారు. చిన్నపిల్లల ఆహార అమ్మకాలను పెంచుకోవడానికి ఇలాంటి ఆకర్షణీయమైన ప్రకటనలు చేయడం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాం డర్డ్స్ 2020 నిబంధనలకు విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. పసిపిల్లల ఎదుగుదలలో ఆహారం అత్యంత చాలా కమైనది. మార్కెటింగ్ జిమ్మిక్కులు చూసి తల్లిదండ్రులు తప్పుదారి పట్టకూడదనే ఉద్దేశంతోనే భారత్‌లో కఠిన చట్టాలు ఉన్నాయి. 1992 నాటి ఇన్ఫాంట్ మిల్క్ సబ్‌స్టిట్యూట్స్ యాక్ట్ ప్రకారం శిశు ఆహారాల ప్రకటనలు, ప్రచారాలపై స్పష్ట మైన పరిమితులు ఉన్నాయి. వ్యాపార ప్రకటనలు తల్లి దండ్రుల నిర్ణయాలను ప్రభావితం చేయకూడదనేదే దీని ముఖ్య ఉద్దేశం.నెస్లే తయారుచేసిన ఒక ఫాలోఅప్ ఫార్ములా శాంపిల్‌ను ల్యాబ్‌లో పరీక్షించగా, అందులో ఉండాల్సి న బయోటిన్ విటమిన్ బి7 ప్రమాణాలు తగ్గట్లుగా లేవు. అనుమానంతో దీన్ని రెఫరల్ ల్యాబొరేటరీకి పంపగా,అక్కడ కూడా అదే విషయం నిర్ధారణ అయింది. పసిపిల్లల శరీర విధులకు విటమిన్ బి7 చాలా అవసరం. నిబంధనల ప్రకారం నిర్దేశించిన మోతాదు లేకపోవడంతో ప్రమాణాలకు సరిపోనిదిగా పరిగణించారు. మొత్తంగా నెస్లేఇండియాపై మూడు కేసులు నమోదయ్యాయి.

## టాటాసన్స్ వివాదంతో క్షీణించిన టాటాగ్రూప్ షేర్లు

**ముంబయి, సెప్టెంబరు 18:** టాటా గ్రూప్ ఛైర్మన్‌గా ఎన్.చంద్రశేఖరన్ కొనసాగింపుపై నెలకొన్న వివాదం ఆ గ్రూప్ కంపెనీల షేర్లపై ప్రభావం చూపుతోంది. శుక్రవారం ఉదయం ట్రేడింగ్‌లో టాటా గ్రూప్ కంపెనీల షేర్లలో భారీగా అమ్మకాలు వెల్లువెత్తాయి. దీంతో కొన్ని షేర్లు ఏకంగా 8 శాతం వరకు పడిపోయాయి. ఉదయం 9.40 గంటల సమయంలో టాటా కెమికల్స్ షేరు 8శాతం క్షీణించి రూ.716.65వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ షేరు 5 శాతం వరకు పడిపోయి రూ.682.55కు చేరింది. టీసీఎస్ షేరు 3.41శాతం నష్టపోయి.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ రిక్రూట్‌మెంట్ & ప్రమోషన్ డిపార్ట్‌మెంట్
కార్పొరేట్ సెంటర్, ముంబై
ఇమెయిల్ : crpd@sbi.co.in

అప్లై చేయడానికి QRని స్కాన్ చేయండి

కాంట్రాక్టు ప్రాతిపదికన స్పెషలిస్టు అధికారుల నియామకం

భారతీయ స్టేట్ బ్యాంకు కాంట్రాక్టు ప్రాతిపదిక న క్రింద పేర్కొనిన స్పెషలిస్టు ఉద్యోగాల కొరకు భారత పౌరుల నుండి దరఖాస్తులు కోరుచున్నది:

ప్రకటన నం. CRPD/SCO/2026-27/23

| పదవి పేరు | ఖాళీ | 31.07.2026 నాటికి వయస్సు (సంవత్సరాలు) | |
|---|---|---|---|
| | | కనీసం | గరిష్ఠ |
| జోనల్ హెడ్ (రిటైల్) | 1 | 35 | 50 |
| రీజినల్ హెడ్ (ఆర్‌హెచ్) | 5 | 35 | 50 |
| రిలేషన్‌షిప్ మేనేజర్-టీమ్ లీడ్ | 24 | 28 | 42 |
| ఇన్వెస్ట్‌మెంట్ స్పెషలిస్ట్ (ఐఎస్) | 9 | 28 | 42 |
| ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ (ఐఓ) | 4 | 28 | 40 |
| వీపీ వెల్త్ | 91 | 26 | 42 |
| ఎవిపి వెల్త్ | 73 | 23 | 35 |

అర్హతా ప్రమాణాలు (వయస్సు, అనుభవం, ఉద్యోగ ప్రొఫైల్ మొదలైనవి), చెల్లించవలసిన ఫీజు మరియు ఇతర వివరాల కోసం బ్యాంక్ వెబ్‌సైట్ https://sbi.bank.in/web/careers/current-openings లో లాగ్‌ఆన్ అయ్యి, ఆన్‌లైన్‌లో దరఖాస్తుని నింపి ఆన్‌లైన్ ఫీజు లింక్ ద్వారా దరఖాస్తు ఫీజును చెల్లించండి. దరఖాస్తు మరియు ఫీజు చెల్లింపు వివరాలతో పాటు అర్హతలని నిర్ధారించు కొనుటకు మరియు పూర్తి వివరాల కొరకు ప్రకటనను చూడండి. ఏవైనా సందేహాలు ఉన్నచో, దయచేసి మాకు - "CONTACT US" —> "Post Your Query" లింకు ద్వారా వ్రాసి పంపండి. ఈ లింకు మీకు బ్యాంకు వెబ్ సైట్ (https://bank.sbi.in/web/careers/post-your-query) లో లభించును.

- ఆన్ లైన్ లో దరఖాస్తు చేయుటకు మరియు ఫీజు చెల్లింపు తేదీ : 04.09.2026 నుండి 25.09.2026 వరకు.

స్థలం: ముంబై
తేదీ: 04.09.2026

మహానిర్వహణాధికారి (ఆర్‌పి & పీఎం)

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., Renigunta Road, 3rd Mile Stone, Tirupati-517507 Ph. No. 2238770, Fax:: 08772238790, RNI No.64860/9 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.

19-9Pg9th cheli:19-9Pg9th cheli.qxd 9/18/2026 11:24 PM Page 1





# చిలుకే సింగారమాయెనే !

ఫ్యాషన్ ఫ్యాషన్



చిలుకల పెరట్లోని చెట్లపై వాలితే చాలు.. ఆ ప్రదేశానికే ప్రత్యేకత. అయితే, సాధారణంగా చిలుకనగానే పచ్చరంగు, వంపు తిరిగిన ఎర్రటి ముక్కుతో ఉన్నవే గుర్తొస్తాయి. కానీ, పంచ రంగుల్లోనూ ఇవి కనిపిస్తాయి. పైగా పక్షుల్లోకెల్లా తెలివైనవి. అందుకే, చూడముచ్చటగా ఉండే చిట్టి చిలకమ్మలంటే చిన్నా, పెద్దా అందరికీ ఇష్టం. ఇవన్నీ పక్కనపెడితే.. ఇప్పుడివి నేటితరం అమ్మాయిల ఫ్యాషన్‌లో ఫేవరెట్ ట్రెండ్‌గా సందడి చేస్తున్నాయి. ముఖ్యంగా నగల డిజైన్లలో ఒదిగిపోయి.. ఇటు ఆధునికత కోరుకునేవారినీ, అటు సంప్రదాయంగా కనిపించాలనుకునేవారిని కూడా మెప్పిస్తున్నాయి. దాంతో లోలాకులూ, నెక్లెస్‌లూ, ఉంగరాలు..ఒకటేమిటి అమ్మాయిలు ధరించే అన్ని రకాల ఆభరణాలపైనా చేరి అదరహో అనిపిస్తున్నాయి. అచ్చంగా బంగారంతో చేసిన చిలుకలే కాదు, నవరత్నాలు పొదిగినవీ, పోల్కీ కుందన్లు, పచ్చలూ, ముత్యాలు వంటివి చేర్చినవి, కుందన్లతో జత కట్టినవీ.. ఇలా చాలానే ఉన్నాయి. అన్నీ అందంగా కనిపించేలా చేయడమే కాదు, ఆడంబరతనూ తెచ్చిపెడుతున్నాయి. మరింకెందుకాలస్యం ఈ ట్రెండ్‌ని మీరూ ఫాలో అయ్యి పచ్చని చిలుకలు తోడుంటే అంటూ మురిసిపోండి.











# ఉక్కు మహిళకు చేతిలో 'కోబ్రా'



అడవులు, సుదూర ప్రాంతాలు, సాయుధ తిరుగు బాట్లు, అత్యంత క్లిష్టమైన భద్రతా పరిస్థితులు... ఇవన్నీ సాధారణ పోలీసింగు భిన్నమైన సవాళ్లు. అలాంటి ఆపరేషనల్ బాధ్యతలు ఎదుర్కొన్న అనుభవంతో ముందు కు వచ్చిన ఐపీఎస్ అధికారి ..సంజుక్త పరాశర్.. ఇప్పుడు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌లోని ప్రత్యేక దళం ప్రతిష్టాత్మకమైన 'కమాండో బెటాలియన్ ఫర్ రెసొల్యూట్ యాక్షన్' (కోబ్రా) నాయకత్వం వహిస్తు న్నారు. అస్సాం ఉక్కు మహిళగా ప్రసిద్ధి చెందిన ఐపీఎస్ అధికారిణి సంజుక్త పరాశర్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్ కోబ్రా)కు నాయకత్వం వహించిన మొట్టమొదటి మహిళా ఇన్స్పెక్టర్ జనరల్గా చరిత్ర సృష్టించారు. కోబ్రా 10 బెటాలియన్ల దళానికి బాధ్యతలు స్వీకరించారు.. ఇది అడవి, గెరిల్లా యుద్ధం, అటవీ ప్రాంతాలలో సుదూర కార్యకలాపాలు, మాటు వేసి దాడి చేసే , ప్రతి దాడి చేసే వ్యూహాలు, సాయుధ తిరుగు బాటు దారులపై లక్షి త కార్య కలాపాల కోసం శిక్షణ

# ముద్ద ముద్దనూ ఆస్వాదించండి !



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

నేటి నాగరికత ముసుగులో మనుష్యుల జీవనశైలి పూర్తిగా మారిపోయింది. ఆరోగ్యం పట్ల అవగాహన బాగా పెరిగినపనపటికి ఆహారాన్ని ఏ విధంగా తీసుకోవాలనేడం ఒక సమస్యగానే ఉంది. దీనికి కారణ బిజీ.. బిజీ.. బిజీ.. ఉరుకుల పరుగుల మీద కన్పించిన అడ్డమైన ఆహారాన్ని అడ్డదిడ్డంగా తినడంతోనే అనేక అనారోగ్యాలు వస్తున్నాయి. నిజమైన ఆహారం సాంత్వనను ఇవ్వాలి. సహజ సిద్ధంగా తినడం ఆహారంతో సమతుల్య సంబం ధాన్ని పెంపొందిస్తుంది. అతిగా లేదా కొద్దిగా తినడం, భావోద్వేగంతో తినడం చేయరాదు. సహజమైన ఆకలి, శరీర ధర్మాల్ని గమనించి నిజంగా ఆకలి అనిపించినప్పుడే తాజా, వేడి ఆహారాన్ని రిలాక్స్‌గా తినాలి. మీరు తినేటప్పుడు నెమ్మదిగా ప్రతి ముద్దని అస్వాదిస్తూ, సరైన పోషకాహార సమాచారాన్ని అర్థం చేసుకుంటూ సరైన ఆరోగ్య కరమైన ఆహార ఎంపిక చేసుకోవాలి. టి.వి. సెల్, కంప్యూటర్ చూస్తూ కాని, ఒంటరిగా గాని తినరాదు. కుటుంబ సభ్యులతో కలిసి తినాలి. ఆహారాన్ని నోట్లో పెట్టుకోగానే దాని రుచిని ఆస్వాదిస్తూ 20-32 సార్లు మెల్లగా నమిలినప్పుడు అది సులభంగా జీర్ణమయ్యే చిన్న చిన్న ముక్కలుగా విడిపోతుంది. ఇది లాలాజలంలోని ఎంజైమ్స్‌తో కలవడం వల్ల మీరు తినే ఆహారం నుండి సాధ్య మైనంత ఎక్కువ పోషకాల్ని మీ శరీరం గ్రహించగలుగుతుంది. నోటోల్లనే ఆహారం మెత్తని ముద్దలా (బోలస్) మారడం వల్ల భోజనాన్ని కేవలం 5-10 నిమిషాల్లో గబగబా మ్రింగరాదు. భోజనాన్ని 20-30 నిమిషాల పాటు నెమ్మదిగా, ప్రశాం తంగా తినడం వల్ల మనసుకి, శరీరానికి ప్రశాంతత లభిస్తుంది. ట్రైమ్ ప్రకారం హెచ్‌ఎఎల్‌టి (ఆకలి, కోపం, ఒంటరితనం, అలసట ) లేకుండా నింపాదిగా తినడం వల్ల మీ నాలుక నోటి కండరాల పనితీరు మెరుగుపడుతుంది. నెమ్మదిగా పూర్తిగా నమలడం వల్ల ఆకలిని తగ్గించడమే కాకుండా, అతిగా తినడాన్ని నిరోధించడంతో సంతృప్తి కల్గి బరువు నియంత్రణలో ఉంటుది. నెమ్మదిగా తినడం వల్ల జీర్ణక్రియ వేగవంతమై గ్యాస్, వికారం, తలనొప్పి, పొట్ట ఉబ్బరం, గుండెలో మంట, అజీర్తి, మలబద్దకం తగ్గుతుంది. సరిగా నమలడం వల్ల లాలాజలం ఉత్పత్తి పెరిగి అధిక దాహం వేయదు నోరు ఎండుకుపోవడం జరగదు. ఇవి దంతాలు, చిగుళ్ళనిన శుభ్రంగా ఉంచడం లో సహాయపడుతుంది. ఇది నోటి పరిశుభ్రతకు కూడా దోహదం చేస్తుంది. సులభమైన ఆహారం అయితే తక్కువ సమయంలోనే నమలవచ్చు. అదే మాంసాహారం అయితే చాలా సేపు నమిలి తినడం మంచిది. సరిగా తినడం వల్ల దీర్ఘకాలంలో జీర్ణకోశ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఆహారాన్ని పెద్దగా లేదా చిన్నగా ముద్దలు చేసి తినేవాళ్ళు ఆహారాన్ని సరిగ్గా నమలడం లేదని అర్థం. నోట్లో ఆహారం పెట్టుకొని మాట్లాడకుండా పెదవులు మూసు కొని నమలడం వల్ల నాలుకతో పాటు దౌడ కండరాలు చురుకుదనాన్ని సంతరించుకుంటాయి. ఇది ముఖాకృతికి సరైన అందానినన సంతరిస్తుంది. ముద్దలోని గట్టిదనం పూర్తిగా పోయిన తర్వాతనే మీరు ఆహారాన్ని మ్రింగాలి. తిన్న వెంటనే కాఫీ, కూల్‌డ్రింక్స్, పండ్లు, నీరు, పుల్లని ఊరగాయలు తినరాదు. నడక కొద్దిసేపు మాత్రమే చేయాలి. ఆహారాన్ని ఎలా తీసుకుంటే మంచిదని తెలుసుకున్నారు కదా! ట్రై చేయండి మీ ఆరోగ్యం మీ సొంతం. □



# సౌందర్యానుభూతి



లోషన్లు, క్రీములు అంటూ ఎన్ని వచ్చినా.. చాలా మందికి సబ్బు ఉంటేనే స్నానం చేసిన అనుభూతి. దాన్నలా రెండు చేతుల మధ్యా తీసుకుని నురగ తీస్తోంటే తెలి యని అను భూతి. ఆ ఫీలింగ్‌ని అమ్మాయిల స్కిన్‌కేర్‌లో ఇతర ఉత్పత్తులకీ జోడిస్తే ఎలా ఉంటుం దన్న ఆలోచన లకు ఉదాహరణలే ఇవి.

**స్క్రబ్ తేలిగ్గా...** కొన్ని రోజులకే ఎండిపోయినట్లుగా అవ్వడం, డబ్బాలో నీళ్లు పడిపోవడం.. స్క్రబ్ చేసేప్పుడు వచ్చే సమస్యలే కదూ! ట్యూబ్‌లతోనూ తిప్పలు మామూలుగా ఉండవు. అవి గమ నించావేంమో.. ఇలా స్క్రబింగ్‌సోప్‌లు తీసుకొచ్చారు తయారీదారులు. సబ్బులా తీసు కుని మృదువుగా ముఖాన్ని రుద్దేయడమే! అయితే సోప్ కదా అని రోజూ వాడొద్దు మరి!

**ఆ నొప్పికి పరిష్కారం ...** మృదువైన చేతులు కావాలన్నా, స్లీవ్‌లెస్ స్కర్టులు, ఫ్రాకులు వేసుకోవాలన్నా.. అవాంఛిత రోమాలను తొలగించుకోవాల్సిందే! ఎక్కువ కాలం రాకుండా ఉంటాయని వ్యాక్స్, క్రీములు, షేవింగ్‌లపై ఆధార పడుతుంటాం. నొప్పికి తోడు ఎక్కువ సమయం తీసుకుం టాయివి. అందుకే ఈ 'హెయిర్ రిమూవల్ సోప్'లను ప్రయత్నించండి. సబ్బుని నీటితో కలిపి మందమైన పేస్ట్‌లా చేయాలి. శరీరానికి పట్టించి, ఓ అయిదు నిమిషాలు అయ్యాక నీటితో కడిగేస్తే చాలు వెంట్రుకలన్నీ రాలిపోతాయి. దీన్ని ముఖానికి ఉపయోగించొ చ్చట. అప్పుడు ట్రెడింగ్ సమస్యలూ ఉండవు.



**ప్లాస్టిక్ పెరగదు...** కుంకుడు కాయలు, శీకాయ తలకు చేసే మేలెంతో! అయినా వాటిని ఉడకబెట్టడం, రసం తీయడం పెద్ద పని అని పక్కన పెట్టేశాం. తేలిగ్గా అయి పోతుందని షాంపూలను వాడేస్తున్నాం. వాటిలోని రసాయనాలు చేసే చేటు అంతా ఇంతా కాదు. పైగా ప్లాస్టిక్ భూమిపై పోగ య్యేలా చేస్తున్నాయి. వాటికి పరిష్కారంగా వచ్చినవే షాంపూ బార్‌లు సబ్బులా వస్తాయి కదా.. ప్లాస్టిక్ పెరగదు. వీటిలో ఎక్కువగా కోల్డ్ ప్రెస్డ్ నూనెలు, కుంకుడు కాయలు, శీకాయ వంటి సహజ పదార్థాలతో చేసినవే ఉంటున్నాయి. వేగంగా తలంటూ పూర్తివుతుంది. కురులకీ మేలు అన్నమాట. స్కిన్‌కేర్‌ని సులభతరుం చేస్తూ భలే ఉన్నాయి కదూ! ఇంకేం.. ప్రయత్నించేయండి. □

# వశిష్టుడి శాపం

సీతాదేవిని అపహరించిన రావణుడు .. శ్రీరాముడికి ఆగ్రహాన్ని కలిగిస్తాడు. శ్రీరాముడు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు అని ఎందరు చెప్పినా పెడచెవిన పెడతాడు. చివరికి శ్రీరాముడి చేతిలోనే ప్రాణాలను కోల్పోతాడు. రావణుడు యుద్ధభూమిలో నేలకొరగడానికి ఎంతోమంది తపః సంపన్నుల శాపాలు కారణ మవుతాయి. అలా బ్రహ్మదేవుడు .. బృహస్పతి .. దత్తాత్రే యుడు .. నంది .. నారద మహర్షితో పాటు వశిష్ఠ మహర్షి శాపం కూడా రావణుడి మరణానికి కారణమవుతుంది. తనకి వేదాలను బోధించమని ఒకసారి వశిష్ఠ మహర్షిని రావణుడు కోరతాడు. అందుకు వశిష్ఠుడు నిరాకరిస్తాడు. దాంతో ఆగ్రహిం చిన రావణుడు .. వశిష్ఠుడిని చెరసాలలో బంధిస్తాడు. అలా బంధించబడిన వశిష్ఠుడిని ఒక సూర్య వంశపు రాజు చెరసాల నుంచి విడిపిస్తాడు. 'చిరావణుడి మరణం సూర్యవంశపు రాజు చేతిలో వుంటుంది' అని ఆ సమయంలో వశిష్ఠుడు శపిస్తాడు. ఫలితంగా సూర్యవంశానికి చెందిన శ్రీరాముడి చేతిలోనే రావణుడు సంహరించబడతాడు. □


# తెర

# 'ప్రేమనే ఊరిలో' చిత్రం సాంగ్ లాంచ్




మహారత్న ప్రొడక్షన్స్, ఎస్కే పిక్చర్స్, వనిల్లా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం. సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'ప్రేమనే ఊరిలో' ఈ సినిమాకి మనోజ్ కుమార్ కథ, కథనం, దర్శకత్వం వహించారు. శ్రీరామ్, రమిక శివు, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. కామాక్షి భాస్కర్ల మాట్లాడుతూ 'ప్రేమనే ఊరిలో' అనే టైటిలే చాలా బాగుంది. టీజర్‌లో శ్రీకాంత్ వాయిస్ ఓవర్ బాగుంది. తణికెళ్ల భరణి గారు రిలీజ్ చేసిన పాట కూడా బాగుంది. ఈ ప్రమోషన్స్‌లో నన్ను భాగస్వామిని చేసిన సురేష్‌కి థాంక్స్. ఈ సినిమాతో శ్రీనివాస్ గారికి మంచి విజయం దక్కాలి. ఆర్టిస్టులు తెరపై అద్భుతంగా కనిపించారు. చందు శ్రీనివాస్ మాట్లాడుతూ .. 'ప్రేమనే ఊరిలో' సినిమాతో నిర్మాతగా అడుగు పెడుతున్నాను. చిన్నతనం నుంచీ సినిమాలంటే ఇష్టం. ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలు పెట్టి ఇప్పుడు ఈ స్థాయికి చేరుకున్నాను. దేవేందర్ గారు నాకు బిజినెస్‌లో హెల్ప్ చేశారు. ఆయన వల్లే ఈ సినిమా నాకు తెలిసింది. పోస్టర్ చూసిన వెంటనే నాకు ఎంతో నచ్చింది. సురేష్ కొండేటి మాట్లాడుతూ .. 'నేను గతంలో చేసిన 'ప్రేమిస్తే', 'జర్నీ' 'షాపింగ్ మాల్ రేంజ్‌లో 'ప్రేమనే ఊరిలో' ఉంటుంది. ఈ ఇండస్ట్రీకి దూరంగా ఉండమని చందుకి సలహా ఇస్తుంటాను. అయితే ఈ మూవీ గురించి చెప్పినప్పుడు, చూసినప్పుడు నా నిర్ణయం మార్చుకున్నాను. మనం కలిసి ఇకపై జర్నీ స్టార్ట్ చేద్దాం అని చందుతో అన్నాను. 'ప్రేమనే ఊరిల్లో కచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది.

# 'రణబాలి' అక్టోబరు 16న విడుదల



అక్టోబర్ 16న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న 'రణబాలి' మూవీ విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ 'రణబాలి'. ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహి స్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై 'రణబాలి' సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవి శంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా 'రణబాలి' సినిమా రూపొందుతోంది. అక్టోబర్ 16న విజయదశమి పర్వదినం సందర్భంగా 'రణబాలి' సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవు తోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'ఏందయ్యా సామీ..' రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 21న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ పాటను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. విజయ్, రశ్మిక పెళ్లి సంద ర్భంగా రిలీజ్ చేసిన 'ఏందయ్యా సామీ..' సాంగ్ ప్రోమో హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఇప్పుడీ ఫుల్ వెర్షన్ సాంగ్ కోసం ఆడియెన్స్ వేచి చూస్తున్నారు. విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న వివాహం తర్వాత కలిసి నటిస్తున్న సినిమాగా అటు వారి ఫ్యాన్స్ లోనూ, ఇటు మూవీ లవర్స్ లోనూ 'రణబాలి' సినిమా ఆసక్తి కలిగిస్తోంది. రీసెంట్ గా రిలీజ్ చేసిన ఈ చిత్ర టీజర్ మూవీపై అంచనాలు మరింతగా పెంచేసింది.

# 'జాంబీ రెడ్డి 2 ఫస్ట్ లుక్ రిలీజ్



'హనుమాన్', 'మిరాయ్' చిత్రాలతో పాన్ ఇండియా విజయం సాధించిన సూపర్ హీరో తేజ సజ్జ, ప్రస్తుతం జాంబీ రెడ్డి 2 NXT LVLగా వస్తున్న 'జోంబీ రెడ్డి' సెకెండ్ పార్ట్ లో నటిస్తు న్నారు. 'జాంబీ రెడ్డి' క్రియేటర్ ప్రశాంత్ వర్మ ఈ సీక్వెల్‌కు క్రియేటర్ గా, సుపర్ణ్ ఎస్ వర్మ దర్శకుడిగా చేస్తున్నారు. 'హక్', 'రానా నాయుడు', 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' వంటి ప్రశంసలు అందు కున్న ప్రాజెక్ట్స్‌తో పాటు పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లకు రచయితగా పనిచేసిన సుపర్ణ్ ఎస్. వర్మ.. తేజ సజ్జా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. గతంలో వీరి కాంబినేషన్‌లో 'మిరాయ్' బ్లాక్ బస్టర్ అయ్యింది. తేజ సజ్జా పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'జాంబీ రెడ్డి 2' టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోకు సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో రియల్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటిస్తుండగా.. షనాయా కపూర్ ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం కానున్నారు. ఉపేంద్ర పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఉపేంద్రను ఇంతకుముందెన్నడూ చూడని వైల్డ్, ఫియర్స్, లార్జర్ దెన్ లైఫ్ అవతార్‌లో ప్రజెంట్ చేశారు. భారీ చెట్టు కొమ్మకు తలకిందులుగా వేలాడుతూ.. ఒక చేతిలో పొడవైన ఆయుధాన్ని పట్టుకుని కనిపించారు. రఫ్ లుక్, విరబోసు కున్న జుట్టు, ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్‌తో ఈ క్యారెక్టర్ ఎవరు? అనే ఆసక్తిని పెంచుతున్నారు.ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, నేపాలీ, జపనీస్ భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# 'ఓ నా సిద్ధయ్య' పాట హిట్ అవ్వాలి: చంద్రబోస్



సిద్ధు రెడ్డి, కాత్యాయని జగన నటించిన ఓ నా సిద్ధయ్య పాటకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. రామ్ అద్నాన్ ఈ పాటను రాసి అందంగా తెరకెక్కించారు. కళ్యాణ్ కీస్ సంగీత సారథ్యంలో రామ్ అద్నాన్, శ్రీనిధి ఈ పాటను ఆలపించారు. అరుణ్ కొలుగూరి కెమెరా, ఎడిటింగ్ బాధ్యతల్ని నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, చంద్రబోస్, కాసర్ల శ్యాం, నల్గొండ గద్దర్ మరియు గీతా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ..ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ..'నా సోదర సమానుడైన సిద్ధు రెడ్డి'ఓ నా సిద్ధయ్య పాటను చేయడం ఆనందంగా ఉంది. సిద్ధు రెడ్డి ప్రభుత్వ పాఠశాల్ని నిర్మించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుంటాడు. అడగక ముందే అందరికీ సాయం చేస్తుంటాడు. మూడు వందల మంది ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ చేయించాడు. ఆస్కార్ అవార్డ్ గ్రహీత చంద్రబోస్ మాట్లాడుతూ.. .. సిద్ధుతో నాకు ఆరేడు నెలల పరిచయమే అయినా ఆరేడు జన్మల బంధం ఉన్నట్టుగా అనిపిస్తోంది. నా సోదర సమానుడైన సిద్ధు కోసం ఓ మంచి పాట రాశాను. కాసర్ల శ్యాం మాట్లాడుతూ.. 'ఒక్క పూట పరి చయంతోనే సిద్ధు సోదరుడు నాకెంతో అనుబంధం ఏర్పడింది. సిద్ధు భయ్యా ఈ పాటలో గొప్పగా నటించాడు. ..సిద్ధు రెడ్డి మాట్లాడుతూ.. 'ఓ నా సిద్ధయ్య' ఈవెంట్ కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. రామ్, లక్ష్మణ్ పాటలు ఖండాంతరాలు దాటాయి. వారు పాడే పాటలు, రాసే అక్షరాలు జీవితాన్ని ప్రతిబింబిస్తాయి. మూడు వందల మంది ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ ఇవ్వడం వెనుక ఓ పెద్ద కారణం ఉంది. నా భర్త హాస్పిటల్‌లో ఉన్నాడని ఓ మహిళ ఫోన్ చేసింది. అప్పుడు నా వంతుగా ఆర్థిక సాయం చేశాను. నటి కాత్యాయని మాట్లాడుతూ.. .. 'సిద్ధు రెడ్డితో నటించడం ఆనందంగా ఉంది.'ఓ నా సిద్ధయ్య పాట అద్భుతంగా వచ్చింది. ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకునేలా ఈ పాట ఉంటుంద్ది అని అన్నారురామ్ అద్నాన్ మాట్లాడుతూ.. .. 'సిద్ధు రెడ్డి అన్న కథనే ఈ పాటలో చెప్పే ప్రయత్నం చేశాం. నల్గొండ గద్దర్ మాట్లాడుతూ.. .. సిద్ధు రెడ్డిలో ప్రజా నాయకుడు, హీరో కనిపిస్తారు. పేదవాళ్ల కోసం నిలబడే గొప్ప గుణం ఉంది. గీతా భాస్కర్ మాట్లాడుతూ.. సిద్ధు రెడ్డితో నేను పని చేసింది తక్కువే. ఒక్క పూటే పని చేసినా ఎంతో తెలుసుకున్నా.

# 'ఆకాశంలో ఒకతార' నవంబర్ 20న రిలీజ్



వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ మూవీ 'ఆకాశంలో ఒకతార' సినిమాకు సంబం ధించిన విడుదల తేదీని మేకర్స్ ఈరోజు అనౌన్స్ చేశారు. ఈ మూవీలో దుల్కర్ సల్మాన్, సాత్విక వీరవల్లి, శ్రుతి హాసన్ ప్రధాన పాత్రల్లో నటిస్తు న్నారు. పవన్ సాధినేని దర్శ కుడు. ఈ చిత్రాన్ని లైట్‌బాక్స్ మీడియా బ్యానర్‌పై సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్నారు. స్వప్న సినిమా, గీతా ఆర్ట్స్ సంస్థలు ఈ చిత్రాన్ని సమర్పిస్తు న్నాయి. ఆకాశం లో ఒక తార్థ సినిమాను నవంబర్ 20న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. ఈ అందమైన సినిమాను ప్రతి ఒక్కరికీ చేరువ చేసేలా టీమ్ భారీ స్థాయిలో డిఫరెంట్ స్టైల్ ప్రమోషన్స్ నిర్వహిం చేందుకు ప్లాన్ చేస్తోంది. రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ సింగిల్ 'చిట్టి చిట్టి చీమ్మ పాటకు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ వరుస విజయాలతో దూసుకెళ్తున్న దుల్కర్ సల్మాన్.. దర్శకుడు పవన్ సాధినేని క్రియేటివ్ విజన్‌తో తెరకెక్కుతున్న 'ఆకాశంలో ఒక తార' సినిమాపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. టాలెంటెడ్ సినిమాటోగ్రాఫర్ సుజీత్ సారంగ్ ఈ సినిమాకు కెమెరా మెన్‌గా పనిచేస్తున్నారు. శ్వేతా సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంతటి బలమైన టెక్నికల్ టీమ్, మంచి నటీనటులతో తెరకెక్కుతోన్న 'ఆకాశంలో ఒక తార్థ సినిమా తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతోంది.

# 'మగాళ్లు జిందాబాద్' టైటిల్ లాంచ్



గోల్డెన్ ఆర్క్ ప్రొడక్షన్ బ్యానర్ పై ప్రసాద్ భాస్కర్ల, చైతన్య వంగవరపు నిర్మాతలుగా యంగ్ హీరో శ్రీ నందు, స్టార్ కమెడియన్స్ వెన్నెల కిషోర్, వైవా హర్ష నటిస్తున్న తాజా చిత్రం మగాళ్లు జిందాబాద్. నార ప్రవీణ్ రచన దర్శకత్వంలో తెరకెక్కు తున్న ఈ చిత్రం టైటిల్ అనౌన్స్మెంట్ ఈవెంట్ ఘనంగా జరిగింది. తెలుగు స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శిష్యుడిగా నారా ప్రవీణ్ సినిమా టైటిల్ తోనే తన ప్రత్యేకతను చాటుకున్నారు. డైరెక్టర్ నార ప్రవీణ్ మాట్లాడుతూ.. ఇదొక సెటైరికల్ కామెడీ ఫిలిం అని అందుకోసమే మగాళ్లు జిందాబాద్ అనే టైటిల్ పెట్టామని పేర్కొన్నారు. సొసైటీలో ఆడవారికి దక్కే కంఫర్ట్ గాని, న్యాయం కానీ, సింపతీ కానీ మగాడికి దక్కట్లేదు అనే టాపిక్ ను సెటైరికల్ టోన్ లో డీల్ చేస్తూ ఔట్ అండ్ ఔట్ కామెడీ జెనరేట్ చేశాం .హీరోయిన్ లక్ష్మీ ౖ దుర్గ మాట్లాడుతూ.. మగాళ్లు జిందాబాద్ సినిమా అందరికీ నచ్చుతుందని, తనను నమ్మి మొదటి సినిమాగా అవకాశం ఇచ్చిన నిర్మాతలకు థాంక్స్ చెప్పారు. హీరో శ్రీ నందు మాట్లాడుతూ మగాళ్లు జిందాబాద్ ఈ టైటిల్ చాలామందిలో ఆలోచనలను రేకెత్తిస్తుంది. మరికొందరికి నవ్వు తెప్పిస్తుంది. ఆడవాళ్లను డామినేట్ చేయడానికి ఈ టైటిల్ పెట్టలేదు. మగవాళ్ళ భావాలు, బాధలు, కష్టాలు చెప్పుకోవడానికి చాలామంది ఆలోచిస్తారు. అలాంటి వారి కోసమే ఈ టైటిల్ అనే హీరో శ్రీ నందు తెలిపారు.

## మోడల్ సెంటర్‌గా బిసి, అంబేద్కర్ భవనాలను తీర్చిదిద్దుతాం

- నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు, శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర యాదవ్



**నెల్లూరు(వైద్యం), సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** బిసి భవన్, అంబేద్కర్ భవన్, బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌లను జిల్లాకు మంజూరు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుదని టిడిపి జిల్లా అధ్యక్షుడు, శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర యాదవ్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా, రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, బిసి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, పబ్లిక్ హెల్త్ అధికారులతో కలిసి భవన్‌ల స్థలాలను బీద రవిచంద్ర యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి, ఎస్సీ సంఘ నేతల అభిప్రాయాలను పరిశీలనలోకి తీసుకుని బిసి భవన్, అంబేద్కర్ భవన్, బాబు జగ్జీవన్ రామ్ భవన్ నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. జిల్లాలోని మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులను సమన్వయం చేసుకొని బిసి, అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ భవన నిర్మాణాలకు నిధులను సమీకరిస్తాం. బిసి భవన్, అంబేద్కర్ భవన్ నిర్మాణాలు పూర్తి చేయడానికి అవసరమైన డ్రాయింగ్‌లు, అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ భవన్ నిర్మాణం కోసం కొత్తూరు ప్రాంతంలో కేటాయించిన స్థలంలో సమస్యలు తలెత్తడంతో బిసి, అంబేద్కర్ భవనాల సమీపంలో స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలతో పలు దఫాలు చర్చించాక, కలెక్టర్‌తో కలిసి నిర్మాణ స్థలాలు పరిశీలించారు.

# ప్రజా రవాణా కోసం ట్రాన్స్ పోర్టేషన్ ప్రణాళికను సిద్ధం చేయాలి

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి, సెప్టెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని పరిధిలో ప్రజా రవాణా కోసం ఓ మాస్ ట్రాన్స్ పోర్టేషన్ ప్రణాళికను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. విజయవాడ, గుంటూరు సహా సమీపంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానిస్తూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఓ ప్రజా రవాణా వ్యవస్థను రూపొందించాలని అన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 66వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం వివిధ ప్రతిపాదనలకు ఆమోదాన్ని తెలియచేసింది. రాజధానిలో నూతనంగా నిర్మించే అసెంబ్లీ భవనంపై 250 మీటర్ల ఎత్తైన స్పైయర్ టవర్ సహా లిఫ్ట్‌లను నిర్మించేందుకు అథారిటీ ఆమోదాన్ని తెలిపింది. రూ.661 కోట్ల వ్యయంతో స్పైయర్ సహా లిఫ్ట్‌ల నిర్మాణానికి అథారిటీ సమావేశం ఆమోదాన్ని ఇచ్చింది. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో ఎల్పీఎస్ జోన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.1548 కోట్లతో టెండర్లు పిలిచేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. హోటల్లు, పాఠశాలలకు భూములు కేటాయిస్తూ మంత్రుల కమిటీ చేసిన సిఫార్సులకు ఆమోదం తెలియచేశారు. రెండో దశ పూలింగ్ లోనూ 1 ఎకరా కన్నా తక్కువ కమతం ఉన్న రైతులకు యాన్యుటీ చెల్లింపునకు సంబంధించి అథారిటీ ఆమోదం ఇచ్చింది. మరోవైపు అసెంబ్లీ భవనంలో వ్యూపాయింట్ ఏర్పాటు చేసే అంశంపై ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.



ప్రజాస్వామ్యానికి అత్యున్నత వేదికైన అసెంబ్లీ భవనంలో ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ఈ స్పైయర్ నిర్మాణం జరగాలని సీఎం సూచించారు. రాజధాని నగరంలో నిర్మిస్తున్న అసెంబ్లీ హైకోర్టు సచివాలయ టవర్లతో పాటు క్వాంటం టవర్స్ , బిట్స్ పిలానీ లాంటి భవనాలు కూడా ప్రత్యేకమైన కట్టడాలుగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. దీంతో పాటు అమరావతి నగరంలో 50 శాతం సస్టైయినబుల్ గ్రీన్ కవర్ తో పాటు బయోడైవర్సిటీని కాపాడేలా చర్యలు చేపట్టాలని ఏడీసీ అధికారులను సీఎం ఆదేశించారు. పచ్చదనంతో పాటు పుష్ప జాతులకు చెందిన మొక్కలు నాటాలని అన్నారు. రాజధానిలో ఉన్న కొండలు, నీటి వనరులను కూడా అత్యుత్తమ ప్రాంతాలుగా తీర్చిదిద్దేలా ఓ బ్లూప్రింట్ ను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

**అమరావతి ఘనత చాటేలా విస్తృత ప్రచారం..**

అమరావతి నగరం పేరును దేశవిదేశాల్లో మార్మోగేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఇటీవల లద్దాఖ్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లిన ఓ బైకర్‌ను ఓ బాలుడు అమరావతి నుంచి వచ్చారా అంటూ మాట్లాడిన అంశం రాజధాని అమరావతి పేరు ప్రజల మనస్సుల్లోకి ఎంతగా చొచ్చుకు పోయిందన్న దానికి ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. ఇలా దేశ, విదేశాల్లోనూ అమరావతి ఘనతను చాటేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. విద్యుత్ స్తంభాలు లేని, బ్లూ గ్రీన్, డీప్ టెక్ , గ్రీన్ ఎనర్జీ లాంటి ఐదు అంశాలను థీమ్ గా అమరావతిని తీసుకెళ్లాలని అన్నారు. ప్రతీ పౌరుడూ ఇది నా నగరం అని భావించేలా అమరావతి పేరును ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాజధాని నగరాన్ని నడిపేలా భవిష్యత్ రెవెన్యూ మోడల్స్ పై కూడా దృష్టి సారించాలని అన్నారు. దీనిపై ఓ కమిటీని నియమించి అధ్యయనం చేయాలన్నారు. విజయవాడ గుంటూరు మంగళగిరి తాడేపల్లి కార్పోరేషన్లు కలిపి ఓ మెగా సిటీగా అమరావతి తయారవుతుందని సీఎం అన్నారు. సెల్ఫ్ ఫైనాన్సింగ్ సిటీగా అమరావతి అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. సీఆర్డీఏ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ సాయి ప్రసాద్, పురపాలక, ఆర్థిక, ఐ అండ్ ఐ, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు హాజరయ్యారు.

ఫైల్డ్‌బై:ఘంటా విజయకుమార్



## రైతులు, కౌలు రైతులను ఆదుకోండి..

**ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబుకు సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ వినతి. విజయ వాడ,సెప్టెంబరు 18, రాష్ట్రంలో నెలకొన్న వర్షా భావ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, పశుపోషకులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబును సీపీఐ జాతీయ కార్యదర్శి రామ కృష్ణ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబును సచి వాలయంలో శుక్రవారం కలిసి పలు అంశాలపై రామకృష్ణ వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఉన్న జిల్లాల్లో తాము పర్యటించామని తెలిపారు. ఎల్‌నినో కారణంగా తలెత్తిన కరువు పరిస్థితులను సాధారణ ప్రకృతి వైపరీత్యంగా కాకుండా అత్యవసర పరిస్థితిగా పరిగణించాలన్నారు. పంట నష్టపోయిన రైతు లు, కౌలు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారం అందించాలన్నారు. ప్రత్యామ్నా య పంటలు వేసే రైతులకు ఉచితంగా విత్తనా లు అందించాలని కోరారు. సీఎంను కలిసిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, ముప్పాళ్ల నాగేశ్వరరావు ఉన్నారు.

## రైతులకు సాగునీరు, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

- ఆత్మకూరు మండల అభివృద్ధిపై సమగ్ర సమీక్షలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఆత్మకూరు (నెల్లూరు), సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ చివరి సర్వసభ్య సమావేశానికి హాజరైన మంత్రి మండల రిషత్ సభ్యులను అభినందిస్తూ ఐదేళ్ళ పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలను ప్రశంసించారు. ఆత్మకూరు మండలంలో వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి సమీక్షించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలన్నారు. నీటి



లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగును తగ్గించి మెట్టపైర్లు, ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించడం ద్వారా రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సాగునీటి సంబంధిత సహకారం అందించేందుకు వ్యవసాయ, ఉద్యానవన, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, రహదారులు, సాగునీరు, గృహనిర్మాణం తదితర అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే రహదారులు ఆక్రమణలకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, డిఎల్‌డిఓ వెంకటరమణయ్య, తహసిల్దార్ పద్మజ, మండల స్థాయి అధికారులు, ఎంపిటిసి సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



**ఆత్మకూరు (నెల్లూరు), సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** ఆత్మకూరులో రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మకూరులోని వెస్ట్ ఎంపిపిఎస్ పాఠశాల ప్రాంగణంలో రూ.28.30లక్షల వ్యయంతో నిర్మించిన భవిత భవనాన్ని చిన్నారులతో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రూ.53లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వనరుల కేంద్రం, మండల విద్యాశాఖాధికారి కార్యాలయ భవనాన్ని మంత్రి ఆనం ప్రారంభించారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయు లకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎపిసి వెంకటసు బ్బయ్య, విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిమజ్జన వేళ విషాద ఛాయలు...!

**ధర్మవరం రూరల్ సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** ధర్మవరం పట్టణంలోని కదిరి గేటు వద్ద వినా యక నిమజ్జనానికి వెళ్తున్న సమయంలో ట్రాక్టర్ ముందుగా వెళ్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అశోక్‌కుమార్, లక్ష్మీదేవి దంపతుల తొమ్మిదేళ్ల కుమార్తె వర్షిత మృతి చెందింది. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పండుగ కోసం ఆనందంగా బయటకు వచ్చిన చిన్నారి వర్షిత.. తిరిగి ఇంటికి రాకపోవడం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. తమ బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రుల రోదనలు అక్కడున్న వారిని కలచివేశాయి. కొద్దిసేపటి క్రితం వరకు పండుగ సందడిలో ఉన్న కుటుంబం.. క్షణాల్లోనే విషాదంలో మునిగిపోయింది.చిన్నారి మృతదేహం వద్ద తల్లిదండ్రులు, బంధువుల కన్నీరుమున్నీరైన దృశ్యాలు హృదయ విదార కంగా మారాయి. పండుగ వేళ తమ బిడ్డను కోల్పోయిన ఆ కుటుంబానికి ఎదురైన వేదనను మాటల్లో చెప్పలేని పరిస్థితి నెలకొంది.

## ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం తీవ్ర కరవు

- మాజీ మంత్రి.వైసిపినేత,సాకే శైలజానాథ్

**విజయవాడ,సెప్టెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వ అనాలోచిత, అస్తవ్యస్త నీటి నిర్వహణ విధానాల వల్ల రాయలసీమతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం తీవ్ర కరవు కోరల్లో చిక్కుకుందని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఫైర్ అయ్యారు. శ్రీశైలంలో పూర్తిస్థాయి నీటి నిల్వలు ఉన్నాయని, రిజర్వాయర్లలో జలకళ ఉందంటూ అనుకూల మీడియాతో ప్రచారం చేయించుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వం.. వాస్తవానికి సీమలోని ఆరుతడి పంటలకు సైతం చుక్క నీరు ఇవ్వకుండా రైతుల ప్రయోజనాలను నిలువునా తాకట్టు పెట్టిందని ఆయన మండిపడ్డారు. 2016లో శ్రీశైలంలో కేవలం 73 టీఎంసీల నీరున్నప్పుడే అక్కడక్కడా ఆరుతడి పంటలకు నీరిచ్చిన చరిత్ర ఉందని గుర్తు చేశారు.మరోవైపు పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించి దాన్ని కేవలం బ్యారేజీ స్థాయికి కుదించడం ద్వారా ఉత్తరాంధ్ర రైతాంగానికి సైతం చంద్రబాబు తీరని ద్రోహం చేస్తున్నారని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఆక్షేపించారు.

# కాశ్మీర్ భారత్‌లో విలీనం కావడం చట్టబద్ధమైన ప్రక్రియ

- పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి
- కేప్‌టౌన్‌లో భారతీయ స్వరం విన్పించిన పురందేశ్వరి

**విజయవాడ,సెప్టెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** కశ్మీర్ భారత్‌లో విలీనం కావడం పూర్తిగా చట్టబద్ధమైన ప్రక్రియని. ఎవరెన్ని మాటలు చెప్పినా, ఎలాంటి వాదనలు చేసినా ఈ వాస్తవాన్ని మార్చలేరని భారత్ పార్లమెంటరీ సభ్యురాలు దగ్గుబాటు పురందేశ్వరి స్పష్టం చేసారు. కశ్మీర్ నుంచి ఎవరైనా వైదొలగాల్సి ఉంటే, అక్రమంగా ఆ ప్రాంతాన్ని ఆక్రమించిన పాకిస్తానే అక్కడి నుంచి వెళ్లాలని స్పష్టం చేశారు.ప్రపంచవ్యాప్తంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లు, అవకాశాలపై విస్తృత చర్చకు వేదికగా నిలిచిన 69వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం చురుకైన పాత్ర పోషించింది. ఈ అంతర్జాతీయ సమావేశంలో భారత ప్రతినిధి బృందంలో లోక్‌సభ సభ్యురాలు డా. దగ్గుబాటి పురందేశ్వరి



పాల్గొన్నారు.ఈ సదస్సు ప్రధాన ఇతివృత్తం "మారుతున్న ప్రపంచ వ్యవస్థలో అంతర్జాతీయ చట్టం," ప్రజాస్వామ్యం, పార్లమెంటరీ సహకారం, సమగ్ర అభివృద్ధి వంటి అంశాలపై కామన్వెల్త్ దేశాల ప్రజాప్రతినిధులు చర్చించారు. ఆక్రమిత కశ్మీర్" గురించి పాకిస్తాన్ చేసిన వ్యాఖ్యలపై పురందరేశ్వరి గట్టిగా స్పందించారుభారత ప్రతినిధి బృందంలో డా. పురందేశ్వరికి లభించిన ముఖ్యమైన బాధ్యతల్లో కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో పాల్గొనడం ఒకటి. ఈ సమావేశంలో కామన్వెల్త్ పార్లమెంటరీ వ్యవస్థకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చ జరుగుతుండగా, డా. పురందేశ్వరి భారతదేశ అభిప్రాయాలు, దృక్పథాలను సమర్థవంతంగా వినిపించారు. భారత పార్లమెంటరీ అనుభవం, ప్రజాస్వామ్య విలువలు, శాసన వ్యవస్థల మధ్య సహకారం వంటి అంశాల్లో భారత దృక్పథానికి ఆమె ప్రాతినిధ్యం వహించారు. ఈ విషయాన్ని భారత పార్లమెంట్‌కు చెందిన అధికారిక సమాచార విడుదల కూడా స్పష్టం చేసింది.

## హత్య కేసులో ఒకరికి యావజ్జీవం

**గుంటూరు లీగల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** బాకీ తీర్చమని అడిగినందుకు ఒకరిపై తీవ్రంగా దాడి చేసి హతమార్చిన కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం అమరావతి మండలం, దిడుగు గ్రామానికి చెందిన నిందితుడు గొల్ల జాలయ్య గ్రామంలో పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసేవాడు. సంఘటనకు కొంత కాలం క్రితం పంట సాగు కోసం జాలయ్య అదే గ్రామానికి చెందిన కనసాని వెంకటేశ్వర్లు వద్ద 50 వేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. ఈ బాకీ వసూలు చేసే బాధ్యతను వెంకటేశ్వర్లు కుమారుడు కోటేశ్వరరావు తీసుకున్నాడు. కొద్దిరోజుల్లోనే అప్పు తీరుస్తానని చెప్పిన జాలయ్య బాకీ తీర్చకుండా కాలయాపన చేయసాగాడు. దీంతో బాకీ తీర్చమని జాలయ్యను కోటేశ్వరరావు ఒత్తిడి చేశాడు. 2025 ఏప్రిల్ 12న ఉదయం వెంకటేశ్వర్లు ఇంటికి వచ్చిన జాలయ్య డబ్బులు ఇస్తానని నమ్మబలికి ఆయన కుమారుడు కోటేశ్వరరావును తన వెంట తీసుకువెళ్లాడు. కోటేశ్వరరావుకు మద్యం తాగించిన జాలయ్య మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో, గ్రామ బస్టాప్ దగ్గరి కూల్ డ్రింక్ షాప్ వద్ద గొడవకు దిగాడు. బాకీ గురించి మరోసారి ప్రశ్నించడంతో షాపులో ఉన్న ఇనుప కుర్చీతో కోటేశ్వరరావు తలపై, ముఖంపై తీవ్రంగా దాడి చేశాడు. కోటేశ్వరరావు కేకలకు రోడ్డు అవతలి పక్కన అరుగుపై కూర్చుని ఉన్న వెంకటేశ్వర్లు, మరో ముగ్గురు వ్యక్తులు షాప్ లోకి వచ్చి జాలయ్యను ఆపేందుకు ప్రయత్నించగా పక్కనే ఉన్న సిమెంట్ ఇటుకను తీసుకొని మరల కోటేశ్వరరావు తలపై, ముఖంపై ఇష్టం వచ్చినట్లు కొట్టాడు. దీంతో కోటేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. జాలయ్య పరారయ్యాడు. ఈ హత్యపై వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అమరావతి పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం అమరావతి సిఐ వై.అచ్చయ్య కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం హత్యానేరం రుజువు కావడంతో నిందితుడు జాలయ్యకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి సాయి కళ్యాణ్ చక్రవర్తి తీర్పు చెప్పారు. జిల్లా ప్రధాన న్యాయస్థానం, ప్రధాన పబ్లిక్ ప్రాసిక్యూటర్ చుక్కపల్లి రమేష్ ఈ కేసులో ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

# దానం నాగేందర్‌పై అనర్హత వేటు

- స్పీకర్ నిర్ణయాన్ని తప్పు పట్టిన కోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు18:** ఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. దానం నాగేందర్‌పై అసెంబ్లీ స్పీకర్ అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ ఇచ్చిన నిర్ణయాన్ని కోర్టు తప్పుబట్టింది. కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన నాటి నుంచే ఆయన ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా పరిగణించాలని కోర్టు శుక్ర వారం నాడు స్పష్టం చేసింది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతేకాకుండా సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బీఫామ్‌పై పోటీ చేశారు. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి, ఆ తర్వాత కాంగ్రెస్ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని పార్టీ ఫిరాయింపుగా పేర్కొంటూ ఆయనపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు. దానం నాగేందర్ తో పాటు పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖల య్యాయి. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేపట్టారు. అనంతరం దానం నాగేందర్‌పై అనర్హత పిటి టషన్‌ను స్పీకర్ తిరస్కరించారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దానం నాగేందర్ కాంగ్రెస్ బీఫామ్‌పై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడమే ఆయన పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నట్లు నిరూపించే కీలక అంశమని పిటిషనర్లు వాదించారు. ఈ కేసులో హైకోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పులో కీలక అంశాన్ని స్పష్టం చేసింది. కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసినప్పటి నుంచే దానం నాగేందర్ ఎమ్మెల్యేగా అనర్హుడిగా పరిగణించాల్సి ఉంటుందని పేర్కొంది.2024లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన సమయం 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచి దానం నాగేందర్‌పై అనర్హత వేటు వర్తించనుంది. స్పీకర్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును రద్దు చేసి అనర్హతా వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు పిటీషన్లపై హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు వెలువరించింది.



ఇద్దరి పిటీషన్లపై హైకోర్టులో ఆగష్టు 21వ తేదీన వాదనలు ముగిశాయి. సెప్టెంబర్ 16వ తేదీన ఉత్తర్వులు వెలువరించాల్సి ఉన్నప్పటికీ తీర్పు కాపీలు సిద్ధం కాకపోవడంతో సీజే ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు వెలువరించింది. ఈ రెండు పిటిషన్లపై హైకోర్టు సుదీర్ఘ విచారణ నిర్వహించింది. దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో ఉన్న పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం దానంపై అనర్హతా వేటు వేయాలని వాదించారు. దానంపై అనర్హత వేటు వేసిన హైకోర్టు స్పీకర్ సరైన నిర్ణయం తీసుకోకపోతే నేరుగా జోక్యం చేసుకొని ఎమ్మెల్యేపై వేటు వేసే అధికారం హైకోర్టుకు ఉందని వాదనలు వినిపించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని గతంలో సుప్రీంకోర్టు కూడా పేర్కొందని వాదించారు. దానం నాగేందర్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేయకపోయినా ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడంతోనే సహజంగా సభ్యత్వం పోయినట్లేనని ఏలేటి మహేశ్వర్ రెడ్డి తరఫు న్యాయవాది వాదించారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేసి పార్టీ మారినప్పటి నుంచి ఆయనకు శాసనసభ నుంచి అందిన జీతభత్యాలను తిరిగి చెల్లించేలా ఆదేశించాలని వాదించారు.దానంపై స్పీకర్ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ సరైన ఆధారాలు లేవంటూ స్పీకర్ ట్రిబ్యునల్ ఎలాంటి చర్యలు చేపట్టకుండా మార్చి 11వ తేదీన జారీ చేసిన ఉత్తర్వులు రద్దు చేయాని కోరారు. దానం ఇప్పటికీ బీఆర్ఎస్ లోనే ఉన్నారని శాసనసభలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నారని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయలేదని నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని దానం కలిశారని వాదించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ఫోటోలను చూసి.. అపోహతోనే పిటీషన్లు దాఖలు చేశారని దానం తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసి శుక్రవారం ఉత్తర్వులు వెలువరించింది. దానంపై అనర్హతా వేటు వేస్తూ ఉత్తర్వులు ఖరారు చేసింది.

## రహదారుల నిర్మాణాలకు ప్రాధాన్యత

- తాడికొండ నియోజకవర్గంలో నేడు రూ. 4.5 కోట్ల రహదారుల అభివృద్ధి పనులు
- దెబ్బతిన్న లింక్ రోడ్లను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నాం
- సంక్షేమం, అభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వం: డా. పెమ్మసాని చంద్రశేఖర్




**గుంటూరు,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు, రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తాడికొండ నియోజకవర్గంలోని వేములూరుపాడు గరుడా చలపాలెం డోకిపర్రు గ్రామాలలో రహదారుల అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ గారితో కలిసి పెమ్మసాని గారు శుక్రవారం ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ:గ్రామాల్లో ప్రధాన రహదారులు సిమెంట్ రోడ్లుగా ఉన్నప్పటికీ, గ్రామాల మధ్య ఉన్న కొన్ని లింక్ రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. వాటిని కూడా దశలవారీగా అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నామని చెప్పారు.గత ఐదేళ్లలో రహదారుల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత లభించకపోవడంతో గ్రామాల మధ్య లింక్ రోడ్లు దెబ్బతిన్న పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో వేల కోట్ల రూపాయలతో రోడ్లు, లింక్ రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.అభివృద్ధి పనులకు సంబంధించి గ్రామాల వారీగా దీశిలను సిద్ధం చేసి, వాటిపై నిరంతరం ఫాలోఅప్ చేస్తూ తాడికొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌కు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రానికి 3 లక్షల ఇళ్లను తీసుకురావడంతో పాటు, అర్హులకు ఇళ్ల నిర్మాణం, పెన్షన్ల పునఃప్రారంభం, రహదారుల అభివృద్ధి వంటి కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగిస్తోందని చెప్పారు.సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష ృయమని డా. పెమ్మసాని చంద్రశేఖర్